www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

శనివారం | 27-9-2025 | పేజీలు: 16 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 23 సంచిక (Issue) : 180 | శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం, తిథి: పంచమి మ.12.04 తదుపరి షష్ఠి, నక్షత్రం: అనూరాధ రా.1.08, తదుపరి జ్యేష్ఠ, వర్జ్యం: లేదు, దుర్ముహూర్తం: ఉ.6.08-7.43, అమృతఘడియలు: మ.1.26-3.14, రాహుకాలం: ఉ. 9.00-10.30, సూర్యోదయం: 6.08, సూర్యాస్తమయం: 6.03 | వరంగల్

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

B NEW MOBILES & ELECTRONICS STORE
LAPTOPS
FREE aha Subscription + BAG
STARTING PRICE ₹18,499

B NEW MOBILES & ELECTRONICS STORE
అదిరిపోయే ధరల్లో QLED టీవీలు!
ప్రారంభ ధర ₹10,999

దసరా ఆఫర్స్

B NEW
MOBILES & ELECTRONICS STORE

ప్రతి మొబైల్ కొనుగోలు పై కచ్చితమైన బహుమతులు లభించును.

BAJAJ FINANCE UPTO 5000* CASHBACK | UPTO 10% INSTANT DISCOUNT SBI card | TVS CREDIT | UPTO 10000 INSTANT CASH BACK | WIN GOLD COINS + UPTO 50000 VOUCHER HDB FINANCIAL SERVICES

oppo
F31 Series 5G
Durable Champion
Smoothness Tested for India's High Heat | Super Large 7000mAh Battery | Waterproof Rated IP69, IP68, IP66 360° Armour Body
Starting From
F31 5G ₹22,999* | F31 Pro 5G ₹26,999* | F31 Pro+ 5G ₹32,999*
GET FREE
SMART WATCH OR EARBUDS WORTH OF 5999
Powered by ColorOS



SMART MOBILE + SOUNDBAR — SOUNDBAR WORTH OF ₹13999 FREE — కేవలం ₹9,499/- లకే
SMART MOBILE + COOLER — COOLER WORTH OF ₹8999 FREE — కేవలం ₹11,499/- లకే
SMART MOBILE + SMART TV — SMART TV WORTH OF ₹15999 FREE — కేవలం ₹13,999/- లకే
5G SMART MOBILE + SMART TV — SMART TV WORTH OF ₹15999 FREE — కేవలం ₹16,999/- లకే
STORE OPENING 100% OFFERS GUARANTEE

vivo X200 FE
STARTING FROM ₹50,499*
PAY ₹999
SOUNDBAR 120W FREE
WORTH OF 11999

vivo Y400 | Y400 Pro
STARTING FROM ₹19,999*
PAY ₹499
SMART WATCH + EARBUDS
WORTH OF 9999

NEW ARRIVALS
HAPIPOLA 9-IN-1 ELECTRIC BRUSH — MRP ₹4999 OFFER PRICE ₹2999
HAPIPOLA Wireless Convenience — MRP ₹9999 OFFER PRICE ₹4999

బి న్యూ MOBILES & ELECTRONICS STORE
JPN రోడ్, వరంగల్. | సెంట్రల్ మాల్ ఎదురుగా, JPN రోడ్, వరంగల్. | JPN రోడ్డు, వరంగల్.
ఎస్.ఎస్.ఎస్ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్‌కి ఎదురుగా కాజీపేట్. | గ్రీన్ స్క్వేర్ ప్లాజా, Opp పోలీసు హెడ్ క్వార్టర్స్, హన్మకొండ.
అంబేద్కర్ సర్కిల్, భూపాలపల్లి. | సిద్దిపేట రోడ్, బస్టాండ్ దగ్గర, జనగాం. | బస్టాండ్ ఎదురుగా, పరకాల.
HELPLINE NO: 040 48491111
www.bnewmobiles.com

సోఫా విభాగంలోకి సెంచరీ మ్యాట్రెసెస్



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): స్లీపింగ్ సొల్యూషన్స్ సంస్థ సెంచరీ మ్యాట్రెసెస్.. సోఫా విభాగంలోకి ప్రవేశించింది. రూ.1.3 లక్షల కోట్ల విలువైన ఫర్నీచర్ మార్కెట్లో అవకాశాలు చేజిక్కించుకోవాలనే లక్ష్యంతో ఇందులోకి అడుగుపెట్టినట్లు సెంచరీ సోఫా ఈడీ ఉత్తమ్ మలానీ తెలిపారు. శుక్రవారం నాడిక్కడ సంస్థ బ్రాండ్ అంబాసిడర్ పీవీ సింధుతో కలిసి ఆరు కలెక్షన్స్‌తో కూడిన సోఫాలను ఆయన మార్కెట్లోకి విడుదల చేశారు. అనంతరం మలానీ మాట్లాడుతూ.. మ్యాట్రెసెస్ వ్యాపార పరిమాణంతో పోల్చితే ఈ విభాగం దాదాపు ఐదు రెట్లు ఎక్కువగా ఉంటుందన్నారు. సోఫా విభాగంలో 10 శాతం మాత్రమే సంఘటిత రంగంలో ఉందని పేర్కొన్నారు. సోఫాల తయారీ కోసం హైదరాబాద్ సమీపంలో ఉన్న మ్యాట్రెసెస్ ప్లాంట్‌లోనే రూ.35 కోట్లతో యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆ తర్వాత మరో రూ15 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు చెప్పారు.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,14,880 ▲	1,05,300 ▲	1,52,000 ▲
విజయవాడ	1,17,000 ▼	1,11,000 ▼	1,42,000 ▲
విశాఖపట్నం	1,17,150 ▲	1,05,300 ▲	1,53,000 ▲
రాజమండ్రి	1,14,870 ▲	1,05,300 ▲	1,41,000 ▲
ప్రొద్దుటూరు	1,18,500 ▲	1,09,020 ▲	1,43,500 ▲
ముంబై	1,13,262 ▼	1,03,748 ▼	1,38,100 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

27వ తేదీ

హైదరాబాద్	500	విజయవాడ	550
వరంగల్	502	గోదావరి	540
చిత్తూరు	558	విశాఖపట్నం	530
		డజను గుడ్లు రూ. 72	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	100	విజయవాడ	115
వరంగల్	100	గుంటూరు	115
కరీంనగర్	100	ఒంగోలు	115
మహబూబ్‌నగర్	100	చిత్తూరు	92
కర్నూలు	100	నెల్లూరు	97
విశాఖపట్నం	122	అనంతపురం	97
గోదావరి	115		



కుటుంబాల సంపద మరింత పైకి

గత ఏడాది 14.5 శాతం అప్.. దేశంలో మారుతున్న పెట్టుబడుల ట్రెండ్

షేర్లు, డిబెంచర్ల వైపు మొగ్గు.. అలియాంజ్ గ్లోబల్ వెల్త్ రిపోర్ట్ వెల్లడి

న్యూఢిల్లీ: భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా కుటుంబాల సంపద పెరిగిపోతోంది. గత ఏడాది ప్రపంచవ్యాప్తంగా ఇది 8.7 శాతం వృద్ధితో 315.9 లక్షల కోట్ల డాలర్లకు (సుమారు రూ.28,026 లక్షల కోట్లు) చేరింది. ఇందులో సగం వాటా అమెరికాదే. దాదాపు 60 దేశాల్లోని పెరుగుతున్న కుటుంబ సంపదలను పరిశీలించి అలియాంజ్ గ్లోబల్ అనే సంస్థ ఈ మేరకు ఒక నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం గత పదేళ్లలో పెరిగిన ప్రపంచ కుటుంబాల సంపదలో 47 శాతం అమెరికా నుంచి రాగా 20 శాతం చైనా నుంచి, 12 శాతం పశ్చిమ ఐరోపా దేశాల నుంచి సమకూరింది.

భారత్‌లోనూ: మన దేశంలోనూ కుటుంబాల సంపద బాగానే పెరుగుతోంది. గత ఏడాది భారత్‌లోని కుటుంబాల సంపద గత ఎనిమిదేళ్లలో ఎన్నడూ లేనంతగా 14.5 శాతం పెరిగిందని అలియాంజ్ గ్లోబల్ వెల్త్ నివేదిక-2025 తెలిపింది. గత రెండు దశాబ్దాల్లో మన దేశ కుటుంబాల పెట్టుబడుల స్వరూపంలోనూ అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలోలా ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పొలాలు, నగ నట్రా కంటే బ్యాంక్ డిపాజిట్లు, షేర్లు, డిబెంచర్లు, పెన్షన్ ఫండ్లు, బీమా పాలసీల్లో మదుపు చేసేందుకు కుటుంబాలు ఇష్టపడుతున్నాయి. దీంతో గత 20 ఏళ్లలో భారత్‌లోని కుటుంబాల ఫైనాన్షియల్ ఆస్తులు ఐదు రెట్లు పెరిగాయి.

మరే వర్ధమాన దేశంలోనూ కుటుంబాల ఫైనాన్షియల్ ఆస్తులు ఈ స్థాయిలో పెరగలేదని నివేదిక తెలిపింది. ఈ కాలంలో షేర్లు, డిబెంచర్ల ఆస్తులు 28.7 శాతం, బీమా-పెన్షన్ పథకాల ఆస్తులు 19.7 శాతం పెరిగాయి. అయితే ఇప్పటికే భారతీయ కుటుంబాల ఫైనాన్షియల్ ఆస్తుల్లో 54 శాతం వాటా బ్యాంక్ డిపాజిట్లదేనని ఆ నివేదిక పేర్కొంది.

ఇతర ప్రధానాంశాలు

- 2024లో 15.6 శాతం వృద్ధితో 2,818 డాలర్లకు చేరిన భారత కుటుంబాల సగటు నికర ఫైనాన్షియల్ ఆస్తులు
- 12.1 శాతం వృద్ధితో జీడీపీలో 41 శాతానికి చేరిన భారత కుటుంబాల అప్పులు
- ద్రవ్యోల్బణాన్ని తీసివేస్తే గత ఏడాది 9.4 శాతం పెరిగిన భారత కుటుంబాల ఫైనాన్షియల్ ఆస్తులు
- కొవిడ్ తర్వాత 40 శాతం పెరిగిన భారత కుటుంబాల కొనుగోలు శక్తి
- మొత్తం కుటుంబ ఫైనాన్షియల్ ఆస్తుల పెట్టుబడుల్లో షేర్లు, డిబెంచర్ల వాటా 13 శాతం మాత్రమే
- ప్రపంచ కుటుంబాల సంపదలో 60 శాతం.. 10 శాతం కుటుంబాల చేతుల్లో కేంద్రీకృతం
- భారత్‌లోని 10 శాతం కుటుంబాల చేతిలో 65 శాతం కుటుంబ సంపద
- గత 20 ఏళ్లలో 13 రెట్లు పెరిగిన భారతీయ కుటుంబాల ఫైనాన్షియల్ ఆస్తులు

మరణించిన వ్యక్తుల ఖాతాల సత్వర సెటిల్‌మెంట్

బ్యాంకులకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన ఆర్‌బీఐ

ముంబై: మరణించిన ఖాతాదారుల బ్యాంక్ ఖాతాలు, లాకర్లు, వాటిలోని వస్తువులను వారి నామినీలకు అప్పగించే సెటిల్‌మెంట్ ప్రక్రియను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) సులభతరం చేసింది. దీనికి సంబంధించి కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి 31లోగా వీలైనంత త్వరగా ఈ మార్గదర్శకాలు అమలు చేయాలని కోరింది.

- చనిపోయిన వ్యక్తి బ్యాంక్ ఖాతాలోని మొత్తాన్ని నామినీకి, జాయింట్ ఖాతా అయితే సర్వైవర్‌కు చెల్లించాలి
- ఒకవేళ ఖాతాదారు ఎవరినీ నామినీగా పేర్కొనక పోయినా, డిపాజిట్ మొత్తం నిర్ణీత మొత్తానికి లోబడి ఉంటే, బ్యాంకులు ఆ మొత్తాన్ని సులభతర పద్ధతిలో సెటిల్ చేయాలి
- సహకార బ్యాంకులైతే రూ.5 లక్షల లోపు, ఇతర బ్యాంకులైతే రూ.15 లక్షలను గరిష్ఠ పరిమితిగా పెట్టుకోవాలి.
- బ్యాంకుల బోర్డులు అనుమతిస్తే ఇంతకు మించిన మొత్తాన్ని కూడా అనుమతించవచ్చు
- అయితే ఇందుకు వారసత్వం సర్టిఫికెట్లు లేదా చట్టబద్ధ వారసుడనే సర్టిఫికెట్లు తీసుకోవాలి
- చనిపోయిన ఖాతాదారుల నామినీలు, వారసుల నుంచి క్లెయిమ్ అందిన 15 రోజుల్లోగా సెటిల్‌మెంట్ పూర్తి చేయాలి
- 15 రోజుల్లోగా క్లెయిమ్ సెటిల్ చేయలేకపోతే అందుకు కారణాలు ఏమిటో నామినీ, చట్టబద్ధ వారసులకు తెలియజేయాలి
- సహేతుక కారణం లేకుండా ఆలస్యం చేస్తే, ఖాతాలోని మిగులుపై బ్యాంక్ అమలు చేస్తున్న వడ్డీకి తోడు 4% వార్షిక వడ్డీ చెల్లించాలి.
- లాకర్‌లోని వస్తువుల అప్పగింతలో ఆలస్యమైతే రోజుకు రూ.500 చొప్పున జరిమానా చెల్లించాలి.

హెరిటేజ్ ఫుడ్స్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హెరిటేజ్ ఫుడ్స్.. కార్పొరేట్ గవర్నెన్స్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) నెలకొల్పిన ప్రతిష్ఠాత్మకమైన గోల్డెన్ పీకాక్ అవార్డు గెలుచుకుంది. విభిన్న రంగాల్లో కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో సాధించిన అద్భుత ఫలితాలకు గాను హెరిటేజ్ ఫుడ్స్ ఈ అవార్డును దక్కించుకోగలిగినట్టు కంపెనీ తెలిపింది. చెక్కు చెదరని సమగ్రతతో కూడిన తమ వ్యాపార నిర్వహణకు గుర్తింపు ఈ అవార్డు అని కంపెనీ వైస్ ఛైర్‌పర్సన్, ఎండీ నారా భువనేశ్వరి అన్నారు. లండన్‌లో నవంబరు 4వ తేదీన నిర్వహించనున్న ప్రపంచ కార్పొరేట్ గవర్నెన్స్ అండ్ సస్టెయినబులిటీ సదస్సులో ఈ అవార్డును హెరిటేజ్ ఫుడ్స్‌కు బహూకరించనున్నారు.

ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీల్లో

మారుతి సుజుకీ @ 8

మాతృసంస్థను కూడా అధిగమించి ముందుకు

దేశంలోని అతి పెద్ద కార్ల తయారీదారు మారుతి సుజుకీ ఇండియా (ఎంఎస్ఐ) ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీల్లో టాప్ 10లోకి దూసుకుపోయింది. 5,760 కోట్ల డాలర్ల (రూ.5.11 లక్షల కోట్లు) మార్కెట్ విలువతో ప్రపంచంలో మార్కెట్ విలువ పరంగా అత్యంత విలువైన కంపెనీల్లో 8వ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో ప్రపంచ స్థాయి ఆటో దిగ్గజాలైన ఫోర్డ్ మోటార్స్ (4,630 కోట్ల డాలర్లు), జనరల్ మోటార్స్ (5,710 కోట్ల డాలర్లు), ఫోక్స్‌వేగన్ ఏజీ (5,570 కోట్ల డాలర్లు) కంపెనీలను దాటిపోయింది. చివరికి జపాన్‌కు చెందిన మాతృసంస్థ సుజుకీ మోటార్ కార్పొరేషన్‌ను (2,900 కోట్ల డాలర్లు) కూడా మారుతి సుజుకీ వెనక్కి నెట్టేసింది.

ప్రపంచంలో టాప్ 8 ఆటో కంపెనీలు

కంపెనీ	మార్కెట్ విలువ (డాలర్లలో)
టెస్లా	147 లక్షల కోట్లు
టయోటా	31,400 కోట్లు
బీవైడీ	13,300 కోట్లు
ఫెరారీ ఎన్‌వీ	9,270 కోట్లు
బీఎండబ్ల్యూ	6,130 కోట్లు
మెర్సిడెస్ బెంజ్	5,980 కోట్లు
హోండా మోటార్	5,900 కోట్లు

- అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌కు మంచి స్పందన లభిస్తోంది. ఈ ఫెస్టివల్ ప్రారంభమైన తొలి రెండు రోజుల్లోనే 38 కోట్లకు పైగా కస్టమర్లు పోర్టల్‌ను సందర్శించటమే కాకుండా కొనుగోళ్లు చేపట్టినట్లు వెల్లడించింది.
- బజాజ్ ఫిన్‌సర్వ్ ఏఎంసీ నిర్వహణలోని ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ నిర్వహణలో ఉన్న ఆస్తులు (ఏయూఎం) గత నెల 31 నాటికి రూ.5,410.04 కోట్లకు చేరుకున్నాయి. ఫండ్ ప్రారంభించిన రెండేళ్ల కాలంలో ఈ మైలురాయిని అందుకోవటం విశేషం.
- పండగల సీజన్‌ను పురస్కరించుకుని ఎల్ అండ్ టీ ఫైనాన్స్.. ద్విచక్ర వాహనాల కోసం ఆకర్షణీయమైన రుణ పథకాలను తీసుకువచ్చింది. నో కాస్ట్ ఈఎంఐ, ప్రాంప్ట్ పేమెంట్ రిబేట్, ఈఎంఐ లైట్ ఫెస్టివ్ వంటి ఆఫర్లను అందిస్తోంది.

ఫార్మా సుంకాల షాక్

- సెన్సెక్స్ 733 పాయింట్లు పతనం
- 81,000 దిగువ స్థాయికి సూచీ

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ వరుసగా ఆరో రోజూ నష్టపోయింది. తమ దేశంలోకి దిగుమతయ్యే బ్రాండెడ్ ఔషధాలపై వచ్చే నెల 1 నుంచి 100% సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో ఫార్మా రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తాయి. ట్రంప్ హెచ్1బీ వీసా ఫీజును కూడా భారీగా పెంచిన నేపథ్యంలో ఐటీ రంగ షేర్లలో వరుసగా ఐదో రోజూ అమ్మకాలు కొనసాగాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (ఎఫ్ఐఐ) నిరవధిక అమ్మకాలు మార్కెట్‌పై ఒత్తిడిని మరింత పెంచాయి. దాంతో ప్రామాణిక సూచీలు శుక్రవారం భారీ నష్టాలు చవిచూశాయి. సెన్సెక్స్ 733.22 పాయింట్లు పతనమై 80,426.46 వద్ద ముగిసింది. ఒక దశలో సూచీ 827.27 పాయింట్లు క్షీణించి 80,332.41 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. నిఫ్టీ 236.15 పాయింట్లు కోల్పోయి 24,654.70 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీకి మూడు వారాల కనిష్ఠ ముగింపు స్థాయిలివి. ఈ వారంలో గడిచిన 6 ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 2,587.50 పాయింట్లు (3.16 శాతం) క్షీణించింది. నిఫ్టీ సైతం 768.9 పాయింట్లు (3%) పతనమైంది. ఈ ఆరు రోజుల్లో ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ క్యాప్ రూ.16.34 లక్షల కోట్లు తగ్గి రూ.450.55 లక్షల కోట్లకు (5.08 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది.

ఐపీఓకు ఆర్వీ ఇంజనీరింగ్

హైదరాబాద్‌కు చెందిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కన్సల్టెన్సీ సంస్థ ఆర్వీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ లిమిటెడ్ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)కు రాబోతోంది. ఇందుకు అనుమతి కోరుతూ సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీఓలో భాగంగా కంపెనీ రూ.202.5 కోట్ల తాజా ఈక్విటీ జారీతో పాటు ప్రమోటర్‌కు చెందిన 67.5 లక్షల షేర్లను ఓఎఫ్ఎస్ ద్వారా విక్రయించనుంది.

ఫార్మా షేర్ల పతనం

కంపెనీ	నష్టం (%)
వోకార్డ్ లిమిటెడ్	9.40
ఎస్ఎంఎస్ ఫార్మా	6.56
ఇండోకో రెమెడీస్	5.35
సువెన్ లైఫ్ సైన్సెస్	4.56
జైడస్ లైఫ్‌సైన్సెస్	4.21
దివీస్ ల్యాబ్స్	3.53
గ్లెన్‌మార్క్ ఫార్మా	2.99
గ్రాన్యూల్స్ ఇండియా	2.72
నాట్కో ఫార్మా	2.65
సన్ ఫార్మా	2.55
లుపిన్	2.07
డాక్టర్ రెడ్డీస్	1.73
సిప్లా	0.72
గ్లాండ్ ఫార్మా	0.58
అరబిందో ఫార్మా	0.57



క్రికెటర్లే నాకు స్ఫూర్తి: బోల్ట్

ముంబై: ట్రాక్‌లో తాను విశేషంగా రాణించడానికి క్రికెటర్లే ప్రేరణగా నిలిచారని దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తెలిపాడు. 'నేను క్రికెట్ అభిమానిని. క్రికెటర్ల ప్రతిభ, కష్టపడి వారు కెరీర్‌లను తీర్చిదిద్దుకున్న తీరు, ఎదిగిన వైనం.. నిశితంగా గమనించా. అందుకే క్రికెటర్లు నాకు స్ఫూర్తి' అని శుక్రవారం ఇక్కడ ఓ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా బోల్ట్ అన్నాడు.

పారా పండుగ

నేటినుంచి ప్రపంచ పారా అథ్లెటిక్స్

100 దేశాలు, 1500 మంది అథ్లెట్లు

బరిలో తెలుగు అథ్లెట్లు దీప్తి, రవి, అకీరా


రవి


దీప్తి

న్యూఢిల్లీ: ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌కు శనివారం ఇక్కడి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో తెరలేవనుంది. వచ్చే నెల ఐదు వరకు జరిగే ఈ ప్రతిష్ఠాత్మక పోటీలలో ప్రపంచ మేటి పారా అథ్లెట్లు బరిలో దిగుతున్నారు. 100 దేశాల నుంచి మొత్తం 1500 మందికి పైగా పారా అథ్లెట్లు 186 పతక (101 పురుషులు, 84 మహిళలు, ఒక మిక్స్‌డ్ విభాగం) ఈవెంట్లలో తలపడుతున్నారు. ఇక.. 76 మంది బృందంతో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న ఆతిథ్య భారత్ పతకాల పట్టికలో టాప్-5లో ఉండడమే లక్ష్యంగా నిర్దేశించుకుంది. కిందటిసారి (17 పతకాలు) మించి..ఈసారి 20 మెడల్స్ దక్కించుకోవాలని మనోళ్లు పట్టుదలగా ఉన్నారు. తెలంగాణకు చెందిన డిఫెండింగ్ చాంపియన్ దీప్తి జీవాంజి (మహిళల 400 మీటర్లు) టైటిల్ నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో ఉండగా.. పురుషుల 400 మీటర్లలో తెలంగాణకే చెందిన బానోతు అకీరా నందన్ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు. ఆంధ్ర అథ్లెట్, అనకాపల్లికి చెందిన రొంగలి రవి షాట్‌పుట్‌లో తలపడనున్నాడు. మిగతా స్టార్ అథ్లెట్లలో సుమిత్ అంటిల్, సుందర్‌సింగ్ (జావెలిన్ త్రో), ప్రవీణ్ (హైజంప్), సుమిత్, ఎక్తా భ్యాన్ (మహిళల క్లబ్ త్రో), సిమ్రన్ శర్మ (మహిళల 200 మీ.) తదితరులు భారత్ నుంచి ప్రధాన ఆకర్షణ కానున్నారు.

వైదొలగిన పాకిస్థాన్

ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ నుంచి వైదొలగుతున్నట్టు పాకిస్థాన్ శుక్రవారం ప్రకటించింది. భారత్‌తో పెరుగుతున్న ఉద్రిక్తల నేపథ్యంలో తమ ప్రభుత్వ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు పాక్ జాతీయ పారా ఒలింపిక్ కమిటీ వివరించింది.

సూపర్ ఓవర్ సాగిందిలా..

శ్రీలంక (2/2)	బంతి	భారత్ (3/0)
పెరీరా (అవుట్)	1	సూర్య(3)
మెండిస్ (1)	2	
షనక (0)	3	
షనక (వైడ్, 1)	4	
షనక (0)	4	
షనక (అవుట్)	5	
బౌలర్: అర్ష్‌దీప్		బౌలర్: హసరంగ


అభిషేక్ (61)

భారత్ సూపర్

సూపర్ ఓవర్‌లో శ్రీలంక ఓటమి

నిస్సాంక శతకం వృథా


నిస్సాంక (107)

దుబాయ్: ఆసియాకప్ సూపర్-4లో నామమాత్రపు మ్యాచే అయినా భారత్-శ్రీలంక మ్యాచ్ అభిమానులను ఉర్రూతలూగించింది. అయితే 203 పరుగుల ఛేదనలో లంక ఓపెనర్ నిస్సాంక (58 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సర్లతో 107) సెంచరీతో గెలుపు దిశగా తీసుకెళ్లినా.. చివరి ఓవర్‌లో తడబాటుతో మ్యాచ్‌ను టై చేసుకుంది. ఇక సూపర్ ఓవర్‌లో లంక ఐదు బంతుల్లో 2/2 స్కోరుతో నిలువగా, భారత్ తొలి బంతికే మూడు రన్స్ చేసి అద్భుత విజయాన్నందుకుంది. ఆదివారం పాక్‌తో సూర్య సేన ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 202 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ (31 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 61), తిలక్ (34 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 49 నాటౌట్), శాంసన్ (23 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 39) వేగంగా ఆడారు. ఆ తర్వాత భారీ ఛేదనలో శ్రీలంక 20 ఓవర్లలో 5 వికెట్లకు 202 పరుగులే చేయడంతో మ్యాచ్ టై అయింది. కుశాల్ పెరీరా (32 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్‌తో 58) సహకరించాడు. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ మెండిస్ డకౌటైనా.. మరో ఓపెనర్ నిస్సాంక జోరుకు జట్టు తొలి 10 ఓవర్లలోనే 114/1 స్కోరుతో పటిష్ఠంగా నిలిచింది. అలాగే పెరీరాతో కలిసి రెండో వికెట్‌కు 70 బంతుల్లో 127 పరుగులు జత చేశాడు. ఆఖరి ఓవర్‌లో 12 రన్స్ కావాల్సిన వేళ తొలి బంతికే నిస్సాంక అవుట్ కావడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. ఇక చివరి బంతికి మూడు రన్స్ చేయాల్సిన వేళ లంక 2 పరుగులే తీయడంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. నిస్సాంకకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.

కలిసికట్టుగా..: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఎప్పటిలాగే ఓపెనర్ అభిషేక్ మెరుపు ఆరంభాన్ని అందించగా, మిడిలార్డర్‌లో అక్షర్-శాంసన్ జోడీ భారీ స్కోరుకు సహకరించారు. మరో ఓపెనర్ గిల్ (4) రెండో ఓవర్‌లోనే వెనుదిరిగినా.. అభిషేక్ దూకుడు ఆగలేదు. ప్రతీ బంతిని బాదడమే లక్ష్యంగా లంక బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఐదో ఓవర్‌లో 6,4,4తో 15 రన్స్ రాబట్టాడు. తర్వాతి ఓవర్‌లో మరో రెండు ఫోర్లతో 22 బంతుల్లోనే వరుసగా మూడో అర్ధసెంచరీని పూర్తి చేసుకున్నాడు. దీంతో పవర్‌ప్లేలోనే జట్టు స్కోరు 71/1కి చేరుకుంది. కెప్టెన్ సూర్య (12) మాత్రం మరోసారి విఫలమై స్పిన్నర్ హసరంగకు చిక్కడంతో రెండో వికెట్‌కు 59 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అనంతరం తిలక్-శాంసన్ జోడీ రన్‌రేట్ తగ్గకుండా ఆడింది. ముఖ్యంగా శాంసన్ స్వేచ్ఛగా బ్యాట్ ఝుళిపిస్తూ 3 సిక్సర్లతో ఆకట్టుకున్నాడు. నాలుగో వికెట్‌కు 66 రన్స్ జోడించాక 16వ ఓవర్‌లో శాంసన్ అవుటయ్యాడు. ఆ వెంటనే హార్దిక్ (2) నిరాశపర్చగా డెత్ ఓవర్లలో తిలక్-అక్షర్ (21 నాటౌట్) జోడీ జోరు కొనసాగించింది. చివరి బంతికి అక్షర్ సిక్సర్‌తో స్కోరు 200 దాటింది.

స్కోరుబోర్డు

భారత్: అభిషేక్ (సి) మెండిస్ (బి) అసలంక 61, గిల్ (సి అండ్ బి) తీక్షణ 4, సూర్యకుమార్ (ఎల్బీ) హసరంగ 12, తిలక్ (నాటౌట్) 49, శాంసన్ (సి) అసలంక (బి) షనక 39, హార్దిక్ (సి అండ్ బి) చమీర 2, అక్షర్ (నాటౌట్) 21, **ఎక్స్‌ట్రాలు: 14; మొత్తం: 20 ఓవర్లలో 202/5; వికెట్ల పతనం:** 1-15, 2-74, 3-92, 4-158, 5-162; బౌలింగ్: తుషార 4-0-43-0, తీక్షణ 4-0-36-1, చమీర 4-0-40-1, హసరంగ 4-0-37-1, షనక 2-0-23-1, అసలంక 2-0-18-1.

శ్రీలంక: నిస్సాంక (సి) వరుణ్ (బి) హర్షిత్ 107, కుశాల్ మెండిస్ (సి) గిల్ (బి) హార్దిక్ 0, పెరీరా (స్టంప్డ్) శాంసన్ (బి) వరుణ్ 58, అసలంక (సి) గిల్ (బి) కుల్దీప్ 5, మెండిస్ (సి) అక్షర్ (బి) అర్ష్‌దీప్ 3, షనక (నాటౌట్) 22, జనిత్ (నాటౌట్) 2, **ఎక్స్‌ట్రాలు: 5; మొత్తం: 20 ఓవర్లలో 202/5; వికెట్ల పతనం:** 1-7, 2-134, 3-157, 4-163, 5-191; **బౌలింగ్:** హార్దిక్ 1-0-7-1, అర్ష్‌దీప్ 4-0-46-1, హర్షిత్ 4-0-54-1, అక్షర్ 3-0-32-0, కుల్దీప్ 4-0-31-1, వరుణ్ 4-0-31-1.

1 ఒకే ఆసియాకప్‌లో ఎక్కువ పరుగులు (309) సాధించిన బ్యాటర్‌గా అభిషేక్. అలాగే టీ20ల్లో ఎక్కువసార్లు వరుస (7) 30+ స్కోర్లు సాధించిన ప్లేయర్‌గా రిజ్వాన్, రోహిత్‌తో సమంగా నిలిచాడు.

అలా ఆడడం మాకు కీలకం

3 రోజుల్లో మహిళల ప్రపంచ కప్



భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్

బెంగళూరు: వన్డే వరల్డ్ కప్‌లో తమపై భారీగా అంచనాలుంటాయని భారత జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అంగీకరించింది. ఈ నేపథ్యంలో ఒత్తిడికి లోనుకాకుండా ఉండడమే టోర్నీలో ముఖ్యమని పేర్కొంది. ప్రతిష్ఠాత్మక మహిళల వన్డే ప్రపంచ కప్ ఈనెల 30న భారత్, శ్రీలంక వేదికలుగా ప్రారంభం కానుంది. ఈ క్రమంలో ఎనిమిది జట్ల కెప్టెన్లు శుక్రవారం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హర్మన్ మాట్లాడుతూ.. '12 ఏళ్ల తర్వాత స్వదేశంలో మెగా టోర్నమెంట్ జరగడం అద్భుతంగా ఉంది. సొంత గడ్డపై జరుగుతుండడంతో జట్టుపై సహజంగానే ఫ్యాన్స్ అంచనాలు భారీగా ఉంటాయి. అయితే ఒత్తిడికి గురికాకుండా మ్యాచ్‌లో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తూ ఆడడం చాలా కీలకం' అని హర్మన్ వివరించింది. 30న గువాహటిలో జరిగే టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో శ్రీలంకతో భారత్ తలపడనుంది. అక్టోబరు 5న కొలంబోలో పాకిస్థాన్‌ను టీమిండియా ఢీకొననుంది. ఆ మ్యాచ్‌పై హర్మన్ మాట్లాడుతూ..పాకిస్థాన్‌తో పోరుపై దృష్టి సారిస్తామే తప్ప..ఆ మ్యాచ్ చుట్టూ జరిగే రాజకీయ అంశాలతో తమకు సంబంధంలేదని స్పష్టంజేసింది. ఇక, భారత్‌ను వారి గడ్డపై ఓడించడం కష్టమని ఆస్ట్రేలియా సారథి అలీసా హీలీ చెప్పింది. కాగా, భయంలేని క్రికెట్ ఆడతామని న్యూజిలాండ్ కెప్టెన్ సోఫీ డివైన్ ప్రకటించింది.

రౌఫ్, సూర్యలకు జరిమానా


- మ్యాచ్ ఫీజులో 30 శాతం కోత
- ఫర్హాన్‌కు ఐసీసీ మందలింపు
- తీర్పుపై బీసీసీఐ అప్పీలు

దుబాయ్: భారత్‌తో జరిగిన ఆసియాకప్ సూపర్-4 మ్యాచ్‌లో రెచ్చగొట్టేలా హావభావాలు ప్రదర్శించిన పాకిస్థాన్ పేసర్ హారిస్ రౌఫ్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) సీరియస్ అయ్యింది. ఈ విషయమై భారత జట్టు ఇచ్చిన ఫిర్యాదుపై శుక్రవారం పాక్ బస చేసిన హోటల్‌లో ఐసీసీ రెఫరీ రిచీ రిచర్డ్‌సన్ విచారణ జరిపాడు. అనంతరం.. రౌఫ్ లెవెల్ 1 నిబంధన అతిక్రమించినందుకు అతని మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధిస్తున్నట్టు రిచీ ప్రకటించాడు. గత ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో రౌఫ్ బౌండరీ లైన్ దగ్గర భారత అభిమానులకు 6-0 అనే సంకేతాన్ని చూపించాడు. ఆపరేషన్ సిందూర్‌లో తమ సైన్యం భారత్‌కు చెందిన రఫేల్ విమానాలను కూల్చారనే ఉద్దేశంతో అతను ఈ సైగలు చేశాడు. అలాగే అదే మ్యాచ్‌లో అర్ధసెంచరీ అయ్యాక ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ బ్యాట్‌తో గన్‌ఫైర్ సంబరాలు చేసుకున్నాడు. అయితే ఫర్హాన్ మాత్రం ఐసీసీ మందలింపుతో బయటపడ్డాడు. తమ పఖ్తూన్ తెగలో అలా వేడుకలు చేయడం సహజమేనంటూ ఫర్హాన్ వాదించాడు.

సూర్యకుమార్‌పైనా..: పాక్‌తో జరిగిన గ్రూప్ మ్యాచ్‌లో విజయం సాధించాక భారత కెప్టెన్ సూర్యకుమార్ కామెంట్స్ చర్చనీయాంశమయ్యాయి. పహల్గామ్ ఉగ్రదాడికి దీటుగా భారత సైన్యం చూపిన తెగువకు ఈ విజయం అంకితమని ప్రకటించాడు. అయితే ఆటలో రాజకీయాలెందుకని పాక్ బోర్డు ఐసీసీకి ఫిర్యాదు చేసింది. దీంతో సూర్యకుమార్‌ను కూడా ఐసీసీ విచారించింది. భవిష్యత్‌లో అలాంటి వ్యాఖ్యలకు దూరంగా ఉండాలనే హెచ్చరికతో పాటు అతని మ్యాచ్ ఫీజులో ఐసీసీ 30 శాతం కోత విధించింది. అయితే, ఈ తీర్పుపై బీసీసీఐ అసంతృప్తి వ్యక్తం చేసింది. సూర్యకు జరిమానా విధించడాన్ని తప్పుపట్టిన బీసీసీఐ.. ఈ తీర్పుపై అప్పీలు చేసింది. బీసీసీఐ అప్పీలు విషయంలో ఐసీసీ సోమవారం నిర్ణయం తీసుకునే అవకాశముంది.

రాహుల్, సుదర్శన్ శతకాలు

భారత్ 'ఎ'దే సిరీస్


రాహుల్ (176 నాటౌట్)

లఖ్‌నవూ: ఆస్ట్రేలియా 'ఎ' జట్టుతో జరిగిన రెండో అనధికార టెస్టులో భారత్ 'ఎ' 5 వికెట్ల తేడాతో నెగ్గింది. కేఎల్ రాహుల్ (176 నాటౌట్), సాయి సుదర్శన్ (100) శతకాలతో రాణించారు. ఈ ఫలితంతో సిరీస్‌ను సైతం 1-0తో భారత్ దక్కించుకుంది. 412 పరుగుల భారీ ఛేదన కోసం బరిలోకి దిగిన భారత్ 'ఎ' ఆఖరిదైన నాలుగో రోజు శుక్రవారం 5 వికెట్లకు 413 పరుగులు చేసి నెగ్గింది. దేశవాళీ క్రికెట్‌లో ఇది ఆరో అతిపెద్ద విజయం. కెప్టెన్ జురెల్ (56) అర్ధసెంచరీ సాధించాడు. ఆసీస్ 'ఎ' తొలి ఇన్నింగ్స్‌లో 420, భారత్ 'ఎ' 194 పరుగులు చేయగా.. ఆసీస్ 'ఎ' రెండో ఇన్నింగ్స్‌లో 185 పరుగులకు కుప్పకూలింది.

భారత కుర్రాళ్ల క్లీన్‌స్వీప్

మూడో వన్డేలోనూ ఆసీస్ చిత్తు

బ్రిస్బేన్: ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ అండర్-19 కుర్రాళ్లు అదరగొడుతున్నారు. శుక్రవారం జరిగిన మూడో యూత్ వన్డేలో భారత్ ఏకంగా 167 పరుగులతో గెలిచింది. దీంతో ఆసీస్ అండర్-19 జట్టుతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను ఆయుష్ మాత్రే బృందం 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ముందుగా భారత్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 280 పరుగులు చేసింది. వేదాంత్ (86), రాహుల్ (62), విహాన్ (40) రాణించారు. ఛేదనలో ఆసీస్ అండర్-19 జట్టు 28.3 ఓవర్లలో 113 పరుగులకే ఆలౌటైంది. ఖిలాన్ పటేల్‌కు 4, ఉధవ్‌కు 3, కనిష్కకు 2 వికెట్లు లభించాయి.

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

శనివారం | 27-9-2025 | పేజీలు: 16 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 23 | సంచిక (Issue) : 180

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

వరంగల్

రష్యా చమురు ఎగుమతుల నిలిపివేత!

చమురుశుద్ధి కేంద్రాలపై ఉక్రెయిన్ దాడులతో రష్యాలో ఇంధన కొరత

పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం

ఈ ఏడాది చివరి వరకు అమలు

ఇరాన్, వెనెజువెలా నుంచి చమురు

కొనుక్కుంటాం.. అనుమతించండి

అమెరికాను కోరిన భారత్?

2



జీవో 42%

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపు

42 శాతం అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

సీట్లు, పదవుల్లో వర్తింపజేస్తున్నట్లు వెల్లడి

ఎన్నికలకు లైన్‌క్లియర్.. సోమవారం షెడ్యూల్!

తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు..

తరువాత 2 దశల్లో గ్రామపంచాయతీలకు

నేడు తేలనున్న స్థానాల వారీ రిజర్వేషన్లు

ఎన్నికలకు సిద్ధమంటూ ఎలక్షన్ కమిషన్‌కు

లేఖ రాయనున్న పంచాయతీరాజ్ శాఖ

సీఎస్, డీజీపీ సహా ప్రభుత్వ శాఖల

ఉన్నతాధికారులతో నేడు ఎన్నికల సంఘం భేటీ

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. అందుకు సంబంధించి జీవో జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ శుక్రవారం ఉత్తర్వులు (జీవో నంబర్ 09) జారీ చేశారు. దీని ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు, పదవుల కేటాయింపుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. దీంతో స్థానిక ఎన్నికలకు మార్గం సుగమం అయింది. సోమవారమే షెడ్యూలు, నోటిఫికేషన్

మిగతా 13వ పేజీలో...



బీసీలకు రిజర్వేషన్..

కాంగ్రెస్ చిత్తశుద్ధికి

నిదర్శనం

42% రిజర్వేషన్ల జీవోపై టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

అందరూ ఆహ్వానించాలి మంత్రి పొన్నం ప్రభాకర్

బీసీల రాజ్యాధికారానికి ఇది తొలి అడుగు: వాకిటి

15 వేల కోట్ల పెట్టుబడులు

50 వేల ఉద్యోగాలు

నేడు పర్యాటక దినోత్సవం..

శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్

ప్రభుత్వంతో ఒప్పందాలు

చేసుకోనున్న పలు సంస్థలు

హాజరుకానున్న సీఎం రేవంత్‌రెడ్డి

రేపు ఫ్యూచర్ సిటీకి భూమి పూజ

యువతకు శిక్షణ ఇచ్చే 65 అడ్వాన్స్‌డ్ సెంటర్లను ప్రారంభించనున్న సీఎం

10



సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకుంటున్న శివధర్‌రెడ్డి

నూతన డీజీపీగా శివధర్‌రెడ్డి

నియామక ఉత్తర్వులిచ్చిన సీఎం రేవంత్

1న బాధ్యతలు స్వీకరించనున్న

1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి

నెలాఖరున జితేందర్ పదవీ విరమణ

త్వరలో కీలక ఐపీఎస్‌ల బదిలీలు?

హైదరాబాద్/ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా బత్తుల శివధర్‌రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుత డీజీపీ జితేందర్ ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్నారు. దీంతో నూతన డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి బి.శివధర్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ విభాగం డీజీగా ఉన్న శివధర్‌రెడ్డికి రాష్ట్ర డీజీపీగా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం సీఎం రేవంత్ చేతుల మీదుగా శివధర్‌రెడ్డి నియామక ఉత్తర్వులను అందుకున్నారు. అక్టోబరు 1న ఆయన డీజీపీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. శివధర్‌రెడ్డి స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తూలేకలాన్(పెద్దతుండ్ల) గ్రామం. బత్తుల రాజాకిషన్‌రెడ్డి, రాజాలక్ష్మమ్మలకు శివధర్‌రెడ్డి నాలుగో సంతానం. ఆయన జన్మించింది హైదరాబాద్‌లోనే. విద్యాభ్యాసమంతా

మిగతా 13వ పేజీలో...



సొమ్ము చెల్లిస్తే చెక్ బౌన్స్ నుంచి విముక్తి!

ట్రయల్‌కోర్టులో వాంగ్మూలం నమోదుకు ముందే చెల్లించాలి

ఆ తర్వాత అయితే.. 5 శాతం జరిమానా

కేసు హైకోర్టుకు వెళ్తే 7.5%, సుప్రీంకోర్టుకు వస్తే 10%

చెక్ బౌన్స్ కేసుల్లో సుప్రీంకోర్టు తాజా మార్గదర్శకాలు

భారీ సంఖ్యలో పేరుకుపోతున్న చెక్ బౌన్స్ కేసులు

2



దూలం శేఖర్, సుశీల (ఫైల్)

ఎలుగుబంటి దాడిలో దంపతుల మృతి

పశువులను మేపేందుకు అటవీ ప్రాంతానికి వెళ్లినప్పుడు దుర్ఘటన

కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో..

3



మనీష్‌కుమార్, నిహాల్ (ఫైల్)

ఇద్దరు పిల్లలను కన్నతల్లే చంపింది!

3

9 నెలల క్రితం చిన్న కొడుకుని సంపులో వేసి.. ఇప్పుడు పెద్ద కొడుక్కి ఉరి వేసి..

మహబూబాబాద్ నారాయణపురంలో చిన్నారుల హత్యకేసుల్లో వీడిన మిస్టరీ

కుటుంబ కలహాల నేపథ్యంలోనే హత్యలు

ఓటుకు నోటు కేసులో మత్తయ్యకు ఊరట

తెలంగాణ ప్రభుత్వ పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

3

అయనపై ఎఫ్ఐఆర్ కొట్టేయడం సరైనదేనని స్పష్టీకరణ

రేవంత్‌రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య పిటిషన్లపై విచారణ వాయిదా

ఈ దాటవేత ఎన్నాళ్లు?

యథేచ్ఛగా టికెట్ ధరలు పెంచుతారా?

రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం

10

'ఓజీ' టికెట్ ధరల పెంపు మెమో సస్పెన్షన్

బుధవారం నాటి ఆదేశాల పునరుద్ఘాటన



పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆ దేశ సైన్యాధిపతి అసీం మునీర్‌తో ట్రంప్

ఫార్మాపైనా కొరడా

బ్రాండెడ్, పేటెంట్ ఔషధాలపై 100% టారిఫ్

అక్టోబరు1 నుంచి అమలు: డొనాల్డ్ ట్రంప్

2

తగ్గిన పలు ప్రముఖ ఫార్మా కంపెనీల షేర్ల విలువ

ఈ సుంకాల పెంపు జనరిక్ ఔషధాలపైన కాదు

కాబట్టి భారతీయ కంపెనీలపై ప్రభావం తక్కువే

ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయెన్స్ ప్రకటన

భారత వైరి దేశాలతో ట్రంప్ భేటీలు!

తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగన్‌తో.. పాక్ ప్రధాని, ఆర్మీ చీఫ్‌తో సమావేశం

ఉక్రెయిన్‌పై రష్యా వ్యూహాన్ని మోదీ ఆరా తీశారు!

అమెరికా సుంకాల నేపథ్యంలో పుతిన్‌తో మోదీ ఫోన్ సంభాషణ

నాటో చీఫ్ మార్క్ రుట్టె వ్యాఖ్యలు.. ఖండించిన విదేశాంగ శాఖ

ఉగ్ర మూసీ

జంట జలాశయాల నుంచి దిగువకు భారీగా వరద నీరు

మూసారంబాగ్, చాదర్‌ఘాట్ వంతెనపై నుంచి మూసీ

బాపూఘాట్ వద్ద భారీగా వరద.. 200 ఇళ్ల మునక

పునరావాస కేంద్రాలకు బాధితుల తరలింపు

మహాత్మాగాంధీ బస్టాండ్‌లోకి పోటెత్తిన మూసీ వరద

హైదరాబాద్‌లో రోజంతా వర్షం.. కాలనీలు జలమయం

శంషాబాద్‌లో విమానాల రాకపోకలకు అంతరాయం

లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోండి: సీఎం

జలాశయాల వద్ద సెల్ఫీ దిగకుండా చర్యలు: పొంగులేటి

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు.. భూపాలపల్లి జిల్లాలో గోడ కూలి మహిళ మృతి.. ఆసిఫాబాద్‌లో వాగు దాటలేక మరొకరు..

రంగారెడ్డి జిల్లాలో వాగులో పడి ఒకరు మృతి

మరో రెండ్రోజులు వర్షాలు.. కొన్ని జిల్లాల్లో అతి భారీగా



హైదరాబాద్‌లోని మూసారంబాగ్ వద్ద పొంగిపొర్లుతున్న మూసీ

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

మూసీ ఉగ్రరూపం దాల్చింది. ఆ తీవ్రతకు హైదరాబాద్‌లోని మూసీ పరిసర ప్రాంతాలు వణికిపోతున్నాయి. గండిపేట నుంచి మొదలు నాగోలు దాకా ప్రమాదకర రీతిలో నది ప్రవహిస్తుండటంతో సమీపంలోని ఇళ్లు మునిగాయి. బాధితులు హాహాకారాలు చేస్తూ నివాసాల్లోంచి బయటపడ్డారు. మూసీ ఉధృతికి నది ఒడ్డున ఉన్న ఎంజీబీఎస్ బస్టాండ్‌లోకి వరద నీరు పోటెత్తింది. బస్టాండ్‌లో ఎక్కడికక్కడ నీరు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చాదర్‌ఘాట్ సమీపంలోని మూసానగర్‌లో 200 ఇళ్లు వరదలో మునిగిపోయాయి. చేతికందిన వస్తువులను పట్టుకొని.. కట్టుబట్టలతో జనం ఇళ్లలోంచి రోడ్డుమీదికొచ్చారు. తమ సామాన్లన్నీ వరదలో కొట్టుకుపోయాయని కన్నీళ్లు పెట్టుకున్నారు. చాదర్‌ఘాట్ సమీపంలోని వినాయకవీధి, రసూల్‌పురా ప్రాంతాల్లోంచి 600 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. వీరిలో చాదర్‌ఘాట్

మిగతా 9వ పేజీలో...

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత

ఖరారు చేసిన కేసీఆర్.. అధికారిక ప్రకటన విడుదల

ఉప ఎన్నికలో భారీ మెజారిటీతో మనమే గెలుస్తాం

స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటబోతున్నాం

అందరూ సమన్వయంతో పని చేయాలి: కేసీఆర్

హైదరాబాద్/గజ్వేల్/మర్కుక్/బంజారాహిల్స్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను ఆ పార్టీ ఖరారు చేసింది. పార్టీ ముఖ్య నేతలతో శుక్రవారం సమావేశమైన కేసీఆర్.. ఆమె పేరును ఖరారు చేశారు. మాగంటి గోపీనాథ్ హఠాన్మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఆయన సతీమణి మాగంటి సునీతనే బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే పేర్కొనగా.. ఇప్పుడు గులాబీబాస్

మిగతా 10వ పేజీలో...



ఎర్రవల్లిలో బీఆర్ఎస్ ముఖ్య నేతలతో సమావేశమైన కేసీఆర్





పోలేపల్లి సెజ్‌లోని అరబిందో ఫార్మా పరిశ్రమ నుంచి వెలువడుతున్న వ్యర్థ జలాలు; జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

అరబిందో కంపెనీని కాలబెడతా..!

3

పీసీబీకి ఒక్క రోజే గడువు... కాలుష్యంపై చర్యలు తీసుకోవాలి

లేదంటే ఆదివారం ఉదయం 11కు కాలబెట్టడం గ్యారంటీ

ఎన్నోసార్లు ఫిర్యాదులిచ్చా, అసెంబ్లీలోనూ మాట్లాడా..

ఓపిక నశించింది, రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోను

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి హెచ్చరిక

మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తా?

కాంగ్రెస్ ఓడితే అయిలయ్యదే బాధ్యత.. ఎమ్మెల్యే సామేల్

10

హమాస్‌ను అంతం చేస్తాం

ఇజ్రాయెల్ ఎలాంటి ఒత్తిళ్లకు లొంగదు

ఐరాసలో నెతన్యాహూ.. నిరసనల నడుమ ప్రసంగం

పలు దేశాల ప్రతినిధుల సామూహిక వాకౌట్

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 26: హమాస్‌ను అంతం చేయడమే లక్ష్యమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ ప్రకటించారు. శుక్రవారం ఐక్యరాజ్య సమితిలో ప్రసంగిస్తూ ఇజ్రాయెల్ తప్పకుండా ఆ పనిని పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు. అంతర్జాతీయంగా ఏకాకిగా మిగిలినప్పటికీ, పలు దేశాల ప్రతినిధులు నిరసన తెలిపి మూకుమ్మడిగా వాకౌట్ చేసినప్పటికీ ఆయన తన ప్రసంగాన్ని కొనసాగించారు. పాశ్చాత్య దేశాలు ఒత్తిళ్లకు లొంగినా

మిగతా 2వ పేజీలో...



ఐరాసలో నెతన్యాహూ ప్రసంగిస్తున్న సమయంలో ఖాళీగా కుర్చీలు

ఫార్మా పైనా ట్రంప్ సుంకాల కొరడా

బ్రాండెడ్, పేటెంటెడ్ ఔషధాలపై 100% టారిఫ్.. అక్టోబరు 1 నుంచి అమల్లోకి రానున్నట్టు వెల్లడి



వాషింగ్టన్, సెప్టెంబరు 26: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మరోసారి సుంకాల కత్తి ఝుళిపించారు. బ్రాండెడ్, పేటెంటెడ్ ఫార్మాస్యూటికల్ డ్రగ్స్‌పై 100శాతం, కిచెన్ క్యాబినెట్లు, బాత్‌రూమ్ వ్యానిటీ (సింక్, దాని కింద ఉండే స్టోరేజీ క్యాబినెట్)లపై 50%, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై (కుషన్ ఉన్న సోఫాలు/కుర్చీల వంటివి) 30%, హెవీ ట్రక్కులపై 25% దిగుమతి సుంకాలు విధిస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సుంకాల గురించి ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ట్రూత్ సోషల్' పోస్టు ద్వారా వెల్లడించారు. "అక్టోబరు 1 నుంచి.. బ్రాండెడ్, పేటెంటెడ్ ఫార్మా ఉత్పత్తులపై 100శాతం సుంకం విధిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ ఉత్పత్తులన్నీ విదేశాల నుంచి అమెరికాను వరదలా ముంచెత్తుతున్నాయని.. ఇది చాలా అన్యాయమని.. అమెరికా జాతీయ భద్రతను కాపాడుకోవడం కోసం, ఇతర కారణాలరీత్యా, అమెరికా తయారీ రంగాన్ని రక్షించుకోవడానికే వాటిపై సుంకాలు విధిస్తున్నానని పేర్కొన్నారు. అమెరికాలో తయారీ ప్లాంట్లను నిర్మిస్తున్న కంపెనీలకు (నిర్మాణం మొదలుపెట్టినవి/ఇప్పటికే జరుగుతున్నవి) ఈ సుంకాలు వర్తించవని ట్రంప్ తెలిపారు. ఇప్పటికే అమెరికాలో ఫ్యాక్టరీలు నిర్మించిన కంపెనీలకు ఈ సుంకాలు వర్తిస్తాయా? లేదా అనే అంశంపై స్పష్టత లేదు.

మన కంపెనీలపై..

ట్రంప్ సుంకాల ప్రకటనతో నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ శుక్రవారం 2.5శాతం పతనమైంది. సన్ ఫార్మా షేరు ధర 4.87శాతం తగ్గి 52వారాల కనిష్ఠానికి (రూ. 1,548), గ్లాండ్ ఫార్మా షేరు 4.7% తగ్గి రూ. 1,880కి.. బయోకాన్ షేర్ 3.68% తగ్గి రూ.342.85కు చేరాయి. లారస్‌ల్యాబ్స్, ఇప్కా ల్యాబ్స్, దివీస్, జైడస్ లైఫ్, అల్కెమ్ ల్యాబ్స్, సిప్లా, అజంతా ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, టొరెంట్ ఫార్మా, అబ్బాట్ ఇండియా, గ్లెన్‌మార్క్ తదితర కంపెనీల షేర్లు 0.8%-3.2% పతనమయ్యాయి. ట్రంప్ విధించిన సుంకాలు బ్రాండెడ్, పేటెంటెడ్ ఔషధాలపైనే కాబట్టి జనరిక్ ఔషధాలకు మినహాయింపు ఉండటంతో ఈ సుంకాల ప్రభావం భారత కంపెనీలపై తక్షణమే పెద్దగా పడదని డాక్టర్‌రెడ్డీస్, సన్ ఫార్మా సహా దేశంలోని 23ప్రముఖ ఫార్మా కంపెనీల సమాహారమైన ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయెన్స్ (ఐపీఏ) సెక్రటరీ జనరల్ సుదర్శన్ జైన్ తెలిపారు. భారత ఫార్మా ఉత్పత్తుల అమ్మకాలను ప్రోత్సహించే ఫార్మాస్యూటికల్ ఎక్స్‌పోర్ట్స్‌ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మెక్సిల్) చైర్మన్ నమిత్ జోషీ ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. మన కంపెనీల ఎగుమతుల్లో ఎక్కువ సాధారణ జనరిక్ ఔషధాలే కాబట్టి.. పెద్దపెద్ద భారతీయ కంపెనీలన్నీ ఇప్పటికే అమెరికాలో కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి కాబట్టి సుంకాల తక్షణ ప్రభావం అంతగా ఉండదన్నారు. భారత్ వీలైనంత త్వరగా అమెరికాతో, ఈయూతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలని ఫౌండేషన్ ఫర్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ వ్యవస్థాపక సంచాలకుడు రాహుల్ అహ్లూవాలియా సూచిస్తున్నారు.

ఇదిలా ఉండగా.. భారతదేశ ఫార్మా ఉత్పత్తులకు అతిపెద్ద ఎగుమతి మార్కెట్.. అమెరికానే! ఫార్మెక్సిల్ లెక్కల ప్రకారం.. 2024-25ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు వివిధ దేశాలకు ఎగుమతి కాగా.. అందులో అత్యధికంగా 31శాతం ఉత్పత్తులు అమెరికాకే వెళ్లాయి. ఆ ఉత్పత్తుల విలువ 8.7బిలియన్ డాలర్లు (దాదాపు రూ.77,138కోట్లు). ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరునెలల్లో 3.7బిలియన్ డాలర్ల (దాదాపు రూ.32,505 కోట్లు) విలువైన ఫార్మా ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతయ్యాయి. అమెరికాలో వాడే జనరిక్ మందుల్లో 45%, బయోసిమిలర్ డ్రగ్స్‌లో (జనరిక్ అంటే అసలు మందుకు పూర్తిస్థాయి నకళ్లు. బయోసిమిలర్ అంటే.. అసలు మందుతో దాదాపు సమానమైన మిశ్రమాలుండే ఔషధాలు)15% ఔషధాలు భారత్ నుంచే సరఫరా అవుతాయి. డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, జైడస్ లైఫ్‌సైన్సెస్, సన్ ఫార్మా, గ్లాండ్ ఫార్మా వంటి కంపెనీల మొత్తం ఆదాయంలో 30-50శాతం ఆదాయాన్ని అమెరికా నుంచే ఆర్జిస్తాయి. అమెరికా నుంచి వచ్చే ఆదాయంలో అధికభాగం ఆయా కంపెనీలకు.. జనరిక్ ఔషధాలతోనే వస్తుంది. భారత్ నుంచి ఎగుమతయ్యే 8.7 బిలియన్ డాలర్ల ఉత్పత్తుల్లో బ్రాండెడ్ ఔషధాల విలువ 10%లోపు ఉంటుందని అంచనా. ఈమేరకు సుంకాల ప్రభావం భారత ఫార్మాపై ఉంటుందని పరిశ్రమ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

అమెరికాకే నష్టం

తాజా సుంకాల పెంపు అమెరికా ఆర్థిక వ్యవస్థపై మరో దశ అనిశ్చితికి కారణమవుతుందని.. ఆ దేశ స్టాక్‌మార్కెట్లు బలంగానే ఉన్నా, సుంకాల భారాన్ని ప్రజలపై వేయడం వల్ల ధరలు, ద్రవ్యోల్బణం పెరిగి, ఉద్యోగాలు తగ్గుతాయని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. సుంకాల వల్ల ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం లేదని ట్రంప్ చెబుతున్నప్పటికీ..గణాంకాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో 2.3శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం సెప్టెంబరుకు 2.9శాతానికి చేరడమే ఇందుకు నిదర్శనమని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదొక్కటే కాదు.. సుంకాల దెబ్బకు ముడిపదార్థాల ధరలు పెరిగి ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోతున్నాయి. దీంతో కంపెనీలు పెద్ద ఎత్తున ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి. అమెరికా బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ ప్రకారం.. ఏప్రిల్ నుంచి ఇప్పటిదాకా ఉత్పత్తి రంగంలో 42వేల ఉద్యోగాలు, నిర్మాణ రంగంలో 8 వేల ఉద్యోగాలు పోయాయి.

వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం కుదిరేలా చర్చలు

- భారత్, అమెరికా నిర్ణయం
- కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: పరస్పర ప్రయోజనకర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని వీలైనంత త్వరగా కుదుర్చుకునేందుకు చర్చలు కొనసాగించాలని భారత్, అమెరికా నిర్ణయించినట్టు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వాణిజ్య చర్చల నిమిత్తం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలో న్యూయార్క్‌కు వెళ్లిన భారత ప్రతినిధుల బృందం మూడు రోజుల చర్చల అనంతరం బుధవారం భారత్‌కు తిరిగి వచ్చింది. ఈ నేపథ్యంలో వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటన చేసింది. వాణిజ్య ఒప్పందంపై ఇరుపక్షాలు నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించినట్టు పేర్కొంది. ఒప్పందంలోని వివిధ అంశాలపై ఇరుపక్షాలు అభిప్రాయాలను వ్యక్తం చేశాయని, పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా కుదుర్చుకునేందుకు చర్చలను కొనసాగించాలని నిర్ణయించినట్టు తెలిపింది. కాగా తదుపరి చర్చలకు సంబంధించిన తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. భారత్‌పై తొలుత 25శాతం సుంకం విధించిన అమెరికా.. రష్యా నుంచి ముడిచమురును కొనుగోలు చేస్తున్నందుకు అదనంగా మరో 25శాతం సుంకాన్ని విధించడంతో మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. కాగా భారత్ 25శాతం అదనపు సుంకాన్ని తొలగించాలని కోరినట్టు ఓ అధికారి తెలిపారు. బ్రాండెడ్ ఫార్మాసూటికల్ డ్రగ్స్‌పై 100శాతం దిగుమతి సుంకం విధించాలన్న డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం వల్ల భారత్ ఎగుమతులపై ప్రభావం ఉంటుందన్నారు.

ఓపీటీ విద్యార్థులపై ట్రంప్ సర్కారు కన్ను

- విద్యార్థుల నివాసాలు, హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీలు
- వారి ఐ-983 ఫామ్‌లు, ఇతర పత్రాల పరిశీలన
- స్టెమ్ ఓపీటీలో దాదాపు లక్ష మంది భారతీయ విద్యార్థులు!

వాషింగ్టన్, సెప్టెంబరు 26: ఇన్నాళ్లుగా అమెరికాలో అక్రమంగా నివాసం ఉంటున్న వలసదారులపైనే దృష్టి పెట్టిన ట్రంప్ సర్కారు.. తాజాగా ఆ దేశంలో ఓపీటీ (ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్) ప్రోగ్రాంలో ఉన్న విద్యార్థులపై నిఘా పెంచింది! ముఖ్యంగా.. రెండేళ్ల స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మేథమెటిక్స్) ఓటీపీ ఎక్స్‌టెన్షన్‌లో ఉన్న విద్యార్థుల ఇళ్లు, హాస్టళ్లలో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నడుచుకుంటున్నారా లేదా అని ఆరా తీస్తున్నారు. ఇలాంటి ఆకస్మిక తనిఖీలు చట్టబద్ధం, సహజమేగానీ.. ఇప్పుడు వాటిని విస్తృతంగా, పెద్ద ఎత్తున చేపడుతుండడమే చర్చనీయాంశంగా మారింది. 2023-24 నాటి ఓపెన్‌డోర్స్ రిపోర్ట్ ప్రకారం.. 3.3 లక్షల మంది భారతీయ విద్యార్థులు అమెరికాలో చదువుకుంటున్నారు. 97,556 మంది ఓపీటీ ప్రోగ్రామ్‌లో ఉన్నారు. వారిలో అత్యధికులు స్టెమ్ ఓపీటీలో ఉన్నారు. సాధారణ ఓపీటీ 12 నెలలు మాత్రమే ఉంటుంది. అదే స్టెమ్ విద్యార్థులైతే.. అదనంగా మరో 2 సంవత్సరాల ఓపీటీ పొందగలరు. అంటే.. మొత్తం మూడేళ్ల పని అనుభవం వారికి లభిస్తుంది. అలా స్టెమ్ ఓపీటీపై ఉన్నవారంతా అధికారుల నిఘానేత్రం పరిధిలో ఉన్నట్టే. వారి 'ఫామ్-ఐ983ని తనిఖీ చేసే అధికారం.. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్ సీఐఎస్)లోని 'ఫ్రాడ్ డిటెక్షన్ అండ్ నేషనల్ సెక్యూరిటీ (ఎఫ్‌డీఎన్ఎస్)' విభాగం అధికారులకు ఉంటుంది. స్టెమ్ ఓపీటీలో ఉన్నవారు సంబంధిత రంగంలోనే శిక్షణ పొందుతున్నారా లేదా? వారి ఎఫ్-1 వీసా హోదా అమల్లో ఉందా లేదా? తదితర అంశాలను అధికారులు పరిశీలిస్తారు. ఈ క్రమంలోనే అధికారులు తాను ఉన్న చోటుకు అకస్మాత్తుగా వచ్చి.. తన పత్రాలు పరిశీలించారని, మరిన్ని ధ్రువపత్రాలు చూపించాల్సిందిగా కోరారని ఇటీవలే స్టెమ్ ఓపీటీకి అనుమతి పొందిన ఒక విద్యార్థి తెలిపాడు. పలు వర్సిటీల హాస్టళ్లలో కూడా అధికారులు తనిఖీలు చేస్తున్నట్టు మరో విద్యార్థి వివరించాడు. ట్రంప్ సర్కారు ఇకపై ఈ తనిఖీలను మరింత విస్తృతం చేస్తుందని ఫ్లోరిడాకు చెందిన ఇమ్మిగ్రేషన్ అటార్నీ అశ్విన్ శర్మ అభిప్రాయపడ్డారు. కాబట్టి విద్యార్థులంతా తమ పత్రాలను ఎప్పటికప్పుడు అప్-టు-డేట్‌గా ఉంచుకోవాలని.. అధికారులు వచ్చినప్పుడు ఆందోళనకు గురి కావొద్దని, ప్రశాంతంగా ఉండాలని, వారు అడిగిన ప్రశ్నలకు నిజాయతీగా జవాబులు చెప్పాలని సూచించారు.

సోనమ్ వాంగ్‌చుక్ అరెస్ట్

- ఎన్ఎస్ఏ చట్టం కింద అదుపులోకి
- జోధ్‌పూర్ జైలుకు తరలింపు

లద్దాఖ్/న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. లద్దాఖ్‌లో హింసకు ఆయనే కారణమని, యువతను రెచ్చగొట్టే ప్రకటనలు చేశారని కేంద్ర హోం శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదే కారణంతో తనను అరెస్టు చేస్తే సంతోషమని వాంగ్‌చుక్ గురువారం ప్రకటించారు. ఈ క్రమంలో మర్నాడే అంటే శుక్రవారమే పోలీసులు ఆయన్ను అరెస్టు చేయడం గమనార్హం. డీజీపీ ఎస్డీ సింగ్ ఆధ్వర్యంలోని పోలీసుల బృందం వాంగ్‌చుక్‌ను అదుపులోకి తీసుకుంది. కఠినమైన జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద ఆయన్ను అరెస్టు చేసినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ చట్టం కింద అరెస్టు చేస్తే బెయిలు రావడం కష్టం. అరెస్టు అనంతరం ఆయనను రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జైలుకు తరలించారు. వాంగ్‌చుక్ అరెస్టును జమ్మూకశ్మీరు సీఎం ఒమర్ అబ్దుల్లా ఖండించారు. వాంగ్‌చుక్ అరెస్టు అన్యాయమని కాంగ్రెస్ పేర్కొంది. ఆయన్ను అరెస్టు చేసి తప్పు చేశారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి గులాం అహ్మద్ మీర్ అన్నారు. వాంగ్‌చుక్ అరెస్టును ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా ఆప్ అధినేత కేజ్రీవాల్ అభివర్ణించారు. దేశంలో నియంత పాలన కొనసాగుతోందని ఆరోపించారు.

చెక్కుల క్లియరెన్స్ చిటికెలో..!

- సుదీర్ఘ నిరీక్షణకు ఆర్బీఐ చెక్
- బ్యాంకులో చెక్కు వేసిన రోజే క్లియర్

ఖాతాలోకి సొమ్ములు.. వచ్చే నెల 4 నుంచి అమలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: వివిధ అవసరాల నిమిత్తం బ్యాంకుల్లో వేసే చెక్కులు పరిష్కారం అయి.. నగదు ఖాతాల్లోకి చేరేందుకు రోజుల తరబడి నిరీక్షిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం చెక్కులు పరిష్కారం అయి, నగదు ఖాతాలో పడేందుకు రెండు నుంచి ఒక్కొక్కసారి నాలుగు రోజుల సమయం పడుతోంది. అయితే, వచ్చే నెల నుంచి ఈ నిరీక్షణ తప్పనుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) తీసుకువచ్చిన కొత్త నిబంధన ఖాతాదారులకు కేవలం కొన్ని గంటల్లోనే సొమ్ము చేతికి అందేలా చేయనుంది. దీని ప్రకారం ఏదైనా బ్యాంకులో చెక్కు వేసిన రోజే దానిని పరిష్కరించనున్నారు. అంతేకాదు.. చెక్కు పరిష్కారమైన గంటల వ్యవధిలోనే నిర్దేశిత బ్యాంకు ఖాతాలోకి సొమ్ము జమకానుంది. చెక్కుల పరిష్కారంలో మైలురాయి వంటి ఈ నిబంధన అక్టోబరు 4వ తేదీ నుంచి అమలులోకి రానుంది.

హమాస్‌ను అంతం చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఇజ్రాయెల్ మాత్రం ఎలాంటి ఒత్తిళ్లకు లొంగదన్న గ్యారెంటీ ఇస్తున్నట్టు తెలిపారు. పాలస్తీనా దేశాన్ని గుర్తించడమంటే యూదులు, అమాయకులకు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్టేనని వ్యాఖ్యానించారు. దీనికి వ్యతిరేకంగా కొందరు కేకలు వేయగా, మరో మూల కొందరు చప్పట్లు కొట్టడం కనిపించింది. "హంతకులు, రేపిస్టులు, పిల్లలను తగులబెట్టిన వారిని ఏమనకపోగా వారికి ఇజ్రాయెల్ గుండెకాయను ప్రత్యేక దేశంగా ఇస్తామని చెబుతున్న నాయకుల వైఖరిని ఖండిస్తున్నాన"ని నెతన్యాహు ప్రకటించారు. తమ ఆధీనంలోని వెస్ట్‌బ్యాంక్, తూర్పు జరూసలేం, గాజా స్ట్రిప్‌లను ప్రత్యేక దేశంగా గుర్తించాలంటూ పాలస్తీనియన్లు చేస్తున్న డిమాండును తిరస్కరించారు. నెతన్యాహూ మాట్లాడుతున్నప్పుడు చాలా మంది కేకలు వేసి గొడవ చేశారు. నెతన్యాహూ 'శాపం' అని రాసి ఉన్న తమ దేశం మ్యాప్‌ను చూపించారు. కాగా, ఐరాసలో నెతన్యాహూ చేసిన ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడం కోసం ఇజ్రాయెల్ సైన్యం గాజా వాసుల సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొంది. అందరూ దాన్నే వీక్షించేలా ఒత్తిడి తీసుకొచ్చింది. ఈ విషయాన్ని నెతన్యాహూ తన ప్రసంగంలో ప్రస్తావించారు కూడా. హమాస్ వద్ద ఇంకా బందీలుగా ఉన్న 20 మంది పేర్లను చదివారు. ఇంతవరకు వారితో మాట్లాడలేకపోవడంతో ఐరాస వేదికను ఉపయోగించుకొని సంభాషిస్తున్నట్టు తెలిపారు. అజ్ఞాత ప్రదేశంలో ఉన్న ఆ బందీలకు ప్రసంగం వినపడేలా గాజాలో క్రేన్లు, లారీలకు లౌడ్ స్పీకర్లు బిగించి తిప్పారు.

లోకం తీరు



ఉక్రెయిన్‌పై మాస్కో వ్యూహాన్ని మోదీ ఆరా తీశారు!

- నాటో చీఫ్ మార్క్ రుట్టె కీలక వ్యాఖ్యలు
- నిరాధారం.. అవాస్తవం: విదేశాంగ శాఖ

వాషింగ్టన్/న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి.. ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థ (నాటో) చీఫ్ మార్క్ రుట్టె కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలతో భారత్ తీవ్ర ప్రభావానికి గురవుతోందని, ఆ ప్రభావం రష్యాపైనా పరోక్షంగా పడుతోందని తెలిపారు. ఈ క్రమంలో ఉక్రెయిన్‌పై రష్యా అనుసరిస్తున్న వ్యూహం ఏంటనే విషయాన్ని భారత ప్రధాని పదే పదే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఆరా తీస్తున్నారని వ్యాఖ్యానించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి 80వ సర్వప్రతినిధుల సభకు హాజరైన రుట్టె సీఎన్ఎన్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత ప్రభుత్వం.. రష్యా సర్కారుతో టచ్‌లో ఉంది. ఉక్రెయిన్‌పై రష్యా అనుసరిస్తున్న వ్యూహాన్ని.. ప్రధాని మోదీ పదేపదే కోరినట్టు తెలిసింది." అని అన్నారు. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న సుంకాలు.. రష్యాపైనా పెద్ద ప్రభావమే చూపిస్తున్నాయని తెలిపారు. "పుతిన్‌కు ఫోన్ చేసిన మోదీ.. ఉక్రెయిన్‌పై వ్యూహాన్ని వివరించాలని కోరారు. దీనికి కారణం.. భారత్‌పై సుంకాల ప్రభావం తీవ్రంగా ఉండడమే." అని రుట్టె వ్యాఖ్యానించారు. కాగా ప్రధాని మోదీ.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేసి.. ఉక్రెయిన్‌పై అనుసరిస్తున్న వ్యూహాన్ని అడిగారంటూ నాటో చీఫ్ మార్క్ రుట్టె చేసిన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యాఖ్యలను తిప్పికొడుతున్నట్టు భారత విదేశాంగ శాఖ తెలిపింది. రుట్టె చేసిన వ్యాఖ్యలు అవాస్తవం, నిరాధారమని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలు చేసే ముందు ఆలోచించుకోవాలని, బాధ్యతగా వ్యవహరించాలని నాటో చీఫ్‌ను కోరింది. ఎప్పుడూ జరగని సంభాషణ గురించి ఊహాజనిత వ్యాఖ్యలు చేశారని పేర్కొంది.

సొమ్ము చెల్లిస్తే చెక్ బౌన్స్ నుంచి విముక్తి!

- చెక్‌బౌన్స్ కేసుల్లో సుప్రీంకోర్టు

తాజా మార్గదర్శకాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: చెక్ బౌన్స్ కేసులో నిందితులు తమ వాంగ్మూలం నమోదుకు ముందే చెక్‌లోని మొత్తాన్ని చెల్లిస్తే ఎటువంటి జరిమానా విధించకుండా ట్రయల్‌కోర్టు న్యాయాధికారి ఆ కేసు కొట్టేయవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ నిందితుడు తన వాంగ్మూలం నమోదు తర్వాత (విచారణ కోర్టు తీర్పునకు ముందే) చెక్‌లోని మొత్తాన్ని చెల్లిస్తే.. న్యాయాధికారి, చెక్‌లో పేర్కొన్న మొత్తం మీద 5 శాతాన్ని న్యాయసేవల ప్రాధికార సంస్థకు లేదా సంబంధిత సంస్థకు చెల్లించాలని ఆదేశిస్తూ కేసును ముగించవచ్చని తెలిపింది. చెక్ బౌన్స్ కేసు సెషన్స్ కోర్టు లేదా హైకోర్టు వరకు వస్తే.. న్యాయమూర్తి చెక్‌లోని మొత్తం మీద అదనంగా 7.5% చెల్లింపునకు ఆదేశించవచ్చని, సుప్రీంకోర్టుకు ఆ కేసు వస్తే అదనంగా 10% చెల్లింపునకు ఆదేశించి కేసును కొట్టేయవచ్చని తెలిపింది. దేశంలోని ప్రధాన నగరాల జిల్లా కోర్టుల్లో చెక్ బౌన్స్ కేసులు భారీగా పేరుకుపోతున్న నేపథ్యంలో, వాటి పరిష్కారానికి సుప్రీంకోర్టు శుక్రవారం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రస్తుతం చెక్‌బౌన్స్ కేసులను నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ (ఎన్ఐ) యాక్ట్‌లోని 15ఏళ్ల నాటి నిబంధనలకు అనుగుణంగా విచారిస్తున్నారు. వీటిలో సవరణలు చేస్తూ జస్టిస్ మన్మోహన్, జస్టిస్ ఎన్వీ అంజారియాల సుప్రీంకోర్టు ధర్మాసనం తాజా మార్గదర్శకాలను వెలువరించింది. చెక్‌బౌన్స్ కేసులు భారీగా పేరుకుపోతుండటంపై ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఎన్ఐ చట్టంలోని సెక్షన్ 138 కింద నమోదైన (చెక్‌బౌన్స్) కేసుల్లో నిందితుడికి సమన్లు జారీ చేసే ప్రక్రియ కూడా కేసులు పెండింగులో ఉండటానికి ఓ ప్రధాన కారణమవుతోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనికి పరిష్కారంగా దస్తీ సమన్లను కూడా ఇక మీదట అనుమతించాలని ఆదేశాలు జారీ చేసింది.

భారత వైరి దేశాలతో ట్రంప్ వరుస భేటీలు!

తొలుత తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌తో సమావేశం.. పౌర అణు భాగసామ్య ఒప్పందంపై సంతకాలు

- తర్వాత పాక్ ప్రధాని

ఆర్మీ చీఫ్‌తో సమావేశం


తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌తో ట్రంప్ భేటీ

న్యూయార్క్/ఇస్లామాబాద్, సెప్టెంబరు 26: భారత వైరి దేశాలు తుర్కియే, పాకిస్థాన్‌లతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వరుస భేటీలు నిర్వహించారు. అమెరికా కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం శ్వేతసౌధంలో ఈ సమావేశాలు జరిగాయి. మొదట తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌తో ట్రంప్ సమావేశమయ్యారు. యూఎస్ఏ, తుర్కియే మధ్య పౌర అణు సహకారం, తుర్కియే ఎఫ్-35 యుద్ధ విమానాల విక్రయం అంశంపై చర్చించారు. యుద్ధ విమానాల కొనుగోలుపై స్పష్టత రాకపోయినా పౌర అణు సహకారంపై మాత్రం ఒప్పందానికి వచ్చారు. ఈ మేరకు ట్రంప్, ఎర్డోగాన్‌ల సమక్షంలో 'వ్యూహాత్మక పౌర అణు సహకారం' ఒప్పందంపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, తుర్కియే మంత్రి బేరాక్తర్ సంతకాలు చేశారు. నిజానికి నాటో సభ్యదేశమైన తుర్కియేకు అత్యాధునిక ఎఫ్-35 ఫైటర్లను సరఫరా చేయడానికి గతంలో అమెరికా ముందుకొచ్చింది. కానీ తుర్కియే 2019లో రష్యా నుంచి ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థను కొనుగోలు చేయడంతో ఎఫ్-35 ఫైటర్లు ఇవ్వలేదు. రష్యా క్షిపణి రక్షణ వ్యవస్థను వదులుకుంటే ఎఫ్-35 ఫైటర్లను ఇవ్వడానికి సిద్ధమని ఇటీవల ఆఫర్ చేసింది. దీనిపైనే ట్రంప్, ఎర్డోగాన్ తాజాగా చర్చలు జరిపారు. ఫైటర్ల విక్రయం, ఆంక్షల ఎత్తివేతపై ట్రంప్ సానుకూల సంకేతాలు ఇచ్చినట్టు భేటీ అనంతరం ఎర్డోగాన్ పేర్కొన్నారు.

పాక్ ప్రధాని, ఆర్మీ చీఫ్‌తో సుదీర్ఘ భేటీ..

పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లతోనూ శ్వేతసౌధంలో ట్రంప్‌తో భేటీ అయ్యారు. చాలావరకు ట్రంప్ భేటీలకు మీడియాను అనుమతిస్తారు. కానీ ఈ భేటీకి మీడియాను అనుమతించకుండా సుమారు 80 నిమిషాల పాటు చర్చించారు. ఇందులో వారితోపాటు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా పాల్గొన్నారు. ప్రాంతీయ భద్రత, ఉగ్రవాద వ్యతిరేక చర్యలపై సహకారం తదితర అంశాలపై వారు చర్చించినట్టు అమెరికా అధికార వర్గాలు పేర్కొన్నాయి. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శ్వేతసౌధంలో అడుగుపెట్టడం ఇదే మొదటిసారి. అంతకుముందు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్) ఆసిమ్ గొప్ప వ్యక్తులని ట్రంప్ అభివర్ణించారు.

కశ్మీర్‌పై తుర్కియే వ్యాఖ్యలు.. భారత్ అభ్యంతరం

పాకిస్థాన్‌కు ఆప్తమిత్ర దేశమైన తుర్కియే మరోసారి కశ్మీర్ అంశంలో కల్పించుకుంది. న్యూయార్క్‌లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సాధారణ సభ సమావేశంలో తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ ప్రసంగిస్తూ.. కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. "భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ హర్షణీయం. ఇరు దేశాల మధ్య ఉన్న కశ్మీర్ వంటి కీలక వివాదాన్ని ఐక్యరాజ్యసమితి తీర్మానాల ఆధారంగా, చర్చలతో పరిష్కరించుకోవాలి" అని పేర్కొన్నారు. దీనిపై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మండిపడ్డారు. "ఎర్డోగాన్ వ్యాఖ్యలు అభ్యంతరకరం. భారత సార్వభౌమత్వం, సమగ్రత అంశాల్లో ఎలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని ఒప్పుకొనే ప్రసక్తే లేదు. కశ్మీర్ విషయంలో మా వైఖరి చాలా స్పష్టంగా ఉంది. భారత్, పాక్ ద్వైపాక్షిక అంశాల్లో మరో దేశం జోక్యం ఏ మాత్రం అవసరం లేదు" అని పేర్కొన్నారు.

కోటుకు యుద్ధ విమానం పిన్ పెట్టుకుని..

శ్వేతసౌధంలో తుర్కియే, పాక్ నేతలతో చర్చల సమయంలో ట్రంప్ తన కోటుకు యుద్ధ విమానం చిత్రమున్న పిన్‌ను పెట్టుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఆ రెండూ భారత్‌కు వైరి దేశాలు కావడంతో.. ట్రంప్ పరోక్షంగా ఏవో సంకేతాలు ఇస్తున్నారనే ప్రచారం జరిగింది.అయితే తుర్కియేకి ఎఫ్-35 విమానాలు విక్రయించే అంశంపై చర్చ నేపథ్యంలోనే ట్రంప్ అలా పిన్ పెట్టుకున్నారని శ్వేతసౌధం అధికారవర్గాలు పేర్కొన్నాయి. కానీ తర్వాత మీడియా సమావేశంలోనూ, పాక్ ప్రధాని, ఆర్మీ చీఫ్‌లతో భేటీ సమయంలోనూ ట్రంప్ ఆ యుద్ధ విమానం పిన్‌ను పెట్టుకునే ఉండటం గమనార్హం.

రష్యా చమురు ఎగుమతుల నిలిపివేత!

- చమురుశుద్ధి కేంద్రాలపై

ఉక్రెయిన్ దాడులతో రష్యాలో ఇంధన కొరత

మాస్కో/న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: చమురు ఎగుమతులపై రష్యా నిషేధం విధించింది. చమురుశుద్ధి కేంద్రాలపై ఉక్రెయిన్ వరస దాడులతో ఈ నిర్ణయం తీసుకుంది. రష్యా ఇంధన సరఫరా వ్యవస్థలపై ఉక్రెయిన్ డ్రోన్లతో విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో చమురు కొరత ఏర్పడింది. ఉక్రెయిన్ దాడుల కారణంగా రష్యాలో కొన్ని రోజుల్లో అయితే దాదాపు ఐదో వంతు చమురు శుద్ధి సామర్థ్యం పడిపోతోంది. ఈ నేపథ్యంలో అన్ని రకాల ఇంధన ఎగుమతులను నిలిపివేయాలని రష్యా నిర్ణయించింది. ఈ నిషేధం ఈ ఏడాది చివరి వరకు అమల్లో ఉండనుందని రష్యా ఉప ప్రధాని అలెగ్జాండర్ నోవాక్ తెలిపారు. చమురు ఉత్పత్తుల్లో కొద్దిపాటి కొరత కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అయితే, ఈ కొరతను తమ వద్ద ఉన్న చమురు నిల్వలు భర్తీ చేస్తాయని పేర్కొన్నారు. రష్యా నుంచి ఎగుమతి అయ్యే పెట్రోలుపై మార్చిలో కొంత మేరకు నిషేధం విధించగా.. దాన్ని జూలైలో మళ్లీ పొడిగించారు. తాజాగా ఆ నిషేధాన్ని మరోసారి పొడిగిస్తున్నట్లు అలెగ్జాండర్ ప్రకటించారు. డీజిల్ ఎగుమతులను కూడా కొంత మేరకు నిషేధించినట్లు వెల్లడించారు. కాగా, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాల కారణంగానే కొన్ని చమురుశుద్ధి కర్మాగారాలను మూసివేయాల్సి వచ్చిందని రష్యా అధికారులు పేర్కొనడం గమనార్హం.

ఇరాన్, వెనెజువెలా నుంచి చమురు దిగుమతికి అనుమతి ఇవ్వండి: భారత్

రష్యా నుంచి ముడి చమురు దిగుమతి చేసుకుంటున్నారన్న కారణంతో భారత్‌పై అమెరికా 25% ప్రతీకార సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరాన్, వెనెజువెలాల నుంచి చమురు దిగుమతి చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని భారత్ అమెరికాను కోరినట్లు సమాచారం. ఉక్రెయిన్‌తో పోరు వల్ల తనపై అంతర్జాతీయ ఆంక్షలు విధించడంతో రష్యా చమురు ధరలను భారీగా తగ్గించింది. దీంతో భారత్ పెద్దఎత్తున రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటోంది. చౌకగా వస్తున్న చమురుతో భారీగా లబ్ధి పొందుతోంది. కాగా, ఇరాన్, వెనెజువెలాలోని సరఫరాదారులు కూడా తక్కువ ధరకే చమురు ఆఫర్ చేస్తున్నారు. ఈ క్రమంలో అమెరికా పర్యటనలో ఉన్న భారత అధికారులు చమురు దిగుమతుల విషయంలో తమ వైఖరిని ట్రంప్ సర్కారుకు స్పష్టంచేసినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదిక పేర్కొంది.

ముగిసిన మిగ్ శకం

- మిగ్-21 ఫైటర్‌జెట్

సేవలకు వీడ్కోలు



చండీగఢ్, సెప్టెంబరు 26: భారత వాయుసేన (ఐఏఎఫ్)లో ఓ సువర్ణాధ్యాయానికి తెరపడింది. ఆరు దశాబ్దాలకుపైగా భారత గగనతల రక్షణ భారాన్ని తన రెక్కలపై మోసిన మిగ్-21 శకం ముగిసింది. ఎన్నో యుద్ధాలు, ఆపరేషన్లలో భారత విజయపతాకాన్ని రెపరెపలాడించిన రష్యా తయారీ మిగ్-21 యుద్ధ విమానాలు వాయుసేన నుంచి గౌరవంగా రిటైరయ్యాయి. చండీగఢ్ ఎయిర్ బేస్‌లో శుక్రవారం జరిగిన డీకమిషన్ కార్యక్రమంలో వాయుసేన చీఫ్ మార్షల్ ఏపీ సింగ్.. ఈ ఐకానిక్ యుద్ధ విమానాలకు ఘనంగా వీడ్కోలు పలికారు. 1963లో ఇదే ఎయిర్ బేస్ వేదికగా ఐఏఎఫ్‌లోకి అడుగుపెట్టిన మిగ్-21లు.. ఇప్పుడు ఇక్కడే తన సేవలు ముగించడం విశేషం. ఐఏఎఫ్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానంలో చివరిసారిగా ప్రయాణించి వీడ్కోలు పలికారు. ఆయనతోపాటు 23వ స్క్వాడ్రన్ లీడర్ ప్రియాశర్మ కూడా ఉన్నారు. కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఐఏఎఫ్ మాజీ చీఫ్‌లు ఏవై టిప్నిస్, ఎస్పీ త్యాగి, భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తదితరులు పాల్గొన్నారు.



మిగ్‌తో అనుబంధం

- గుర్తు చేసుకున్న మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మిగ్ యుద్ధ విమానాలతో తనకున్న అనుబంధాన్ని రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి, కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం నెమరువేసుకున్నారు. భారత వాయుసేన (ఐఏఎఫ్)లో 62 ఏళ్ల సేవలందించిన మిగ్-21, మిగ్-23 విమానాలకు వీడ్కోలు పలికారు. దేశంలోనే తొలి సూపర్ సోనిక్ యుద్ధ విమానం 'మిగ్'ను నడిపిన అనుభవాన్ని మంత్రి ఉత్తమ్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఐఏఎఫ్‌లో ఫైటర్ స్క్వాడ్రన్ పైలట్‌గా ఉత్తమ్ కుమార్ రెడ్డి సేవలందించిన సంగతి తెలిసిందే. మిగ్-21, మిగ్-23లను ఫైటర్ స్క్వాడ్రన్‌గా నడిపిన ఉత్తమ్.. అసోంలోని తేజ్‌పూర్ ఎయిర్‌బేస్‌లో వాటితో దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

మైనర్ మరదలిపై లైంగిక దాడి కేసులో..
నిందితుడికి రెండు జీవిత ఖైదు శిక్షలు

నల్లగొండ క్రైం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మైనర్ మరదలిపై లైంగికదాడి చేసి ఆమె ఆత్మహత్యకు కారణమైన ఘటనలో నిందితుడికి రెండు యావజ్జీవ శిక్షలతో పాటు మరో మూడేళ్ల జైలు శిక్ష, రూ.65 వేల జరిమానా విధిస్తూ నల్లగొండ జిల్లా కోర్టు తీర్పునిచ్చింది. ఈ మేరకు నల్లగొండ రెండో అదనపు జిల్లా జడ్జి, ఎస్సీ, ఎస్టీ, అత్యాచారం, పోక్సో కేసుల ఫాస్ట్‌ట్రాక్ కోర్టు న్యాయమూర్తి ఎన్.రోజారమణి శుక్రవారం తీర్పు ప్రకటించారు. డ్రైవర్‌గా పనిచేస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన కట్టెల సైదులు 2019, జూన్ 12న నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని తన అత్తవారింట్లో భార్య చెల్లెలు (బాలిక)పై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించాడు. దీంతో అవమానం తట్టుకోలేని బాలిక ఒంటికి నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై చిట్యాల పోలీసులు పోక్సో చట్టం- 2012 సెక్షన్-5తో పాటు ఐపీసీ సెక్షన్లు 376 (2)(ఐ), 306, 323, 504, 506 కింద కేసులు నమోదు చేశారు. సాక్ష్యాధారాలతో నేరాన్ని నిరూపించడంతో న్యాయస్థానం నిందితుడికి శిక్షలు విధించింది. వాటన్నింటిని ఏకకాలంలో అమలుచేయాలని సూచించింది.

రూ.603 కోట్ల ఫీజు బకాయిలు చెల్లిస్తాం

» ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం హామీ ఇచ్చినట్టుగా దసరాలోపు కొన్ని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేస్తామని ప్రైవేటు కళాశాలలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రైవేటు కళాశాల యాజమాన్యాల సంఘం ప్రతినిధులు శుక్రవారం మంత్రులను కలిసి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అయితే గత బకాయిల టోకెన్లను పరిశీలించిన తర్వాతే రూ.603 కోట్ల బకాయిలు విడుదల చేసేందుకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ మొత్తాన్ని సోమ లేదా మంగళవారాల్లో విడుదల చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు.

సింగరేణి కార్మికులకు..
దీపావళి బోనస్ రూ.1.03 లక్షలు

గోదావరిఖని/న్యూఢిల్లీ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్‌గా రూ.1.03 లక్షలు అందనున్నాయి. శుక్రవారం కోల్‌కతాలో కార్మిక సంఘాలు, కోల్ ఇండియా మధ్య జరిగిన చర్చల్లో ఈ నిర్ణయం తీసుకున్నారు. గత ఏడాది పీఎల్ఆర్ బోనస్ రూ.93,750 చెల్లించగా ఇప్పుడు రూ.9,250 పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని వివిధ బొగ్గు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఏటా దసరా ముందు పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్(పీఎల్ఆర్) అందజేస్తారు. సింగరేణిలో మాత్రం దీపావళి ముందు చెల్లిస్తారు. ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా ట్వీట్ చేశారు. కోల్ ఇండియా, సింగరేణి కార్మికులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

బీసీలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి

» 42 శాతం రిజర్వేషన్‌పై దగా: ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ గతంలో చేసిన తప్పిదాలకు బీసీ సమాజానికి క్షమాపణ చెప్పాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. 1978, 1990ల్లో జరిగిన పోరాటాల్లో కాంగ్రెస్ చేసిన తప్పుల వల్ల బీసీలు నష్టపోయారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే పరిగణిస్తోందని మండిపడ్డారు. 'తెలంగాణ రోల్ మోడల్' అంటూ బిహార్‌లో కూడా మోసపూరిత రాజకీయాలు చేయడం మానుకుని, రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నాయకులు ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడారు. చాకలి ఐలమ్మ పోరాటం వల్ల, బలహీన వర్గాలు, మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌పై కాంగ్రెస్ మాటలతో మభ్యపెడుతోందని విమర్శించారు. కాగా, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోను స్వాగతిస్తున్నామని బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ తెలిపారు. అయితే, ఈ జీవోతో మోసం చేసే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. జీవోలో లోపాల వల్ల ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే, వాటిని అధిగమించేందుకు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని కోరారు.

దుబాయ్‌లో బతుకమ్మ వేడుకలకు బీజేపీ బృందం

దుబాయ్‌లో శనివారం జరిగే బతుకమ్మ వేడుకలకు బీజేపీ బృందం హాజరుకానుంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, ఎంపీలు డీకే అరుణ, రఘునందన్‌రావు, ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ముఖ్య అధికార ప్రతినిధి సుభాష్, కోశాధికారి దేవకీ వాసుదేవరావు తదితరులు ఉత్సవాల్లో పాల్గొంటారు. ఇండియన్ పీపుల్స్ ఫోరం ఆధ్వర్యంలో స్ప్రింగ్ డేల్స్ స్కూల్, అల్‌ఖోజ్ 4 లో శనివారం సాయంత్రం 5 గంటలకు బతుకమ్మ ఉత్సవాలు జరుగుతాయని బీజేపీ వర్గాలు తెలిపాయి.

ఐదుగురు వైద్యులపై మెడికల్ కౌన్సిల్ వేటు

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వైద్య వృత్తిలో నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన ఐదుగురు వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) కొరడా ఝుళిపించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారన్న అభియోగాలతో వారి మెడికల్ ప్రాక్టీస్ రిజిస్ట్రేషన్లను శుక్రవారం తాత్కాలికంగా రద్దు చేసింది. ఈ ఐదుగురు డాక్టర్లు పది రోజుల్లోగా తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను కౌన్సిల్‌కు అప్పగించాలని ఆదేశించింది. ప్రజారోగ్యానికి హాని కలిగించేలా వ్యవహరించినందుకు ఆయా ఆస్పత్రుల రిజిస్ట్రేషన్లను సమీక్షించి, రద్దు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు కౌన్సిల్ సిఫారసు చేసింది. రిజిస్ట్రేషన్లు రద్దయిన వారిలో.. హైదరాబాద్ ఈసీఐఎల్‌లోని ఆక్సికేర్ ఆస్పత్రిలో పనిచేసే డాక్టర్ ఎ.చైతన్యరెడ్డి(రిజిస్ట్రేషన్ 54583), కొత్తపేటలోని ఓమ్ని ఆస్పత్రికి చెందిన డాక్టర్ ఎం.గౌతమ్‌రెడ్డి(42594), వనస్థలిపురంలోని ఎవ్యా హాస్పిటల్ డాక్టర్ కె.వి.మల్లికార్జునరావు(42599), జూబ్లీహిల్స్‌లోని లివ్ యంగ్ క్లీనిక్ డాక్టర్ కన్నయ్య తలపల్లి(59133), సంగారెడ్డిలోని పద్మావతి న్యూరో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కె.ఉమామహేశ్వర్(ఏపీఎంసీ/ఎఫ్ఎంఆర్/88902) ఉన్నారు.

ఎంబీబీఎస్ ప్రవేశాల రెండో దశ..
కౌన్సెలింగ్ గడువు 29 వరకు పొడిగింపు

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎంబీబీఎస్ సీట్ల భర్తీ రెండో దశ ప్రవేశాల కౌన్సెలింగ్ వెబ్ ఆప్షన్ల గడువును కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఈ నెల 29 వరకు పొడిగించింది. రెండో దశ వెబ్ ఆప్షన్ల గడువు ఈ నెల 27న మధ్యాహ్నం 2 గంటలలోపు ముగియాల్సి ఉంది. అయితే వరంగల్‌లోని ఫాదర్ కొలంబో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ 150 ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) అనుమతివ్వడంతో గడువును పొడిగించారు. ఈమేరకు అభ్యర్థులు వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకునేందుకు వచ్చే సోమవారం ఉదయం 11 గంటల వరకు అవకాశం కల్పిస్తున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ఇప్పటికే రెండో దశ వెబ్ ఆప్షన్లు ఇచ్చినవారు కావాలనుకుంటే మళ్లీ సవరించుకోవచ్చని, కొత్తగా ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

తెలంగాణ టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్‌కు
రూ.134.42 కోట్లు విడుదల

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఐటీ ప్రాజెక్టులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. తెలంగాణ టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్‌కు రూ.134.42 కోట్లు, తెలంగాణ మౌలిక సదుపాయాల కల్పన సంస్థకు రూ.25 కోట్లు విడుదల చేస్తూ ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్ శుక్రవారం జీవోలు జారీ చేశారు.

ఇద్దరు పిల్లలను చంపింది కన్నతల్లే!

9 నెలల క్రితం చిన్న కుమారుడిని సంపులో వేసి.. ఇప్పుడు పెద్ద కుమారుడి మెడకు తాడు బిగించి హత్య

» మహబూబాబాద్ జిల్లా నారాయణపురంలో చిన్నారుల హత్యా యత్నం, హత్యకేసుల్లో వీడిన మిస్టరీ





హత్యకు గురైన చిన్నారులు మనీష్, నిహాల్ (ఫైల్)
నిందితురాలు శిరీష

కేసముద్రం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు చిన్నదెబ్బ తగిలితేనే తల్లి ప్రాణం విలవిల్లాడుతుంది. అలాంటిది కన్న తల్లే కర్కశంగా పిల్లలను చంపేసింది. అదేమీ తెలియనట్టు నటించింది. కానీ చివరికి విషయం బయటపడి కటకటాల పాలైంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురంలో గురువారం జరిగిన మనీశ్‌కుమార్ (5) హత్య మిస్టరీ వీడింది. ఈ బాలుడినే కాదు తొమ్మిది నెలల క్రితం తన మరో కుమారుడిని కూడా కన్నతల్లి శిరీషనే హత్య చేసినట్టు బయటపడింది. శుక్రవారం మహబూబాబాద్ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంఖానిపేటకు చెందిన శిరీష, నారాయణపురానికి చెందిన పందుల ఉపేందర్ ఏడేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ముగ్గురు కుమారులు మనీశ్ కుమార్ (5), మోక్షిత్, నిహాల్ (చనిపోయేనాటికి-ఏడాదిన్నర) ఉన్నారు. ఉపేందర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. కొంత కాలం నుంచి వారి దాంపత్యంలో పొరపొచ్చాలు వచ్చాయి. ఉపేందర్‌కు వివాహేతర సంబంధాలు ఉన్నాయని, తనను పట్టించుకోవడం లేదని, పిల్లలను తన వద్దకు రానీయకుండా అత్తామామల వద్దే ఉంచుతున్నాడని శిరీష భావించింది. ఆ ఆందోళనతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. తాను చనిపోతే పిల్లలు ఆగమైపోతారని, ముందుగా వారిని చంపాలని అనుకుంది. ఈ ఏడాది జనవరి మొదటి వారంలో చిన్న కుమారుడు నిహాల్‌ను ఇంటి ఆవరణలోని నీటి సంపులో పడేసి బయటికి వెళ్లింది. కానీ నానమ్మ మంగమ్మ గమనించి బయటికి తీసింది. కానీ శిరీష అదే నెల 15న నిహాల్‌ను మరోసారి నీటి సంపులో పడేయగా ప్రాణాలు కోల్పోయాడు. అది ప్రమాదవశాత్తు జరిగిందని అంతా భావించారు. ఇక జూలై 30న రాత్రి పెద్ద కుమారుడు మనీశ్‌కుమార్ మెడపై కత్తితో దాడి చేసింది. ఏమీ తెలియనట్టుగా ఉండిపోయింది. కానీ మనీశ్ ప్రాణాలతో బయటపడ్డాడు. మళ్లీ ఈ నెల 24న (బుధవారం) రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో మనీశ్ మెడకు నైలాన్ తాడు బిగించి చంపేసి.. ఏమీ తెలియనట్టు ఉండిపోయింది. అయితే పోలీసులు అనుమానంతో శిరీషను విచారించగా.. ఇద్దరు పిల్లలను తానే హతమార్చినట్టు అంగీకరించింది. దీనితో పోలీసులు గ్రామంలో తొమ్మిది నెలల క్రితం పూడ్చి పెట్టిన నిహాల్ మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. పిల్లల నానమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి శిరీషను అరెస్ట్ చేశారు. కాగా, పిల్లల విషయంలో శిరీష ఏమాత్రం అనుమానం రాకుండా వ్యవహరించిందని, ఏమీ తెలియనట్టు నటించిందని తండ్రి ఉపేందర్ వాపోయారు. ఏ మాత్రం అనుమానం వచ్చినా పిల్లలను కాపాడుకునేవాడినంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు.

ఎలుగుబంటి దాడిలో
దంపతుల మృతి

సిర్పూర్(టి), సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎలుగుబంటి దాడి చేయడంతో పశువుల కాపర్లయిన దంపతులు మృతి చెందిన ఘటన కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరిగింది. సిర్పూర్ (టి) మండలం, అచ్చెల్లి గ్రామానికి చెందిన దూలం శేఖర్ (45), దూలం సుశీల (38) దంపతులు పశువులను మేపడానికి గురువారం పెద్దబండ అటవీ ప్రాంతానికి వెళ్లారు. సాయంత్రానికి పశువులు ఇంటికి చేరుకున్నా తమ తల్లిదండ్రులు రాకపోవడంతో ఆందోళనకు గురైన వారి పిల్లలు ఈ విషయాన్ని తమ బంధువులకు చెప్పారు. వారు శేఖర్‌కు పలుమార్లు ఫోను చేసినా ఎత్తకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. సీఐ సంతోష్, ఎస్సై సురేశ్ ఆధ్వర్యంలో అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టిన పోలీసులు రాత్రి 12 గంటల సమయంలో సెల్‌ఫోన్ సిగ్నళ్ల ఆధారంగా ఘటనా స్థలానికి చేరుకుని అక్కడ పడి ఉన్న మృతదేహాలను గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాలను సిర్పూర్(టి) ఆసుపత్రి మార్చురీకి తరలించారు. శుక్రవారం ఉదయం కాగజ్‌నగర్ డీఎస్పీ వహిదోద్దీన్, డీఎఫ్‌వో సుశాంత్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించి ఎలుగుబంటి దాడి చేసినట్లుగా ధ్రువీకరించారు. విషయాన్ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు అటవీశాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్సీ దండె విఠల్ ప్రభుత్వపరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. మృతుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు రూ.20 లక్షల పరిహారం అందజేస్తామని ఎఫ్‌డీవో సుశాంత్ భరోసా ఇచ్చారు.

అరబిందో పరిశ్రమను కాలబెడతా

పీసీబీకి ఒక్క రోజే గడువు... కాలుష్య సమస్యపై చర్యలు తీసుకోవాలి

» జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



పరిశ్రమ నుంచి వెలువడుతున్న వ్యర్థ జలాలు



ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రైతులకు నష్టం కలిగించే విధంగా కాలుష్యాన్ని విడుదల చేస్తున్న అరబిందో ఫార్మా పరిశ్రమపై చర్యలు తీసుకుంటారా ? లేదంటే పరిశ్రమను కాలబెట్టమంటారా ? అంటూ కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ)కి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అల్టిమేటం జారీ చేశారు. అరబిందోపై చర్యలు తీసుకునేందుకు పీసీబీకి ఒక్క రోజే గడువు ఇస్తున్నానని, స్పందించకపోతే ఆదివారం ఉదయం 11 గంటలకు తానే స్వయంగా పరిశ్రమను కాలబెడతానంటూ ఓ వీడియోలో ఆయన హెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్‌లోని అరబిందో ఫార్మా పరిశ్రమ నుంచి వెలువడుతున్న వాయు, జల కాలుష్యానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి శుక్రవారం పంపిన పలువురు రైతులు కాలుష్యం బారి నుంచి తమని రక్షించాలని వేడుకున్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.. అరబిందో పరిశ్రమ కాలుష్యం అంశంలో పీసీబీని హెచ్చరిస్తూ ఓ వీడియోను విడుదల చేశారు. రైతులు తనకు పంపిన ఫొటోలు, వీడియోలను దానికి జత చేశారు. పోలేపల్లి సెజ్‌లోని అరబిందో ఫార్మా పరిశ్రమ కలుషిత నీటిని వదులుతోందని, అలా వదిలితే పరిశ్రమను కాలబెడతానంటూ తాను ఇదివరకు ప్రకటించినట్టు చెప్పారు. కాలుష్యం అంశంపై పీసీబీ చర్యలు తీసుకోవాలని కోరుతూ అసెంబ్లీలో కూడా మాట్లాడానని పేర్కొన్నారు. కానీ, పీసీబీ అధికారులు, అరబిందో యాజమాన్యం ఒక్కటైనట్టున్నారని, రైతుల సమస్యను పట్టించుకోరని అనిపిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని, తన ఓపిక నశించిందని స్పష్టం చేశారు. పీసీబీకి ఒక్క రోజు సమయం ఇస్తున్నానని ఆ లోగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆదివారం ఉదయం 11 గంటలకు అరబిందో పరిశ్రమ ముందుకు స్వయంగా వెళ్లి కాలబెడతానంటూ అనిరుధ్ రెడ్డి అల్టిమేటం జారీ చేశారు. వేలు, లక్షల కోట్లు సంపాదించుకున్న అరబిందో పరిశ్రమ వల్ల పంటనష్టం జరుగుతుందని, చెరువుల్లో చేపలు చనిపోతున్నాయన్నారు. ఆదివారం వరకు గడువు ఇస్తున్నానని పీసీబీ, అరబిందో యాజమాన్యం స్పందించి ఒక్క రోజులోపు తప్పు సరిదిద్దుకుంటే మంచిదని, లేనిపక్షంలో పరిశ్రమను కాలబెట్టడం గ్యారెంటీ అని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.

రేపు నెక్లెస్ రోడ్‌లో 'పింక్ పవర్ రన్'

» పాల్గొననున్న మిస్ వరల్డ్ సుచాత, పలు దేశాల అందగత్తెలు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రొమ్ము క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన పెరగాల్సిన అవసరముందని మిస్‌వరల్డ్ 2025 ఓపల్ సుచాతా అన్నారు. ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా సుధారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నెక్లెస్‌రోడ్‌లో పింక్ పవర్ రన్ నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఓపల్ సుచాతతో పాటుగా ఆసియా, ఆఫ్రికా, యూరోప్, అమెరికా, కరేబియన్, ఓషియానా దేశాలకు చెందిన అందగత్తెలు హైదరాబాద్‌కు వచ్చారు. శుక్రవారం మాదాపూర్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన వివరాలను నిర్వాహకులు వెల్లడించారు. తన ప్రాజెక్ట్ 'ఓపెల్ ఫర్ హర్' ద్వారా రొమ్ము క్యాన్సర్ పట్ల అవగాహనను విస్తృతం చేస్తున్నట్లు మిస్ వరల్డ్ ఓపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు కూడా పాల్గొననున్నారని ఫార్చ్యూన్ హాస్పిటాలిటీకి చెందిన డాక్టర్ రామకృష్ణ చెప్పారు.

ఏసీబీకి చిక్కిన ఎస్సై, లైన్‌మన్





ఎస్ఐ రంజిత్, లైన్‌మన్ శ్రీకాంత్

మణుగూరు/కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్టేషన్ బెయిల్ కోసం లంచం డిమాండ్ చేసిన ఎస్సై, విద్యుత్ కనెక్షన్ అప్‌గ్రేడేషన్‌కు డబ్బులు తీసుకుంటున్న జూనియన్ లైన్‌మన్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఖమ్మం నగర వాసి మొండి బాలరాజు వద్ద 4 కార్లను అద్దెకు తీసుకున్న భద్రాద్రి జిల్లా మణుగూరు మండలం విజయనగరం వాసి శ్యామల కృష్ణ.. అద్దె గానీ, ఆ కార్లు గాని తిరిగి ఇవ్వకుండా ఇబ్బందుల పాల్జేస్తున్నాడు. దీంతో విసుగెత్తి అతడిపై మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో బాలరాజు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో స్టేషన్ బెయిల్‌కు రూ.40 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసిన ఎస్ఐ రంజిత్‌పై శ్యామల కృష్ణ ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఆడియో, వీడియో క్లిప్పింగ్స్ ఆధారాలను సమర్పించాడు. ఏసీబీ అధికారుల విచారణలో రంజిత్‌పై వచ్చిన ఆరోపణలు నిజమేనని తేలింది. దీంతో శుక్రవారం ఎస్ఐ బత్తుల రంజిత్‌ను అరెస్టు చేశామని ఏసీబీ డీఎస్పీ విజయకుమార్ తెలిపారు. మరోవైపు, హైదరాబాద్‌లోని టీజీఎస్‌పీడీసీఎల్ గచ్చిబౌలి డివిజన్ వసంత నగర్ సెక్షన్.. ఎన్ఆర్ఎస్ఏ కాలనీ వాసి తన ఇంటి విద్యుత్ కనెక్షన్ 11కేవీకి అప్‌గ్రేడ్ చేయమన్నందుకు జూనియర్ లైన్‌మన్ శ్రీకాంత్ గౌడ్ రూ.30 వేలు డిమాండ్ చేస్తూనే తొలి విడతగా రూ.11 వేలు ఇవ్వమన్నాడు. శుక్రవారం బాధితుడి నుంచి రూ.11 వేలు లంచం తీసుకుంటున్న శ్రీకాంత్ గౌడ్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి చెప్పారు. శుక్రవారం రాత్రి వరకూ వసంత్‌నగర్ సెక్షన్‌లో తనిఖీలు చేశారు.

నవమిలోపు సమస్యను పరిష్కరించాలి

» లేదంటే ఆ రోజు సజీవ సమాధి అవుతా
» మాజీ డీఎస్పీ నళిని తాజా లేఖ
» హైదరాబాద్ ఆయుర్వేద ఆస్పత్రిలో చేరిక

హైదరాబాద్, భువనగిరి టౌన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నవమిలోపు ప్రభుత్వం తన సమస్యకు పరిష్కారం చూపకపోతే ఆ రోజు సజీవ సమాధి అవుతానని మాజీ డీఎస్పీ నళిని శుక్రవారం తన ఫేస్‌బుక్ పేజీలో రాశారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఆమె శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయుర్వేద ఆస్పత్రిలో చేరారు. మరణ వాంగ్మూలం పేరిట ఇటీవల ఆమె రాసిన లేఖ చర్చనీయాంశం కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు యాదాద్రి కలెక్టర్ ఆమె ఇంటికి వెళ్లి ప్రభుత్వం ఆమెకు సాయం చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. కాగా, తాజాగా శుక్రవారం ఆమె పెట్టిన పోస్టులో తన ఆరోగ్యం మరింత దిగజారిపోతోందని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తన విషయం పట్టించుకోవడం లేదని, తన మరణ వాంగ్మూలాన్ని ఆర్డీవోతో రికార్డు చేయించడం తప్ప మరే చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంధ్య సినిమా హాల్లో జరిగిన తొక్కిసలాటలో మరణించిన రేవతి కుటుంబాన్ని వారం రోజుల్లోనే ఆదుకున్నారని, తన విషయంలో ఏళ్ల తరబడి తాత్సారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వ అధికారిని అయినా సస్పెండ్ చేస్తే ఆరు నెలల్లోపు విచారణ పూర్తి చేయాలని, విచారణ సమయంలో మూడో వంతు జీతం జీవన భృతి కింద ఇవ్వాలని, అలా ఇవ్వకపోవడం నేరం కిందకు వస్తుందన్నారు. కాని తన విషయంలో సస్పెన్షన్ తర్వాత తనకు రావాల్సిన డబ్బు విషయంలో సీఎం రేవంత్‌కు దరఖాస్తు ఇచ్చినా చర్యలు తీసుకోలేదని ఆమె తెలిపారు. తన సమస్యకు సీఎం పరిష్కారం చూపకపోతే మరణమే శరణ్యమని పేర్కొన్నారు.

ఓటుకు నోటు కేసులో మత్తయ్యకు ఊరట

తెలంగాణ ప్రభుత్వ పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీం.. ఆయనపై ఎఫ్ఐఆర్ కొట్టేయడం సరైనదేనని స్పష్టీకరణ

» రేవంత్‌రెడ్డి, సండ్రల పిటిషన్లపై విచారణ వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితుడిగా ఉన్న జెరూసలేం మత్తయ్యకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. మత్తయ్యపై దాఖలైన ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు కొట్టేయడాన్ని సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. హైకోర్టు తీర్పును రద్దు చేయాలని తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. 2015లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఓటు వేసేందుకు తనకు లంచం ఇవ్వజూపారని అప్పటి ఆంగ్లో ఇండియన్ నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్సన్ ఫిర్యాదు చేశారు. 2015 జూలై 28న తెలంగాణ అవినీతి నిరోధక శాఖ హైదరాబాద్ ఏసీబీ కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న జెరూసలేం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఏసీబీ అదే ఏడాది జూలై 6న సుప్రీంకోర్టును ఆశ్రయించింది. స్టీఫెన్సన్ సైతం పిటిషన్ దాఖలు చేశారు. గత వారం సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ తుది తీర్పును ఇచ్చింది. రెండో నిందితుడు బిషప్ హ్యారి సెబాస్టియన్, నాలుగో నిందితుడు మత్తయ్య ఇరవై సార్లు ఫోన్లో మాట్లాడుకున్నారని, అనేక ఆధారాలు ఉన్నప్పటికీ ప్రాథమిక దశలోనే మత్తయ్యపై ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు కొట్టేసిందని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది మేనకాగురుస్వామి సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. క్రైం సీన్‌లో మత్తయ్య లేరని, ఆయన్ను ఇరికించారని, ఎఫ్ఐఆర్‌లో అసంభవమైన ఆరోపణలు చేశారని డిఫెన్స్ న్యాయవాది ప్రియాంక ప్రకాశ్ వాదించారు. మత్తయ్య వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం తెలంగాణ హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోలేమని చెప్పింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది.

రేవంత్, సండ్రల పిటిషన్లపై విచారణ 14కు వాయిదా

ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను సర్వోన్నత న్యాయస్థానం అక్టోబరు 14కు వాయిదా వేసింది. ఈ కేసును అవినీతి నిరోధక చట్టం కింద కాకుండా ఎన్నికల చట్టాల నియామావళి కింద విచారణ చేపట్టాలని 22 జూలై 2021లో రేవంత్ రెడ్డి, ఈ కేసులో తన పేరును తొలగించాలని 13 ఏప్రిల్ 2021లో సండ్ర వెంకట వీరయ్య సుప్రీంకోర్టులో వేర్వేరుగా స్పెషల్ లీవ్ పిటిషన్లు దాఖలు చేశారు. రెండు పిటిషన్లను కలిపి శుక్రవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ ధర్మాసనం విచారించింది. సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం కలుగజేసుకుని ఈ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఇంప్లీడ్ అయ్యేందుకు అనుమతించాలని కోరారు. రేవంత్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసును రాష్ట్రం వెలుపలికి బదిలీ చేయాలని ఇదే ఎమ్మెల్యే సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారని, సుప్రీంకోర్టు కొట్టేసిందని, తిరిగి ఆయనే మరోసారి ఇంప్లీడ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రస్తావించారు. ఉదయమే ఇదే కేసులో మత్తయ్యకు అనుకూలంగా తీర్పు వచ్చిన సంగతి ప్రస్తావనకు వచ్చింది. దాంతో ఆ తీర్పు కాపీ వివరాలను తమకు అందించాలని ఆదేశిస్తూ విచారణను అక్టోబరు 14కు ధర్మాసనం వాయిదా వేసింది.

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన (పత్రికా ప్రకటన)

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ పై తెలంగాణ రాష్ట్రం, TGSPDCL లోని గ్రామీణ సర్కిళ్ల యొక్క జిల్లా కీలక పట్టణాలు మరియు జిల్లా హెడ్ క్వార్టర్ల వద్ద గల 116 నం.ల 33/11KV సబ్‌స్టేషన్‌ల కొరకు SCADA ఆటోమేషన్ కొరకు TGSPDCL టెండర్లు విడుదల చేయడానికి ఉద్దేశిస్తోంది. పై వాటి వివరాల కొరకు www.tgsouthernpower.com మరియు www.tender.telangana.gov.in ను దర్శించగలరు. ఫోన్:040-23431321.
సం/-చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) TGSPDCL, హైదరాబాద్
DIPR RO No.8662-PP/CL/ADVT/1/2025-26, Dt.26.09.2025

పురపాలక సంఘ కార్యాలయము : నిర్మల్
ఇ-ప్రొక్యూర్మెంట్ ప్రకటన
నోటిఫికేషన్ నం.MCN/ME/E1/CTN-14/2025-26 తేది: 26.09.2025

Sl.No.	Funds	No. of Works	అంచనా వ్యయం మొత్తం రూ.లక్షలు
1.	SMG/MGF/Other Grants	10	రూ.45.85 లక్షలు

ఈవెంట్స్: 1. ప్రారంభ తేది: 29.09.2025 ఉ:11:30 గం.ల నుండి, 2. చివరి తేది: 06.10.2025 మ: 3:00 గం.ల వరకు.
నోట్:తదుపరి వివరములకు-కమీషనర్, పురపాలక సంఘం, నిర్మల్ యందు సంప్రదించగలరు (లేదా) https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.
DIPR R.O.No.8696-PP/CL/ADVT/1/2025-26, Dt.: 26-09-2025 సం/- కమిషనర్, పురపాలక సంఘం, నిర్మల్

GOVERNMENT OF TELANGANA
PANCHAYAT RAJ ENGINEERING DEPARTMENT
OFFICE OF THE DISTRICT P.R. ENGINEER, PIU KHAMMAM
NIT No.75/2025-26 (5th Call), 76/2025-26 (6th Call), 77/2025-26 To 82/2025-26 (2nd Call) and 83/2025-26 To 85/2025-26 (1st Call)
ఈ దిగువ సంతకందారుచే CRR(SCP), SDF, PMAAGY, MPLADS and DMFT-2025-26 పథకము కింద మంజూరైన 11 అభివృద్ధి పనులకు గాను అంచనా విలువ 88.35 లక్షలు ఆన్లైన్ టెండర్స్ రిజిస్టర్డ్ కాంట్రాక్టర్స్ నుండి పిలువబడుతున్నవి.
ECV, EMD ఇతర వివరములు, https://tender.telangana.gov.in/ నందుది 29.09.2025 నుండి లభించును. భవిష్యత్తులలో ఏమైనా సవరణలు, నిబంధనలలో మార్పులు వున్నచో వెబ్‌సైట్ నందు మాత్రమే ప్రచురించబడును. Sd/- DISTRICT P.R. ENGINEER, PIU, KHAMMAM
DIPR R.O.No.8692-PP/CL/ADVT/1/2025-26, Dt.:26-09-2025

తెలంగాణ ప్రభుత్వం
ఆర్థిక శాఖ
27 సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వ స్టాక్ (సెక్యూరిటీలు) 2052 వేలం
మొత్తం : రూ.1000.00 కోట్లు
జారీ ధర : ప్రతీ రూ.10,000.00 లకు రూ.10,000.00
కాలపరిమితి : 27 సంవత్సరాలు
రుణ దరఖాస్తు స్వీకరణ వ్యవధి : సదరు మొత్తం అందిన వెంటనే నోటీసు లేకుండా 30.09.2025న వ్యాపార వేళలలో మరియు తరువాత తక్షణమే ముగియవచ్చును.
పైన తెలిపిన రుణానికి గాను తెలంగాణ ప్రభుత్వం సబ్‌స్క్రిప్షన్లను అభ్యర్థిస్తోంది. పూర్తి వివరాలను భారతీయ రిజర్వు బ్యాంక్, హైదరాబాద్ మరియు ముంబై నుండి ప్రభుత్వ వ్యాపార వేళలలో పొందవచ్చును. సం/- సందీప్ కుమార్ సుల్తానియా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ
DIPR RO No.109-DP/CL/ADVT/1/2025-26, Dt:26.09.2025

జల్‌పల్లి పురపాలక సంఘ కార్యాలయం
రంగారెడి జిల్లా
'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
Lr. Roc. No. E1/JLPM/MGF-Others/Drain/367/02/2025-26, E1/JLPM/MPLADS/High Mast Light/241242/KVR/01/2025-26, E1/JLPM/MGF/Cleaning of Bowdi/ SP-025/01/2025-26 E1/JLPM/MGF/Drain/SP-034/01/2025-26, E1/JLPM/MGF/Drain/SP-036/01/2025-26, E1/JLPM/MGF/Drain/SP-039/01/2025-26, E1/JLPM/MGF/Drain/SP-051/01/2025-26, E1/JLPM/MGF/Computers/SP-054/01/2025-26, E1/JLPM/MGF/Road/SP-055/01/2025-26, E1/JLPM/MGF/Drain/SP-056/01/2025-26, E1/JLPM/MGF/Drain/ SP-057/01/2025-26, E1/JLPM/MGF/Drain/SP-058/01/2025-26, E1/JLPM/MGF/Drain/SP-059/01/2025-26, E1/JLPM/MGF/Drain/ SP-060/01/2025-26, E1/JLPM/MGF/Drain/SP-061/01/2025-26, E1/JLPM/MGF/Drain/ SP-062/01/2025-26, E1/JLPM/MGF/Drain/SP-064/01,02,03/2025-26, E1/JLPM/MGF/SOON/521/17/2025-26, E1/JLPM/MGF/SRM/417/04/2025-26. తేది: 25.09.2025
రూ.242.50 లక్షల మొత్తానికి జల్‌పల్లి పురపాలక సంఘం (21 నం.లు)లో వివిధ అభివృద్ధి పనుల కొరకు నమోదిత కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరడమైనది, అవి 06.10.2025న మ.03.30 గం.ల వరకు కమిషనర్, జల్‌పల్లి పురపాలక సంఘం వారి ద్వారా టెండర్లు స్వీకరించబడును మరియు అవి అదే రోజున మ.03.31 గం.లకు కమిషనర్, జల్‌పల్లి పురపాలక సంఘం ద్వారా టెండరుదారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పిలువునిచ్చిన టెండర్ల షెడ్యూల్ దిగువ విధంగా ఉన్నవి:- 1) టెండరు డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేది: 26.09.2025 2) ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై టెండర్ల దాఖలు: 06.10.2025న మ.03.30 గం.లకు 3) టెండర్లు తెరుచుట: 06.10.2025న మ.03.31 గం.లకు. తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్లాట్‌ఫారం అనగా https://tender.telangana.gov.in దర్శించగలరు లేదా జల్‌పల్లి పురపాలక సంఘ కార్యాలయాన్ని సంప్రదించగలరు. సంప్రదింపు నం: 9573904333/9652776588
సం/- కమిషనర్, జల్‌పల్లి పురపాలక సంఘం
DIPR RO No.8668-PP/CL/ADVT/1/2025-26, Dt.26.09.2025

కొల్లాపూర్ పురపాలక సంఘ కార్యాలయం, నాగర్‌కర్నూల్ (జిల్లా)
3వ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఆసక్తి వ్యక్తీకరణ కోరుతూ ప్రకటన
Lr.No.E-2/KLPR/3వ పార్టీ Q.C/అన్ని పనులు/2025-26, తేది: 25.09.2025
వివిధ గ్రాంట్లు మరియు మునిసిపల్ జనరల్ ఫండ్స్ క్రింద కొల్లాపూర్ పురపాలక సంఘంలో అభివృద్ధి పనుల కొరకు 3వ పార్టీ క్వాలిటీ కంట్రోల్ కొరకు అనుభవం కలిగిన (ఇదే తరహా పనులలో) కన్సల్టెంట్ల నుండి సీల్డ్ కవర్లలో ఆసక్తి వ్యక్తీకరణ కోరబడుతోంది. కమిషనర్, కొల్లాపూర్ పురపాలక సంఘం పేరున రూ.2000/-లకు ఒక డిమాండ్ డ్రాఫ్ట్ తీయవలసి ఉంటుంది. కార్యాలయ పని వేళల్లో తేదీ 26.09.2025 న ఉ.10.30 గం. నుండి సీల్డ్ ఆసక్తి వ్యక్తీకరణ దాఖలుకు ఆఖరి తేది 30.09.2025న సా.4.30 గం.వరకు. నిబంధనలు: 1. రాష్ట్రంలోని ఏ శాఖలోనైనా 3వ పార్టీ Q.C. కన్సల్టెంట్‌గా జాబితాలో ఉండవలెను. 2. తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ ULB లో రూ.50.00 కోట్ల ప్రాజెక్ట్ కన్నా తక్కువగా పని చేసి ఉండరాదు. 3. గత ఐదు సంవత్సరాలలో ఆర్థిక టర్నోవర్‌గా గరిష్టంగా రూ.5.00 కోట్లను సంస్థ కలిగియుండవలెను. 4. ఇదే తరహా పనులలో అనుభవం కలిగిన కన్సల్టెంట్లు మాత్రమే పరిశీలించబడతారు. 5. పై నిబంధనలు నెరవేర్చగల/సమ్మతమైనట్టి సంస్థలే దాఖలు చేసుకొనవలసి ఉంటుంది. 6.సీల్డ్ టెండర్లను అంగీకరించు లేదా తిరస్కరించు అన్ని హక్కులు కమిషనర్, కొల్లాపూర్ పురపాలక సంఘం వారు కలిగియున్నారు. 7. కమిషనర్, కొల్లాపూర్ పురపాలక సంఘం వారి పేరున తీసిన DD రూపంలో రూ. 2000/-ల RFP డాక్యుమెంట్ ధరను చెల్లించవలసి ఉంటుంది. గమనిక: కన్సల్టెన్సీ దాఖలు చేసుకొనుటకు పైన పేర్కొన్న సాంకేతిక అర్హతలు కలిగియుండవలెను. ఏమేని ఇతర వివరాల కొరకు ఇంజినీరింగ్ సెక్షన్, కొల్లాపూర్ పురపాలక సంఘం, వారిని పని వేళల్లో సంప్రదించగలరు. సంప్రదించాల్సిన మొబైల్ నం: కమిషనర్ (63011 44856), మునిసిపల్ ఇంజినీర్ (73306 90590). సం/- కమిషనర్ కొల్లాపూర్ పురపాలక సంఘం
DIPR RO No.8681-PP/CL/ADVT/1/2025-26,Dt.26.09.2025

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

పాక్‌లో ప్రజాసంహారం

పాకిస్థాన్ తన ప్రజలను తానే ఊచకోతకోస్తోందని ఐక్యరాజ్య సమితిలో భారత్ విమర్శించినప్పటికీ, ఎన్నడైనా ఆ ప్రావిన్సులోని జనాన్ని పాక్ తనవారని అనుకున్నదా? ఖైబర్ పక్తున్‌ఖ్వా ప్రావిన్సులోని తిరా లోయలో ఇటీవల పాకిస్థాన్ యుద్ధవిమానాలు బాంబుల వర్షం కురిపించి ముప్పైమంది ప్రాణాలు తీశాయి. చనిపోయినవారిలో మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో ఉన్నారని, గాయపడినవారి లెక్కలు బయటకు తెలియలేదని వార్తలు వచ్చాయి. నేలమట్టమైన ఇళ్ళు, కుప్పకూలిన భవనాలు, తగలబడుతున్న వాహనాలు, శిథిలాల్లో చిక్కుబడిన మృత దేహాలు ఇత్యాది దృశ్యాలతో ఒళ్ళు గగుర్పొడిచే రీతిలో ఈ మారణకాండ సాగింది. ఇటీవలే వరుస వరదలతో తీవ్రంగా దెబ్బతిని ఉన్న ఈ పాక్ వాయవ్య ప్రావిన్సు ప్రజలకు ఇది మరో దెబ్బ. తెహ్రీక్ తాలిబాన్ పాకిస్థాన్ (టీపీటీ)కు చెందిన పేలుడు పదార్థాల గోదాము పేలిపోయి ఈ మరణాలు సంభవించాయని పాకిస్థాన్ ప్రభుత్వం బుకాయిస్తోంది. అయితే, అఫ్ఘానిస్థాన్ సరిహద్దు సమీపంలో జరిగిన ఈ వైమానిక దాడుల మీద సమగ్ర విచారణ జరపాలని పాకిస్థాన్ మానవహక్కుల సంఘం డిమాండ్ చేయడాన్ని బట్టి జరిగినదేమిటో అర్థమవుతూనే ఉంది.

నిరాయుధులైన ప్రజలను బాంబులతో హతమార్చడం ఎన్నడైనా చూశామా అంటూ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పార్టీ ప్రభుత్వాన్ని తప్పుబట్టింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది మంది వైమానిక దాడులను నిరసిస్తూ పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారట. పాకిస్థాన్ సైనికబలగాలు తిరా లోయలో ఇలా ఘాతుకాలకు పాల్పడటం, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటివి ఖండిస్తూండటం, పాకిస్థాన్‌లోని పలు సంస్థలు విచారణకు డిమాండ్ చేయడం సర్వసాధారణమైపోయింది. పాకిస్థాన్‌తో దాదాపు యుద్ధమే చేస్తున్న టీపీటీకి ఇది అత్యంత కీలకమైన ప్రాంతం. ఇటీవల భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో స్థావరాలు ధ్వంసమైన చాలా ఉగ్రసంస్థలు కూడా తమ మకాం ఇటు మార్చాయని వార్తలు వస్తున్నాయి.

తెల్లవారుజామునే జరిపిన ఈ వైమానికదాడిలో చైనా తయారీ విమానాలను, బాంబులను పాకిస్థాన్ వాడిందట. బలూచిస్థాన్ తరువాత అత్యధిక ఉగ్రదాడులను చవిచూస్తున్న ఈ పర్వత ప్రాంతాల మీద ఆధిపత్యం సాధించడానికి పాకిస్థాన్ వరుస ప్రభుత్వాలు ప్రయత్నిస్తూనే ఉన్నాయి. అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వం టీపీటీకి అండదండలు అందిస్తున్నదని పాకిస్థాన్ ఆరోపణ. అఫ్ఘాన్ ప్రభుత్వ నీడలో ఉంటూ, సొరంగ మార్గాలద్వారా పాకిస్థాన్‌లోకి ప్రవేశించి టీటీపీ ఉగ్రదాడులకు పాల్పడుతున్నదని, దానిని నియంత్రించాలని పాక్ ప్రభుత్వం కోరడం, అఫ్ఘాన్ పాలకులు కొట్టిపారేయడం తెలిసిందే. శాంతిభద్రతలు కాపాడుకోలేని పాక్ పాలకులు తమను ఆడిపోసుకుంటున్నారని అఫ్ఘాన్ నేతలు అంటారు. అఫ్ఘానిస్థాన్‌లో నాలుగేళ్ళ క్రితం తిరిగి అధికారంలోకి వచ్చిన తాలిబాన్ గతంలో మాదిరిగా పాకిస్థాన్ మాట వినడం మానేసింది. అల్లా దయవల్ల తాలిబాన్ తిరిగి తమ పొరుగుదేశంలో అధికారం చేపట్టిందని ఎగిరిగంతేసిన ఇమ్రాన్ ఖాన్‌కు అతి త్వరలోనే సత్యం తెలిసొచ్చింది. తాలిబాన్‌ను కట్టడి చేయడానికి పాక్ ప్రయత్నించినప్పుడల్లా టీటీపీ తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తోంది. ఇటీవల పన్నెండుమంది పాక్ సైనికులను టీటీపీ ఊచకోత కోసినందుకు ప్రతీకారంగా పాక్ సైన్యం సోమవారం ఖైబర్ ప్రావిన్సులో ఈ వైమానిక దాడి జరిపిన మాట నిజం.

ఖైబర్ పక్తున్‌ఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సులు పాక్ పాలకులకు పెద్ద తలనొప్పిగా మారాయి. ఖైబర్‌లోని కొన్ని ప్రాంతాలను టీపీటీ ఏలుతున్నదని, ఆర్థికవ్యవహారాలు, కోర్టులు, భద్రత ఇత్యాదివన్నీ అదే నిర్వహిస్తున్నదని అంటారు. మరోపక్క స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న బలూచ్ వేర్పాటువాదులు సైనిక స్థావరాలు, గ్యాస్ పైప్‌లైన్లు, రైల్వేలైన్లు, చైనా–పాక్ ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా ఉన్న ప్రాజెక్టులమీద భీకర దాడులకు పాల్పడుతున్నారు. ఖైబర్, బలూచ్ ప్రావిన్సులలో నెగ్గుకురాలేని పాకిస్థాన్ పాలకులు అఫ్ఘానిస్థాన్, ఇండియాలను ఆడిపోసుకుంటూ, అంతర్జాతీయ వేదికలమీద అర్థంలేని ఆరోపణలు చేస్తూ, అంతిమంగా తమ ప్రజలను తామే చంపుకుంటున్నారు.

జీఎస్టీ తగ్గింపు ఎలాంటి సంస్కరణ?

దేశ ఆర్థిక వ్యవస్థ స్థితి ఏమిటి? ఈ విషయాన్ని తెలుసుకునేందుకు నేను నెల నెలా రిజర్వ్ బ్యాంక్ బులెటిన్ కోసం ఎదురుచూస్తుంటాను. స్థూల దేశీయోత్పత్తి, ద్రవ్యోల్బణం, ఉపాధి, వాణిజ్యం మొదలైన కీలక సూచికల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం పనితీరును విశ్లేషించే 'స్టేట్ ఆఫ్ ది ఎకానమీ' (దేశ ఆర్థిక వ్యవస్థ స్థితి) వ్యాసాన్ని శ్రద్ధాసక్తులతో చదువుతాను. ఆ వ్యాసం ఆరంభంలో ఒక హెచ్చరిక ఉంటుంది. అది నన్ను తప్పక ఉల్లాసపరుస్తుంది. సెప్టెంబర్ బులెటిన్‌లోని ఆ హెచ్చరిక ఇలా ఉన్నది: 'ఈ వ్యాస రచనలో డాక్టర్ పూనమ్ గుప్తా (డిప్యూటీ గవర్నర్) సమకూర్చిన మార్గదర్శకత్వం, నిశితంగా చదివి మార్పులు, చేర్పులకు చేసిన సూచనలను కృతజ్ఞతాపూర్వకంగా అంగీకరిస్తున్నాము... ఈ వ్యాసంలో వ్యక్తమైన అభిప్రాయాలు రచయితలవే గానీ, భారతీయ రిజర్వ్ బ్యాంక్ అభిప్రాయాలు కావు'. ఈ మాటలు నాకు గొప్ప వినోదం. ఎందుకంటే గవర్నర్ ఆమోదం, అనుమతి లేకుండా ఒక్క మాట కూడా ఆర్బీఐ నుంచి వెల్లడవదు. డిప్యూటీ గవర్నర్ అకడమిక్ పరిశోధనా పత్రం లేదా ప్రసంగం సైతం ముందుగా గవర్నర్ ఆమోదం పొంది తీరుతుంది. ఏవైనా ఆయన అనుమతితో మాత్రమే జరుగుతాయి.



■ పి. చిదంబరం

'పళని' పలుకు


ఆ హెచ్చరికను ఎవరూ సీరియస్‌గా తీసుకోరు. ఆ వ్యాసాన్ని దేశంలో చాలా మంది, ముఖ్యంగా అర్థశాస్త్ర బోధన, పరిశోధనలలో ఉన్నవారు చదువుతుంటారు. దాని నుంచి విస్తారంగా ఉటంకింపులు చేస్తారు. ఆ వ్యాసంలో పదే పదే ప్రస్తావితమయ్యే పదం ఒకటి ఉన్నది: 'అనిశ్చితి'. అవును, అనిశ్చితే, ఒకచోట కాదు, ఎల్లెడలా. ద్రవ్యోల్బణం, ధరలు, ఉద్యోగిత, వేతనభత్యాలు, పెట్టుబడులు, ఆదాయాలు, పన్నులు, విదేశీ వాణిజ్యం మొదలైన విషయాలలో ఎంతో అనిశ్చితి. ప్రభుత్వమూ, రిజర్వ్ బ్యాంక్ కూడా ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాయి, మరెన్నో చర్యలు చేపట్టాయి. అయినా అనిశ్చితే! ఈ అనిశ్చితి ఆర్థికేతర రంగాలకూ వ్యాపించింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్, ఓటర్ జాబితాలు, ఎన్నికల, చట్టాలు, వాటిని అమలుపరిచే విధి విధానాలు, విదేశాంగ విధానం, ఇరుగుపొరుగు దేశాల పట్ల అనుసరించాల్సిన విధానం మొదలైన విభిన్న విషయాలలో కూడా అనిశ్చితి ఎక్కువగానే ఉన్నది. వాస్తవంగా అనిశ్చితి అనేది ఆర్థికంగా, ఇతరత్రా దేశ ప్రస్తుత స్థితిగతులను నిర్వచిస్తోంది.

భారత ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుత అనిశ్చిత పరిస్థితులకు కారణమేమిటి? రిజర్వ్ బ్యాంక్ చెప్పే మాట ఒక్కటే: 'ఆర్థిక వ్యవస్థ శీఘ్రగతిన కోలుకొంటోంది'. ఇక్కట్ల నుంచి బయటపడేందుకు ప్రభుత్వం మాదిరిగానే రిజర్వ్ బ్యాంక్ కూడా ఏదో ఒక అంశాన్ని ఆసరాగా తీసుకోవడం పరిపాటి. ఆర్థిక వ్యవస్థను సమస్యల నుంచి గట్టెక్కించేందుకు ప్రభుత్వానికి తట్టిన తరుణోపాయం వస్తు సేవల పన్ను (జీఎస్టీ) రేట్ల తగ్గింపు. ఈ రేట్ల తగ్గింపు జీఎస్టీ సంస్కరణల్లో ఒక మైలు రాయి అని రిజర్వ్ బ్యాంక్ అభివర్ణించింది. అవునా? జీఎస్టీని అధిక స్థాయిలో బహు విధంగా నిర్ణయించడమే అసలు పాపం. మరి ఆ అధిక, అనేక రేట్లను తగ్గించడంలో 'సంస్కరణ' ఏముంది? అయినా అదెలా సంస్కరణాత్మక చర్య అవుతుంది? జీఎస్టీ చట్టాల రూపకల్పన సక్రమంగా లేదు. జీఎస్టీ వ్యవస్థ నిర్మాణం తప్పుడు రీతుల్లో ఉన్నది. దాని నియమ నిబంధనలు తప్పు. పన్ను రేట్లు శుద్ధ తప్పు. బహు విధంగా, అందునా అత్యధికంగా ఉన్న పన్ను రేట్లను తగ్గించడమనేది పథ నిర్దేశక సంస్కరణ ఎలా అవుతుంది?

అయితే జీఎస్టీ రేట్ల తగ్గింపుతో దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త ఉత్సాహం ఉరకలు వేస్తోంది. ఆ రేట్ల తగ్గింపుతో వినియోగదారులకు 2,00,000 కోట్ల రూపాయలు ఆదా అవుతాయని అంచనా వేస్తున్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ. 3,57,00,000 కోట్లు నామమాత్ర స్థూల దేశీయోత్పత్తికి వ్యతిరేకంగా 'అదనపు' డబ్బు 0.56 శాతం (ఇది జాతీయ రుణం– జీడీపీ నిష్పత్తిని కచ్చితంగా సూచిస్తుంది. ఈ నిష్పత్తిని దేశ ఆర్థిక వ్యవస్థ పరిమాణంతో పోలిస్తే అప్పులను తిరిగి చెల్లించగల సామర్థ్యాన్ని సూచిస్తుంది. జాతీయ రుణం–జీడీపీ నిష్పత్తి అధికంగా ఉంటే ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదం వాటిల్లవచ్చు) మన దేశంలో కిరాణా విపణి వార్షిక విలువ రూ. 82,00,000 కోట్లు అని అంచనా. దీనికి వ్యతిరేకంగా 'అదనపు' డబ్బు 2.4 శాతంగా ఉన్నది. అదనపు కిరాణా వ్యయం వినియోగాన్ని పెంపొందిస్తుంది. అయితే దేశ ఆర్థిక వ్యవస్థపై ఈ పెరుగుదల ప్రభావాన్ని అత్యుక్తులతో చెప్పడం సబబేనా?

జీఎస్టీ రేట్ల తగ్గింపుతో వినియోగదారులకు ఆదా అయ్యే రూ.2,00,000 కోట్లు పూర్తిగా వినియోగంలోకి వెళ్లుతుందా? వెళ్లదు. అధికారిక సమాచారం ప్రకారం కుటుంబ రుణాల మొత్తం పరిమాణం జీడీపీలో 40 శాతానికి పెరిగింది. కుటుంబ పొదుపుల మొత్తం జీడీపీలో 18.1 శాతానికి పడిపోయింది. ఈ కారణంగా ఆదా అయ్యే జీఎస్టీ 'డబ్బు'లో కొంత రుణాలు తీర్చుకోవడానికి, మరి కొంత పొదుపులు పెంచుకోవడానికి వినియోగమవుతుంది జీఎస్టీ రేట్ల తగ్గింపుతో వినియోగ వ్యయం పెరుగుతుందనే అంచనాతో నేను ఏకీభవిస్తున్నాను. అయితే అది వినియోగం, ఉత్పత్తి, పెట్టుబడి ఆవృతిని వేగవంతమూ, సమృద్ధమూ చేసేందుకు దోహదపడుతుందా? సర్కారీ–ఆర్థికవేత్తలు మాత్రమే ఈ ప్రశ్నకు సానుకూలంగా ప్రతిస్పందిస్తున్నారు. ఇతర ఆర్థికవేత్తలు సంభావ్య సానుకూలతలను సంశయిస్తున్నారు.

> **వస్తుసేవల పన్ను తగ్గింపు అనేది గతంలో అధిక స్థాయిలో, అనేక శ్లాబులలో రేట్లు నిర్ణయించడమనే అసలు పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోవడం మాత్రమే. అంతకుమించి మరేమీ కాదు. ఆనందోత్సాహాలతో వేడుక చేసుకునేందుకు ఆ నిర్ణయం తగదు. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లకు అది ఎంతమాత్రం సరైన జవాబు కానేకాదు.**



జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రభావంపై ఆర్థిక మంత్రిత్వశాఖ, రిజర్వ్ బ్యాంక్ సంపూర్ణ ఏకీభావంతో ఉన్నాయి. జూన్ 19, 2025న ఆర్థిక మంత్రిత్వశాఖ సంప్రతింపుల కమిటీ పరిశీలనకు నివేదించిన ఒక పత్రంలో మొదటి రెండు పేజీలలోనే ఈ శీర్షికలు ఉన్నాయి: 'ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెరిగిన అనిశ్చితి; మందగించిన ప్రపంచ వాణిజ్యం, పెట్టుబడులు'. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు ఇలా ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సజావుగా, సుదృఢంగా ఉన్నది. అయినా ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు కఠిన సంస్కరణలను అమలుపరిచేందుకు సుముఖంగా లేరు. నిజం చెప్పాలంటే వాటిని అమలుపరచగల పరిస్థితి కూడా లేదు. 'జీవన సౌలభ్యం', (ఒక వ్యక్తి లేదా సమాజం జీవన స్థితిగతుల నాణ్యతను సూచించే భావన. ఆర్థిక అవకాశాలు, విద్యా వైద్య వసతులు, మౌలిక సదుపాయాలు, పర్యావరణ స్వచ్ఛత మొదలైన అంశాల ప్రాతిపదికన జీవన సౌలభ్య స్థాయిని నిర్ధారిస్తారు) 'వ్యాపార సౌలభ్యం' (ఒక దేశంలో లేదా ప్రాంతంలో వ్యాపారం ప్రారంభించడం, నిర్వహించడం, నియమ నిబంధనలు పాటించడం ఎంత సులభంగా ఉందో తెలిపే సూచిక ఇది) గురించి ప్రధాన మంత్రి చక్కగా మాట్లాడుతున్నారు. అయితే మాటలతో అవి సిద్ధిస్తాయా? కఠిన సంస్కరణలను అమలుపరిచి తీరాల్సిందే.

భారత్ సంపూర్ణంగా ఒక బహిరంగ, పోటీదాయక ఆర్థిక వ్యవస్థగా పరిణమించి తీరాలి. బహిరంగ ఆర్థిక వ్యవస్థగా మారే విషయంలో మన అనుభవం ఏమిటి? మనం ఒక ద్వారం తెరిస్తే ఒక కిటికీని మూసివేస్తాం! బహిరంగ ఆర్థిక వ్యవస్థ అనేది ప్రపంచంలోని సమస్త దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు నెలకొల్పుకునేందుకు సుముఖంగా, సంసిద్ధంగా ఉండాలి. 'పోటీదాయక' ఆర్థిక వ్యవస్థగా రూపొందాలంటే ప్రపంచ దేశాలతో మనం ద్వైపాక్షిక, బహుళ పాక్షిక వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలి. చిప్‌లు, నౌకలు తయారు చేయగలగడంతోనే ఏ ఆర్థిక వ్యవస్థా పోటీదాయక ఆర్థిక వ్యవస్థ కాదు, కాబోదు, కాలేదు. ఏ వస్తు సేవలతో ఏ దేశంతోనైనా పోటీ పడగలమో ఆ వస్తు సేవలనే మనం ఉత్పత్తి చేయాలి.

దక్షిణాసియా, ఆసియాన్ (ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య)తో మనం తొలుత పోటీపడాలి. ప్రపంచంలో అతి తక్కువగా ఏకీకృతమైన వాణిజ్య మండలాలలో సార్క్ (దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం)నే మొదట చెప్పాలి. సార్క్ దేశాల మధ్య వాణిజ్యం ఆ దేశాల మొత్తం అంతర్జాతీయ వాణిజ్యంలో 5 నుంచి 7 శాతం మాత్రమే. సార్క్ దేశాలతో భారత్ వాణిజ్యం 8 శాతం మాత్రమే. ఆసియాన్ దేశాలతో భారత్ వాణిజ్యం 11 శాతంగా ఉన్నది.

మరో కఠిన సంస్కరణ నియంత్రణల తొలగింపు. ప్రతి ఒక్కరికీ– చట్టాలు అమలుపరిచే వారి నుంచి పన్నుల శాఖ అధికారుల దాకా– నియమ నిబంధనల పట్ల మహా ప్రీతి. బిల్లుల ఉద్దేశాలు, లక్ష్యాల గురించి వివరిస్తారు గానీ నియమ నిబంధనలు, నియంత్రణలు, నోటిఫికేషన్లు, మార్గదర్శక సూత్రాల గురించి వెల్లడించరు. మన పాలనా వ్యవస్థలోని ఇటువంటి ధోరణుల వల్లే ఒక ఉత్తమ నిర్దుష్ట భావన అయిన జీఎస్టీ 'గబ్బర్ సింగ్ ట్యాక్స్'గా మారింది. సరళీకృత ఆర్థిక విధానాలు ప్రారంభమైన తొలి దశ (1991–96 సంవత్సరాల మధ్య)లో వివిధ ఆర్థిక కార్యకలాపాలపై తొలగించిన నియంత్రణలు చాలా వరకు ఏదో ఒక రూపంలో మళ్లీ వ్యవస్థలో అంతర్భాగమయ్యాయి! అయినా ప్రతిరోజూ మరిన్ని నియమ నిబంధనలు, నియంత్రణలు ప్రవేశపెడుతున్నారు!

ఆర్థిక, వాణిజ్య కార్యకలాపాలకు అనవసర అవరోధాలుగా ఉన్న నియమ నిబంధనలు నియంత్రణలను తొలగించేందుకు ఒక సాధికార కమిటీని నియమించాలి. తద్వారా ఒక పెద్ద సంస్కరణకు ప్రభుత్వం పూనుకోవాలి. ప్రధానమంత్రి పదే పదే మాట్లాడుతున్న 'జీవన సౌలభ్యం' 'వ్యాపార సౌలభ్యం'కు అది విశేషంగా తోడ్పడుతుంది. వృద్ధిరేటు పెరుగుదలకు కూడా అది దోహదం చేయగలదని నేను విశ్వసిస్తున్నాను. వస్తుసేవల పన్ను రేట్లు తగ్గింపు నిర్ణయం అనేది అసలు పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోవడం మాత్రమే. అంతకు మించి మరేమీ కాదు. ఆనందోత్సాహాలతో ఉత్సవం చేసుకునేందుకు ఆ నిర్ణయం తగదు. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లకు అది ఎంతమాత్రం సరైన జవాబు కానేకాదు.


(వ్యాసకర్త కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు)

అణచివేతకు అద్దం పట్టిన 'గబ్బిలం'

సత్కవి గుర్రం జాషువా డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ సమకాలికుడు. అస్పృశ్యతను చవిచూసిన ఈ కవివరేణ్యుడు తన ఖండకావ్యం 'గబ్బిలం'లో నాటి సామాజిక వ్యవస్థ మూలాలను, అమానవీయ దౌష్ట్యాన్ని కరుణారసభరితంగా వర్ణించి సాహిత్య వేదికపై మానవ జాతిని మేలుకొల్పిన సంఘసంస్కర్త. మరీ ముఖ్యంగా అరుంధతీయుల దుర్భర జీవనగతులను ప్రశ్నించే చైతన్యంతో అనుసంధించి సమర సత్యాత్మక ప్రబోధంతో, సమాజాన్ని తట్టి లేపిన విశ్వనరుడు'. జాతీయోద్యమ స్ఫూర్తితో దేశభక్తి కొత్తపుంతలు తొక్కుతున్న సమయాన పేదల పక్షాన నిలబడ్డ దార్శనికుడు.

చిట్టి 'చందమామ కథలతో సంతృప్తి చెందే చిన్నతనంలో ఆత్రంగా చదివిన ఉన్నవ లక్ష్మీనారాయణ 'మాలపల్లి', గురజాడ 'కన్యాశుల్కం', బోయి భీమన్న 'పాలేరు', జాషువా 'గబ్బిలం' వంటి సాంఘిక నవలలు, నాటికలు, కావ్యాల సారాన్ని పునఃశ్చరణ చేసుకుని సారాన్ని సంగ్రహించటానికి ఆరు పదుల వయస్సు మీద పడిన తరువాత గానీ సాధ్యపడలేదు. 'కోవిడ్–19' సమయంలోనే ఈ పుస్తక పఠనం వీలైంది.

కుల వ్యవస్థను, సామాజిక అంతరాల్ని నిరసిస్తూ వెలువడిన సాహిత్యానికి శతాబ్దాల చరిత్ర ఉంది. పాల్కురికి సోమన, యోగి వేమన, దున్నా ఇద్దాసు, పోతులూరి వీరబ్రహ్మం, నారాయణగురు, చొక్కామేళ ఇత్యాది విముక్త సాహిత్య స్రష్టలు, సాంఘిక సంస్కర్తలు దక్షిణ భారత దేశాన సామాజిక పరివర్తన దిశగా తమదైన ముద్ర వేశారు. ఉత్తరాదిన కూడా సంత్, సాధువులైన రవిదాసు, కబీరు, తుకారాం వంటి సంఘ సంస్కర్తలు కులాధిపత్యాన్ని నిలదీశారు. ఈ పరంపరలోని మహావ్యక్తీ స్వానుభవంతో జాషువా కవి శత్రువును సైతం క్షమించాలనే బౌద్ధ సుగుణం ఈయన పద్యాల్లో మరింత వెలుగు చూపింది.



శ్రీకృష్ణదేవరాయల ఎడబాటు నాలుగుదిక్కులా, సాహితీ చీకట్లు కమ్మిన సమయాన, తెలుగు కవితా సరస్వతి దారిబత్తెంతో తంజాపురం వైపు వలసపోయిన వేళలో అపర రాయలైన రఘునాథరాజు తన ఆస్థానంలో ఆశ్రయం ఇచ్చిన వైనం జాషువా కవి వర్యుడు తన ఈ ఉద్గ్రంథంలో వర్ణించిన తీరు అజరామరం. చేమకూర వెంకట కవి తెలుగునే పద్మాక్షికి రెండర్థాల మాటలు నేర్పిన సమయం అది. మువ్వగోపాలుణ్ణి స్తుతించటానికి క్షేత్రయ్య కలం పట్టుకున్న తరుణమది. ఈ సాహిత్య నేపథ్య నిలువుటద్దంలో బాసటగా, రఘునాథుడి ఏలుబడిలో తంజావూరుకు దక్షిణాన నివాసమేర్పరుచుకున్న ఒక అరుంధతీయుడు, అతడు గర్భదరిద్రుడు. తన ఊరట లేని దీనావస్థను స్నేహపూర్వకంగా ఓ పక్షికి వివరించే వృత్తాంతమే ఈ 'గబ్బిలం' జాషువా కావ్యసృష్టి.

కుల మదంతో పొగరెక్కిన ఈ సమాజంలో, పురుగు, పుట్ర కాక పేదలకు ఆప్తులు, ఆత్మీయులు ఎవరున్నారని ప్రశ్నిస్తూనే, అతని గోరు వెచ్చటి కన్నీటికి చక్రవాక పక్షులతో వ్యాఖ్యానం పలికించటం మానవతావాదిగా జాషువాకే చెల్లింది. కావ్య నాయకుడిగా చెప్పుకోవలసి వస్తే, ఈ అరుంధతీయుడు భారతమాతకు పుట్టిన కడగొట్టు బిడ్డ, మూలవాసి. అందరికీ నాల్గు దిక్కులుంటే, ఏ దిక్కూ, మొక్కూ లేని దీనుడితడు. సవర్ణులు ఈతనికి ఎన్నో మనః క్లేశాల్ని మిగిల్చినా, ఏనాడూ వారికి ఎదురు తిరగాలని అనుకోలేదు. పైపెచ్చు వారి పాదాలు కందిపోకుండా చెప్పులు కుట్టి ఇస్తాడు. ఈతడు మాత్రం చెప్పులు తొడుక్కుని సాటి నరుని కంటపడరాదు. ఈతడు ఆలయాన్ని తాకితే త్రిమూర్తులు కూడా ఉపవాసం ఉండవల్సిందే. ఈతడు చేసిన సేవకు యావత్తు భారతావని అప్పు పడిందని వాపోతాడు జాషువా.

కులం లేని పేదవాడిగా, పుట్టు బానిసగా బ్రహ్మచర్య దీక్ష పూనిన ఈ అరుంధతీయుడు, పగలంతా రెక్కాడించి, సూర్యుణ్ణి సాగనంపి తన గూటి (గుడిసె)కి చేరి, కాసిన్ని గంజి నీళ్ళు తాగి, నిద్రకై కుక్కి మంచంపై మేను వాల్చాడు ఒకనాడు. ముక్కూ, ముఖం లేని చీకటి ముద్దలాగ ఉన్న గబ్బిలం ఒకటి అటు తిరుగాడుతూ వచ్చింది గుడిసెలోకి. దాని రెక్కల గాలికి ఈతని ఇంటవున్న ఆముదపు ప్రమిద కొండెక్కింది. చీకటిలో దయ్యపు పిల్లలాగా తిరుగుతున్న ఆ తాపసి పిట్టను చూచి, ఈతనిలో కొత్త ఊహలు మొగ్గతొడిగి చిగురించిన ఊహాతీతం. ఆ గబ్బిలాల రాణికి స్వాగతం పలుకుతూ 'పవిత్ర ఆలయాల్లో తిరుగాడేవు నీవు, ఈ అంటరాని వాడి నిషిద్ధ గృహానికి వస్తే ఈ లోకం నిన్ను కూడా బహిష్కరిస్తుందేమో? ఇది హృదయం లేని లోకం సుమీ!' అంటూ హెచ్చరిస్తాడు.

'జంతు ధర్మం, పక్షి ధర్మం నీలో ఉన్నాయని ఇప్పటికే ఈ లోకం నీ ముఖం చూడదు. ఈ నిరుపేదకు అలాంటి పట్టింపులు లేవు. ఈ కాళ రాత్రి నా గుండె దిగులు పోగొట్టి, ఆ త్రిశూలధారికి నా ఈ సందేశాన్ని చేరవేద్దువు గానీ, ఆలయంలో తలకిందులుగా వేలాడేటపుడు శివయ్య చెవికి కాస్త దగ్గరగా ఉన్నపుడు, పూజారి లేని వేళలో, నా దీనావస్థను వినిపించు స్వామికి. పూజారు వింటే నీకు ప్రాయశ్చిత్తం చేసేరు సుమీ!' అంటూనే, ఇక్కడ బ్రహ్మాది దేవళ్ళు దనం గలవాడి అడుపాజులలో బందీలయినారని వాపోతాడు.

జాషువా 'గబ్బిలం' కేవలం కవిత్వం కాదు. ఒక అస్పృశ్యుడి ఆర్తనాదం. భారతీయతత్వం, భాషలు, సాంస్కృతిక, చారిత్రక వైభవాన్ని లోకానికి తెలియజెప్పిన 'భారతదర్శిని'.

● దాసరి శ్రీనివాసులు
రిటైర్డ్ ఐఏఎస్ అధికారి

(రేపు: గుర్రం జాషువా 130వ జయంతి)

బహుజన బంధు– కొండా లక్ష్మణ్ బాపూజీ

తెలంగాణలో పురుడుపోసుకున్న అన్ని ప్రజా ఉద్యమాలకు ఆయన ప్రత్యక్ష సాక్షి. తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించి, ఎలుగెత్తి చాటిన అతి తక్కువమంది నాయకుల్లో అగ్రగణ్యులు కొండా లక్ష్మణ్ బాపూజీ. మూడు తరాల ఉద్యమ వారధి బాపూజీ. దేశ స్వాతంత్ర్యం కోసం, నిజాం విముక్త తెలంగాణ కోసం, ప్రత్యేక తెలంగాణ అవతరణ కోసం నినదించిన నిప్పుల గొంతుక ఆయన.

నాటి నిజాం సంస్థానంలోని ఆదిలాబాద్ జిల్లా వాంకిడిలో ఓ నిరుపేద చేనేత కుటుంబంలో 1915 సెప్టెంబర్ 27న బాపూజీ జన్మించారు. ఆయన జీవితం, ఆలోచన, ఆశయం, ఆచరణ విశిష్టమైనవి. బాపూజీ జీవితం– తెలంగాణ ఉద్యమం పరస్పరం పెనవేసుకుని ఉన్నాయి. 75 ఏళ్ల పాటు పీడిత తాడిత, బడుగు బలహీనుల పక్షాన నిలబడి బాపూజీ ప్రజా పోరాటాలు నిర్మించారు. 1938లో బ్రిటిష్ వ్యతిరేక పౌర హక్కుల ఉద్యమం మొదలు, ప్రత్యేక తెలంగాణ సాధన కోసం 2012లో ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో నిరాహారదీక్ష వరకు ఆయన సాగించిన ప్రజా ఉద్యమప్రస్థానం భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది.



1930లో నాటి బొంబాయి రాష్ట్రంలోని చాందాలో మహాత్మాగాంధీ చేసిన ప్రసంగాన్ని బాపూజీ విన్నారు. అది ఆయనపై ఎంతగానో ప్రభావం చూపి, ప్రజా ఉద్యమాల్లో పాల్గొనేలా ప్రేరేపించింది. 'దోపిడీ రహిత సమాజం, కుల భేషజాలు లేని వ్యవస్థ, ప్రాంతీయ అసమానతలు లేని ప్రజాస్వామ్యం' తన ఆశయాలుగా ప్రోది చేసుకున్నారు. రాజకీయ పదవులకన్నా, తాను నమ్మిన సిద్ధాంతాలకే బాపూజీ కట్టుబడి ఉన్నారు. వెట్టిచాకిరి చేసే పన్నెండు కులాల శ్రామికులను సమీకరించి రజాకార్లకు, దేశ్‌ముఖ్‌లకు, భూస్వాములకు వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటా ఎగురవేశారాయన.

ఒకవైపు నిజాం వ్యతిరేక పోరాటాలు సాగిస్తూనే మరో వైపు క్రిమినల్ లాయర్‌గానూ పేరు ప్రఖ్యాతులు గడించారు. రైతాంగ సాయుధ పోరాటంలో నిర్బంధానికి గురైన నాయకులకు పార్టీలకు అతీతంగా ఉచిత న్యాయ సహాయం చేశారు. విస్నూర్ దేశ్‌ముఖ్‌పై హత్యాయత్నం కేసు, హుస్నాబాద్ బాంబు కేసు, కమ్యూనిస్టు యోధులు నల్ల నర్సింహులు, ఆరుట్ల రామచంద్రారెడ్డి, 'నయా జిందగీ' సంపాదకుడు ఆచార్య జె.ఎస్. శర్మపై బనాయించిన కుట్ర కేసులను వాదించి గెలిచారు. బాపూజీ కాంగ్రెస్‌వాది అయినా కమ్యూనిస్టులపై మోపిన కేసులను వాదించేందుకు హైదరాబాద్ నుంచి భువనగిరి, జనగామాలకు తరచూ వెళ్తుండేవారని ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకుడు జైని మల్లయ్యగుప్తా గుర్తు చేసుకుంటారు.

నాటి హైదరాబాద్ రాష్ట్రంలోనూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ బాపూజీ కీలక భూమిక పోషించారు. ఎంపీగా, ఉపసభాపతిగా, మంత్రిగా, సహకారోద్యమ నేతగా, బహుజన నాయకునిగా, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారునిగా రాష్ట్ర ప్రజలకు బహుముఖమైన సేవలందించారు. 1952లో ఆసిఫాబాద్ స్థానం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతర కాలంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి నాలుగుసార్లు విధానసభకు ఎన్నికయ్యారు. రాష్ట్రానికి సంజీవయ్య ముఖ్యమంత్రి కావడంలో కింగ్‌మేకర్ పాత్ర పోషించారు బాపూజీ. రెండు దఫాలు కేబినెట్ మంత్రిగా పనిచేశారు. తెలుగు నేలపై సైకిల్ యాత్ర, పాదయాత్రలకు శ్రీకారం చుట్టింది ఆయనే. 1961లో మూసీ నదికి వరదలు వచ్చినప్పుడు అక్కడి ప్రజలకు భరోసా ఇచ్చేందుకు మూసీ పరీవాహక ప్రాంతంలో దాదాపు 220 మైళ్ల దూరం పాదయాత్ర చేశారు.

1953లో వెనుకబడిన కులాల స్థితిగతులను అధ్యయనం చేయడానికి నెహ్రూ ప్రభుత్వం నియమించిన 'కాకా కాలేల్కర్ కమిటీకి ఆంధ్రప్రదేశ్ బీసీ కులాల సమస్యలను నివేదించారు. 1971లో నాటి కర్ణాటక సీఎం డి.దేవరాజ్‌తో కలిసి బెంగళూరులో అఖిల భారత బీసీ మహాసభ నిర్వహించారు. ఆ సభకు ప్రధాని ఇందిరను ముఖ్య అతిథిగా ఆహ్వానించి, జాతీయ బీసీ కమిషన్ నిర్మాణానికి ఆమె నుంచి వాగ్దానం తీసుకున్నారు. నానాటికీ అంతరించిపోతున్న చేతివృత్తులను పరిరక్షించేందుకు సహకార సంఘాల ప్రణాళికను రూపొందించారు. 1969లో తన మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ తొలితరం ఉద్యమానికి ఊపిరి పోశారు. మలితరం ఉద్యమంలో అన్ని పార్టీలనూ ఏకతాటి పైకి తెచ్చే ప్రయత్నం చేశారు. 96 ఏళ్ల వయసులోనూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పోరాడారు. తెలంగాణ గడ్డమీద పుట్టి, దేశ చరిత్ర పుటలకెక్కిన మహానుభావులలో ఒకడిగా బాపూజీ చిరస్మరణీయుడు.

○ ప్రొ. వంగర భూమయ్య
పాలమూరు యూనివర్సిటీ

(నేడు కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి)

యాభై ఏళ్ల ఆదివాసీ ఉనికి పోరు!

1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ధి కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చటంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ ప్రక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయి.

ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవడంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా బలపడుతున్నారు లంబాడాలు. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాలయాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళ్లుగా అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.



అక్కడితో ఆగక, ఆదివాసులనూ వారి సంస్కృతి సంప్రదాయాలనూ రక్షించడానికి భారత రాజ్యాంగంలో చేర్చబడిన ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలోనికి క్రమేణా ప్రవేశించి ఆదివాసులకు చెందాల్సిన ఏజన్సీ భూములను ఆక్రమిస్తున్నారు. గత కొన్నేళ్ళుగా ఆదివాసీ సంస్కృతిపై దాడి చేసే విధంగా సేవాలాల్, సంకీమాత, తుల్జాభవానీ, ధానూనాయక్ లాంటి పేర్లతో ప్రభుత్వాలను బెదిరించి ఆదివాసులకు చెందాల్సిన కేంద్ర, రాష్ట్ర నిధులను వాటి ఉత్సవాలకు నిర్లజ్జగా తరలిస్తున్నారు. ఉత్తర భారతదేశంలో అగ్రకులాల వారు నిర్వహించుకునే పండుగలను తమవిగా నిర్వహిస్తూ ఇక్కడి వారిని తప్పుదోవ పట్టిస్తున్నారు. యావత్ ఆదివాసీ సమాజ ఆరాధ్య దైవాలైన ప్రకృతి వనదేవతలు, ఆదివాసీ ఆడబిడ్డలైన సమ్మక్క సారలమ్మ జాతర కమిటీలలో కూడా ప్రవేశించగలిగేంత నిర్ణయాత్మకశక్తిగా మారారు. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రంలోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు డిసెంబర్ 9, 2017న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి.

ఆ తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందంతో ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు అధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదు.

తెలంగాణ రాష్ట్రంలోనైనా ఆదివాసులు ఆత్మగౌరవంతో భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా అభివృద్ధి చెందుతారని ఆశపడితే, ఇక్కడా భంగపాటే ఎదురైంది. ఆదివాసులకు దక్కాల్సిన న్యాయమైన 4శాతం రిజర్వేషన్‌తో పాటు, 5వ షెడ్యూల్ చట్టాలను కఠినంగా అమలుచేసి ఆదివాసులను రక్షించాల్సిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఈ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు సమస్య తీవ్రతపై స్పందించకుండా కాలం గడుపుతున్నాయి. ఇదే కొనసాగి, రాబోయే కాలంలో మరికొన్ని సంచార కులాలు ఎస్టీ జాబితాలో చేరితే యావత్ ఆదివాసీ తెగల మనుగడే ప్రశ్నార్థకమవుతుంది.

ఈ భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని డిసెంబర్ 9, 2025నాడు ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. అలాగే లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించుటకై సెప్టెంబర్ 28న జరిగే 'ఆదివాసీల ధర్మయుద్ధం మహాసభను జయప్రదం చేయాలని సమస్త ఆదివాసీ ప్రజానీకానికి పిలుపునిస్తున్నాం.

■ చుంచ రామకృష్ణ
ఆదివాసీ 9తెగల ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షుడు

ఆర్టీసీలో కొలువుల మేళా

- ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ
- రీజియన్ పరిధిలో భర్తీ కానున్న 130 డ్రైవర్, 66 మెకానికల్, 10 ఇతర పోస్టులు
- సుదీర్ఘ కాలం తర్వాత కొత్త ఉద్యోగాల భర్తీ
- అక్టోబరు 8 నుంచి దరఖాస్తుల స్వీకరణ 7

వెల్లివిరియని పర్యాటకళ



ఘనమైన చరిత్రతో పాటు అద్భుతమైన ప్రాకృతిక అందాలను సొంతం చేసుకున్న జిల్లా ఓరుగల్లు. ఆదిమానవుల నుంచి రాచరికం వరకు ఎన్నో కట్టడాలు ఇక్కడ సాక్షీభూతంగా కనిపిస్తాయి. విశ్వవిఖ్యాత వారసత్వ సంపదకు నెలవుగా ఓరుగల్లు విలసిల్లుతోంది. అయితే ఆ స్థాయిలో పర్యాటకం మాత్రం అభివృద్ధి చెందడం లేదు. మౌలిక సదుపాయాలకు నోచుకోవడం లేదు. దీంతో దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దీంతో ఓరుగల్లు టూరిజం బ్రాండ్ వ్యాల్యూ ఆశించినంతగా ఆదరణ పొందడం లేదు. ఉమ్మడి జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రకటనలు నీటిమూటలే అయ్యాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తరహాలో వ్యవహరిస్తోంది. ఎంపిక చేసిన కొన్ని పర్యాటక ప్రాంతాలకు మాత్రమే నిధులిస్తున్న ప్రభుత్వం.. మిగతా వాటి విషయంలో శీతకన్ను వేస్తోంది. దీంతో ఆ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. 'సెప్టెంబరు 27' ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, వాటి దయనీయ స్థితిపై ప్రత్యేక కథనం....

- కొత్త జిల్లాల్లో ఇప్పటికీ ఏర్పాటు కాని టూరిజం ఆఫీసులు
- సిబ్బంది కొరతతో కొరవడుతున్న పర్యవేక్షణ
- అభివృద్ధికి నోచని పర్యాటక ప్రాంతాలు
- ఉమ్మడి జిల్లాలో పలు దర్శనీయ స్థలాలు
- నిత్యం వేల సంఖ్యలో పర్యాటకుల రాక
- అయినా పర్యాటకాభివృద్ధిలో వెనుకబాటు
- నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవం

హనుమకొండ, సెప్టెంబర్ 26 (ఆంధ్రజ్యోతి): కాకతీయుల కాలం నాటి ఎన్నో అపురూప ప్రాచీన కట్టడాలు.. ప్రకృతి రమణీయతను పంచే సరస్సులు.. మనసులను ఓలలాడించే జలపాతాలు.. చరిత్రకు ఆనవాళ్లుగా నిలిచిన కళాఖండాలు.. సుప్రసిద్ధ దేవాలయాలు.. ఎన్నో ఉమ్మడి జిల్లాకు మణిహారాలుగా వెలుగొందుతున్నాయి. అనేక పర్యాటక ప్రాంతాలకు నిలయమైన ఉమ్మడి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు నిత్యం వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. హనుమకొండలోని వేయిస్తంభాల గుడి, పద్మాక్షి దేవాలయం, ఐనవోలు, ములుగు జిల్లాలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, అందాలొలికించే లక్నవరం సరస్సు, బొగత జలపాతం, మహబూబాబాద్ జిల్లాలోని పాండవుల గుట్టలు, వరంగల్‌లోని భద్రకాళి దేవాలయం,


నిధుల లేక నీరసిస్తున్న టూరిజం రంగం

వరంగల్ కోట తదితర ప్రదేశాలు మొదటి స్థానంలో ఉన్నాయి. ఎటొచ్చి పర్యాటకాన్ని అభివృద్ధి చేసే ప్రోత్సాహమే ప్రభుత్వం నుంచి లేదు. దర్శనీయ స్థలాల్లో కనీస సౌకర్యాలు లేక సందర్శకులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంది.

టూరిజం ఆఫీసులు ఏవీ?

రాష్ట్ర ఆవిర్భావం అనంతరం బీఆర్ఎస్ హయాంలో జిల్లాల విభజన జరిగింది. కానీ నేటికీ ఈ జిల్లాల్లో పర్యాటక శాఖ కార్యాలయాలు ఏర్పాటు కాలేదు. జిల్లాల పునర్విభజన (మిగతా 7లో..)





వేధిస్తున్న నిధుల లేమి

పర్యాటక శాఖ తీవ్ర నిధుల కొరతను ఎదుర్కొంటోంది. పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ఎలాగో ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదు. ఉమ్మడి జిల్లాలో యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి, సమ్మక్క, సారలమ్మ జాతర, లక్నవరం, పాకాల పర్యాటక ప్రాంతాలకు మాత్రమే నిధులు విడుదలవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని మరే పర్యాటక ప్రాంత అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఒక్క పైసా కూడా రావడం లేదు. దీనితో జిల్లా పర్యాటక శాఖ ఉనికి నామమాత్రంగా మిగిలిపోతోంది.

చేతులెలా వచ్చాయో..

కన్నబిడ్డలను హతమార్చిన కసాయి తల్లి

- ఒకరికి ఏడాదిన్నర, మరొకరికి ఐదేళ్లు..
- తొమ్మినెలల కిందట చిన్న కుమారుడిని సంపులో వేసి హత్య
- తాజాగా పెద్దకుమారుడి మెడకు నైలాన్ తాడు బిగించి..
- భర్తపై అనుమానం, విభేదాలతోనే అఘాయిత్యం
- నారాయణపురంలో నివ్వెరపరుస్తున్న అమానవీయ ఘటన



నిందితురాలు శిరీష



హత్యకు గురైన ఇద్దరు చిన్నారులు మనీష్‌కుమార్, నిహాల్ (ఫైల్)

కేసముద్రం, సెప్టెంబర్ 26 (ఆంధ్రజ్యోతి) : పిల్లలకు చిన్నదెబ్బ తగిలితేనే తల్లి ప్రాణం విలవిలలాడిపోతుంది. అలాంటిది ఎవరూ ఊహించని విధంగా నవమాసాలు మోసి కనిపెంచిన తల్లి కర్కశత్వంతో తన కన్నబిడ్డలను చంపింది. తానూ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని, ముందుగా పిల్లలను చంపేందుకు సిద్ధపడింది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురంలో గురువారం బాలుడి హత్య మిస్టరీ వీడిపోయింది. హత్యకు గురైన మనీష్‌కుమార్(5)తో పాటు తొమ్మిదినెలల క్రితం చిన్న కుమారుడిని కూడా ఆమే హత్య చేసినట్టు తేలింది. మహబూబాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రాత్రి రూరల్ సీఐ సర్వయ్య వెల్లడించిన వివరాల ప్రకారం... వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంఖానిపేటకు చెందిన శిరీష, నారాయణపురానికి చెందిన పందుల ఉపేందర్ ఏడేళ్ల క్రితం ప్రేమించి, పెళ్లి చేసుకున్నారు. ఈ దంపతులకు ముగ్గురు కుమారులు మనీష్‌కుమార్ (5), మోక్షిత్, నిహాల్ (చనిపోయేనాటికి-ఏడాదిన్నర) సంతానం. కాగా, మోక్షిత్‌కు ప్రస్తుతం మూడేళ్ల వయస్సు ఉంటుంది. ఆమె భర్త ఉపేందర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. శిరీష టెన్త్ వరకు చదువుకుంది. ఇంటివద్దే ఉంటోంది. అయితే భర్త ఉపేందర్ (మిగతా 6లో..)



అమ్మవారి శోభాయాత్రలో కళాకారుల విన్యాసాలు

వైభవంగా అమ్మవారి శోభాయాత్ర

- పైడిపెల్లిలో మార్మోగిన ఆధ్యాత్మిక సందడి
- అబ్బురపరిచిన కళాకారుల విన్యాసాలు

7

శేష వాహనంపై ఊరేగిన భద్రకాళి

- రాజరాజేశ్వరి లలిత మహా త్రిపురసుందరిగా దర్శనం
- ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ పోచంపల్లి పూజలు



రాజరాజేశ్వరి లలిత త్రిపుర సుందరీగా భద్రకాళి అమ్మవారు

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రసిద్ధ భద్రకాళి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఐదో రోజు శుక్రవారం ఉదయం 4 గంటలకు నిత్య పూజతో నిత్యాహ్నికం నిర్వహించిన (మిగతా 6లో..)

బీసీల్లో జోష్

- పూర్తయిన 'స్థానిక' రిజర్వేషన్ కసరత్తు
- ఖరారు చేస్తూ జారీ అయిన జీవో
- రిజర్వేషన్లపై నేతల్లో గుబులు
- ఏ స్థానం దేనికి రిజర్వేషన్ అవుతుందోనని ఉత్కంఠ
- 42 శాతం రిజర్వేషన్లతో బీసీలకు గణనీయంగా పెరగనున్న సీట్లు



హనుమకొండ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. కీలకమైన రిజర్వేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు ఖరారు చేస్తూ శుక్రవారం సాయంత్రం జీవో నెంబరు 9ను వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ జారీ చేసింది. ప్రభుత్వ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాశ్ ఈ జీవోను జారీ చేశారు. ఇక దీని ఆధారంగా పంచాయతీ రాజ్‌శాఖ మరో జీవోను కూడా జారీ చేయనున్నది. దీనిని బట్టి పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కానున్నది. త్వరలో ఎన్నికల షెడ్యూల్ కూడా జారీ కానున్నది. దీంతో ఏస్థానం దేనికి రిజర్వు అవుతుందోనన్న గుబులు రేగుతోంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమవుతున్న నేపథ్యంలో బీసీలు పోటీ చేసే స్థానాల సంఖ్య గతంలో కన్నా ఈ సారి రెండింతలు పెరగనున్నది. దీనితో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న బీసీ నేతల్లో ఉత్సాహం తొంగిచూస్తోంది. సీట్ల సంఖ్య పెరుగుతున్నందువల్ల పోటీకి దిగేందుకు కొత్త వారు కూడా రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు.

రిజర్వేషన్ల అనంతరం ఇలా..

హనుమకొండ జిల్లాలో 12 జడ్పీటీసీ స్థానాలు ఉండగా, ఇందులో బీసీలకు 5 స్థానాలు, 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్టీలకు 1 స్థానం, ఎస్సీలకు 2 స్థానాలు రిజర్వేషన్ కానున్నాయి. మిగిలినవి జనరల్ స్థానాల పరిధిలో ఉండే అవకాశం ఉంది. జిల్లాలో 210 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. రిజర్వేషన్ల ప్రకారం బీసీలకు 88, ఎస్టీలకు 13, ఎస్సీలకు 32 రిజర్వు కాగా, మిగతావి జనరల్ స్థానాలుగా ఉండనున్నాయి. వార్డులు 1,986 ఉండగా, వీటిలో బీసీలకు 805, ఎస్టీలకు 115, ఎస్సీలకు 288 రిజర్వుకానున్నాయి. మిగలినవి జనరల్ స్థానాలుగా ఉంటాయి.

బాధ్యతల పంపకం

స్థానిక సంస్థలు, ప్రాదేశిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రయ బాధ్యతలను జిల్లా కలెక్టర్ మొదలు ఎంపీడీవోల వరకు అప్పగించారు. జడ్పీటీసీ స్థానాలను కలెక్టర్, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను ఆర్డీవో, వార్డు రిజర్వేషన్లను ఎంపీడీవోలకు అప్పగించడంతో ఆయా అధికారులు రెండు రోజులుగా కసరత్తు చేసి ఎట్టకేలకు ఖరారు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు కేటాయించిన స్థానాలు మినహా ఇతర సీట్లను జనరల్ స్థానాలుగా కేటాయిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక కుల గణన వివరాలను (మిగతా 6లో..)



'సద్దుల బతుకమ్మ'పై గందరగోళం

తేదీలపై ఏకాభిప్రాయానికి రాని పండితులు



హనుమకొండ కల్చరల్/వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సద్దుల బతుకమ్మ వేడుకపై గందరగోళం నెలకొంది. పండితులు ఒక్కొక్కరు ఒక్కోరకంగా తేదీని చెబుతుండటంతో మహిళలు అయోమయం చెందుతున్నారు. 29న జరుపుకోవాలని ఒకరు, కాదు 30నే జరుపుకోవాలని మరొకరు చెబుతున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఈ నెల 30నే సద్దుల బతుకమ్మ వేడుకకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. సద్దుల బతుకమ్మ వేడుకను ఈ నెల 29న సప్తమి, అష్టమి తిథులతో కూడిన సోమవారం రోజు జరుపుకోవాలని తెలంగాణ అర్చక సమాఖ్య అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ, శ్రీవైష్ణవ పండితుడు గుడిమెల్ల విజయ కుమారాచార్యులు వేర్వేరుగా స్పష్టం చేశారు. ఈ నెల 21వ తేదీన ఆదివారం మహాలయ అమావాస్య రోజు ప్రారంభించుకున్న బతుకమ్మ సంబరాలను 9వ రోజునే ముగింపు పలకాలని సూచించారు. అమవాస్య నుంచి ప్రారంభమయ్యే బతుకమ్మ పండగ తొమ్మిదో రోజు నిమజ్జనం చేయడం తెలంగాణ ప్రాంతంలో సనాతన సాంప్రదాయమని, దానికి శరన్నవరాత్రులతో సంబంధం లేదని వారు స్పష్టం చేశారు. ఈ సాంప్రదాయాన్ని అనుసరించి మహిళా లోకం 29న సద్దుల బతుకమ్మను జరుపుకోవాలని వారు స్పష్టం చేశారు. అనేక మంది వేద పండితులు, పంచాంగ కర్తలు కూడా ఇదే అభిప్రాయాన్ని తెలియజేసినట్లు గంగు ఉపేంద్రశర్మ వివరించారు. కాగా, దసరా విషయంలో అక్టోబరు 2వ తేదీన (గురువారం) జరుపుకోవాలన్నది ఏకగ్రీవ నిర్ణయమేనని వారు స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి సందేహాలకు తావు ఇవ్వకుండా ప్రభుత్వ నిర్ణయంతో సంబంధం లేకుండా మహిళలంతా 29నే సద్దుల బతుకమ్మను నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.



గంగు ఉపేంద్రశర్మ

- 29న జరుపుకోవాలంటున్న వేయిస్తంభాల గుడి ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ
- 30నే జరుపుకోవాలంటున్న భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకుడు శేషు
- ప్రభుత్వ పక్షాన 30న వేడుకకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

30వ తేదీనే జరుపుకోవాలి: భద్రకాళి శేషు



బతుకమ్మ పండుగ భాద్రపద బహుళ అమావాస్య నుంచి ప్రారంభమై అష్టమి వరకు కొనసాగుతుందని, చివరి రోజు సద్దుల బతుకమ్మ పండుగను అష్టమి తిథితో కూడిన మంగళవారం రోజు అనగా ఈ నెల 30న ఆచరించుకోవాలని భద్రకాళి దేవస్థానం ప్రధానార్చకుడు భద్రకాళి శేషు ఆంధ్రజ్యోతికి తెలిపారు. 'తొమ్మిది రోజుల పండుగలో ప్రధాన వేడుక సద్దుల బతుకమ్మ.. ఈ పండుగను సూర్యోదయ సమయంలో అష్టమి తిథి అనుసరించి మహిళలు నిర్వహించుకుంటారు.. అష్టమి తిథి సోమవారం మధ్యాహ్నం ప్రారంభమవుతుంది.. మరుసటి రోజు మంగళవారం (మిగతా 6లో..)

30న సర్కారు ఏర్పాట్లు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పేరిట ఈ నెల 20వ తేదీన విడుదలైన ఒక ప్రభుత్వ ఉత్తర్వులో 30వ తేదీన జరుపుకునే సద్దుల బతుకమ్మ పర్వానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రెండు రోజుల కిందట వరంగల్‌లోని దసరా ఉత్సవ కమిటీ కరీమాబాద్ ట్రస్ట్ భవన్‌లో సమావేశమై సద్దుల బతుకమ్మ వేడుకలను ఈ నెల 30వ తేదీన, విజయదశమి పర్వాన్ని అక్టోబరు 2వ తేదీన నిర్వహించి అదే రోజు రావణవధ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

YASMEEN B.Ed. COLLEGE
Near Waddepally Filterbed, Unikicherla Road, Hanumakonda.
(Approved by NCTE & Affiliated to Kakatiya University)
Cell : 9246895795 & 9246895797

SPOT ADMISSIONS IN TO B.Ed. 2025-2027

It is to inform to all the candidates who have qualified in TG Ed.CET – 2025 and have not taken admission anywhere so far have an opportunity to attend **Spot Admission** in our college on or before **30.09.2025** by 4.00 pm. **along with all the Original Certificates and prescribed fees.**

The following candidates are informed to report immediately on or before **29.09.2025** by 4.00 pm, failing which their admissions will be treated as cancelled and the seats will be allotted to the eligible candidates in the **SPOT ADMISSIONS** as per the guidelines given by the Convener, TG Ed.CET- 2025.

List of Not Reported Candidates

S.No.	Rank	Hallticket No.	Name	Method	Category
1	5253	2525507118	KANAKAM ASHWINI	Biological Science	REG_SC2_OU_GEN
2	9147	2515504176	AMMULA PRAVALIKA	Biological Science	REG_BCD_OU_GEN
3	10846	2525503215	MANDAPURI ANUSHA	Biological Science	REG_BCB_OU_FEMALE
4	11869	2514109374	MOHAMMAD GAFOOR	Biological Science	REG_BCE_OU_GEN
5	13660	2524110265	AJMEERA RAMYA KRISHNA	Biological Science	REG_ST_OU_GEN
6	4626	2514101020	A SRAVANTHI	Mathematics	REG_OPEN_OU_GEN
7	5730	2515506021	MYAKAMALLA ASHWADHA	Mathematics	REG_OPEN_OU_GEN
8	9942	2515504191	TALLAPELLY SUPRAJA	Mathematics	REG_BCB_OU_FEMALE
9	20209	2515504349	CHITYALA POOJA	Mathematics	REG_BCA_OU_FEMALE
10	12443	2524113296	KOTA ASHWINI	Physical Science	REG_BCD_OU_GEN
11	20696	2514308982	MOHAMMAD CHANDINI SULTHANA	Physical Science	REG_BCE_UNR_FEMALE
12	8744	2525503053	GOVINDU SARITHA	Social Studies	REG_OPEN_OU_GEN
13	23779	2514307074	DHARA ANIL	Social Studies	REG_SC3_OU_GEN
14			VACANT		REG_OPEN_OU_GEN
15			VACANT		REG_OPEN_OU_GEN
16			VACANT		REG_OPEN_OU_GEN
17			VACANT		REG_OPEN_OU_GEN
18			VACANT		REG_OPEN_OU_GEN
19			VACANT		REG_OPEN_OU_GEN

Eligibility : As per the guidelines of the TG Ed.CET -2025 Convener.

Sd/-., Secretary



నిద్రలోనే కబళించిన మృత్యువు

బెగ్లూర్‌లో గోడ కూలి భార్య మృతి.. గాయాలతో బయటపడిన భర్త



ఘటనా స్థలంలో లక్ష్మీ మృతదేహం

మహదేవపూర్ రూరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఇంటో నిద్రిస్తున్న దంపతులపై గోడ కూలడంతో భార్య అక్కడికక్కడే మృతి చెందింది. భర్త స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని బెగ్లూర్‌లో గురువారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. బెగ్లూర్ గ్రామంలో మంద లక్ష్మి(40), మంద దుర్గయ్య దంపతులు నివాసముంటున్నారు. వీరిద్దరు కొద్ది రోజులుగా అనారోగ్యం బారినపడి ఇంటి పట్టునే ఉంటున్నారు. ఈ క్రమంలోనే గురువారం అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న లక్ష్మిపై గోడ కూలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. భర్త దుర్గయ్య స్వల్పగాయాలతో బయటపడినట్లు చెప్పారు. రాత్రి ముచ్చటించిన తన భార్య తెల్లవారేసరికి విగతజీవిగా ఉండటాన్ని చూసి దుర్గయ్య కన్నీరుమున్నీరుగా విలపించాడు.

బస్టాండ్ పైకప్పు కూలి కండక్టర్‌కు గాయం



తలపై గాయాలైన కండక్టర్ ఉపేందర్

హనుమకొండ టౌన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ బస్టాండ్‌లోని మరుగుదొడ్ల ప్రాంతంలో వర్షానికి గోడలు తడిసి పైకప్పు కూలిపోయింది. అక్కడే ఉన్న జనగామ డిపోకు చెందిన టి.ఉపేందర్ అనే కండక్టర్ తలపై పైకప్పు పెచ్చులు ఊడిపడడంతో సల్ప గాయాలయ్యాయి. వెంటనే అక్కడ ఉన్న ఆర్టీసీ సిబ్బంది హాస్పిటల్‌కు తరలించి వైద్యపరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. ప్రస్తుతం కండక్టర్ ఉపేందర్ పరిస్థితి నిలకడగా ఉండడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

726 కిలోల గంజాయి ధ్వంసం



గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

వరంగల్ క్రైం, సెప్టెంబర్ 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో వివిధ ప్రాంతాల్లో 18 కేసుల్లో పట్టుబడ్డ రూ.3కోట్ల 63లక్షల విలువ చేసే 726 కిలోల గంజాయిని శుక్రవారం ఈస్ట్‌జోన్ డీసీపీ, డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అంకిత్‌కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారిపేటలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీసెస్‌లో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు డీసీపీ రవి, సీసీఆర్‌బీ ఏసీపీ డేవిడ్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

మందులను కాల్చినందుకు జరిమానా



హిందూస్థాన్ మెడికల్ ఏజెన్సీకి జరిమానా విధిస్తున్న అధికారులు

వరంగల్ కార్పొరేషన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కాలం చెల్లిన మందులను ఇళ్ల మధ్యలో కాల్చినందుకు వరంగల్ నగర పాలక అధికారులు షాపు యజమానికి రూ.25వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ.. నగరంలోని హంటర్‌రోడ్డు 28వ డివిజన్ సంతోషిమాత కాలనీలో కమిషనర్ చహత్ బాజ్‌పాయ్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా హిందుస్థాన్ మెడికల్ ఏజెన్సీకి సంబంధించిన కాలం చెల్లిన మందులు రోడ్డు పక్కన కాల్చివేయడం గమనించారు. ఆ షాపు యజమానిని పిలిచి విచారించగా కాలం చెల్లిన మందులని వెల్లడించారు. వాతావరణ కాలుష్యం చేసినందుకు రూ.25వేల జరిమానా వేసినట్టు వెల్లడించారు. కాలం చెల్లిన మందులను సంబంధిత కంపెనీకి తిరిగి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేశ్, శానిటరీ సూపర్‌వైజర్ గొల్కొండ శ్రీను, జవాన్ కొత్తకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.



WANTED

★ హన్మకొండ, వెయ్యిస్తంభాల గుడి దగ్గర ఉన్న లగ్జరి ఫర్నిచర్ షాపులో పనిచేయడానికి సేల్స్ గర్ల్స్/బాయ్స్, హెల్పర్ మరియు సూపర్‌వైజర్ కావలెను. సంప్రదించండి: 9347881523, 7095963247

AJW-243513

PLOT FOR SALE

★ HNK-HYD Main Road, Near Bapuji Nagar S/F 180 Yrds (22x73) with old Construction 2 Shutters 3 Rooms Back. Cell.No: 9010858566, 9849018481

AJW-4339

WANTED TEACHERS

★ Wanted Teachers to Teach 1st to 7th Class Maths, Physics, P.E.T, St.Theresa School E/M Nekkonda. Cell.No: 8801802586, 9397696508

AJW-243464

RENT / LEASE

★ ఆఫీస్/బిజినెస్‌కు అనుకూలమైనది 1st ఫ్లోర్ ఆఫీస్ కొరకు అనుకూలమైనది మరియు 3rd ఫ్లోర్ మొత్తం ఖాళీ స్థలం (మీ అవసరానికి తగట్టు ఫర్నిచర్ ఏర్పాటు చేసుకోవచ్చు) ఆఫీస్‌లకు కోచింగ్ సెంటర్‌లకు లేదా చిన్న బిజినెస్ కొరకు అనుకూలమైనది అడ్రస్ : 12-8-244/1, హంటర్ రోడ్ సంతోషిమాత ఆలయం వెనుక, రామన్నపేట, వరంగల్. సంప్రదించండి: 9849404363

AJW-243511

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
9985411677
వరంగల్
9949638376
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9949638376
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

అభివృద్ధి పనులకు నిధులు తీసుకొస్తా..

● వరంగల్ ఎంపీ కడియం కావ్య ● కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం



హనుమకొండ కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కడియం కావ్య

హనుమకొండ కలెక్టరేట్, సెప్టెంబర్ 26 (ఆంధ్రజ్యోతి): వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు అందజేస్తే వాటి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని వరంగల్ ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన రైల్వే, మున్సిపల్, కుడా పరిధిలోని వివిధ అభివృద్ధి పనులపై సంబంధిత శాఖ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. కాజీపేట, హనుమకొండ పరిధిలో రైల్వే వంతెనలు, పైపులైన్‌లు, రోడ్లు, తాగునీటి సమస్య, ఎఫ్‌సీఐ గోదాం, అంబేడ్కర్ భవన్, హనుమకొండ చౌరస్తాలో వరద నీరు నిలవడంతో తలెత్తుతున్న ఇబ్బందులు, భద్రకాళి దేవాలయం వద్ద పార్కింగ్ సమస్య, అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చించారు.

అనంతరం ఎంపీ కావ్య మాట్లాడుతూ.. రైల్వే సంబంధిత అంశాలను, సమస్యలను తన దృష్టికి తీసుకవస్తే రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరిస్తానన్నారు. జిల్లాకు సీజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ మంజూరైందని, ఈ వెల్‌నెస్ సెంటర్ కోసం ప్రభుత్వ భవనం అవసరం ఉందని, త్వరగా బిల్డింగ్ ఇచ్చినట్లయితే ప్రభుత్వం ఉద్యోగులకు, వారి కుటుంబసభ్యులకు అందుబాటులోకి వస్తుందన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. హనుమకొండ చౌరస్తా, అంబేడ్కర్ భవన్ ప్రాంతాల్లో వరద నీరు నిలిచి ఇబ్బందులు ఎదురవతున్నాయని, వాటి పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భద్రకాళి దేవాలయం వద్ద పార్కింగ్ ఇబ్బందులు, న్యూశాయంపేటలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లింపులు, వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటు తదితర అంశాలను ఎమ్మెల్యే ప్రస్తావించారు.

ఈ సమావేశంలో మేయర్ గుండు సుధారాణి, కాజీపేట దర్గా పీఠాధిపతి ఖుస్రూపాషా, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేశ్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

చేతులెలా వచ్చాయో..

(5వ పేజీ తరువాయి)

తనను పట్టించుకోవడంలేదని, ఇతరులతో వివాహేతరసంబంధం కలిగి ఉన్నాడని, తన ముగ్గురు పిల్లలను తన వద్దకు రానివ్వకుండా అత్తామామల వద్దనే ఉంచుతున్నాడని శిరీష కోపం పెంచుకుంది. ఈ నేపథ్యంలో శిరీష ఆత్మహత్యకూ సిద్ధపడింది. అయితే తాను చనిపోతే తన పిల్లలు ఆగం అవుతారని భావించి వారిని చంపిన తర్వాత తానూ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది.

ఈ క్రమంలోనే ఈ ఏడాది జనవరి మొదటి వారంలో శిరీష తన చిన్న కుమారుడు నిహాల్‌ను ఇంటి ఆవరణలోని సంపులో వేసి బయటకు వెళ్లింది. నిహాల్ సంపులో పడడం నానమ్మ మంగమ్మ గుర్తించి వెలికితీసి కాపాడింది. అనంతరం జనవరి 15న మళ్లీ నిహాల్‌ను ఇంటి ఆవరణలోని సంప్‌లో పడేసింది. దీంతో ఆ చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు. అయితే ప్రమాదవశాత్తూ ఘటన జరిగిందని అందరూ భావించడంతో ఎవరూ పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. ఆ తర్వాత జూలై 30న రాత్రి



నిందితురాలి అరెస్టు చూపుతున్న పోలీసులు

పెద్దకుమారుడు మనీష్‌కుమార్ మెడపై కత్తితో శిరీష దాడి చేయగా, ఎవరు చేశారనేది తేలలేదు. ఆ తర్వాత తాజాగా బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేనిది చూసి మళ్లీ మనీష్‌కుమార్ మెడకు నైలాన్ దారాన్ని (నాడ) బిగించి ఊపిరి ఆడకుండా చేసి చంపింది. ఈ క్రమంలో అనుమానంతో శిరీషను పోలీసులు విచారించగా తానే ఇద్దరు పిల్లలను హతమార్చానని ఒప్పుకున్నట్లు సీఐ వివరించారు. దీంతో గ్రామంలో తొమ్మిదినెలల క్రితం ఖననం చేసిన నిహాల్ మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. నానమ్మ మంగమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో శిరీషను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ తెలిపారు. ఆయన వెంట ఎస్‌ఐ మురళీధర్‌రాజ్ ఉన్నారు. కాగా, శిరీష బండారం బయటపడటంతో రెండో కొడుకు మోక్షిత్(2) ప్రాణాలతో మిగిలిపోయాడు.

నా భార్యను కఠినంగా శిక్షించాలి

కన్నపిల్లలిద్దరినీ కనికరం లేకుండా హత్య చేసిన తన భార్య శిరీషను చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని భర్త పందుల ఉపేందర్ కోరాడు. నా ఇద్దరు పిల్లల హత్యలో ఏ మాత్రం ఆమెపై అనుమానం రాకుండా వ్యవహరించిందని, నా చిన్నకుమారుడిని సంప్‌లో వేసి ప్రమాదంగా చిత్రీకరించిందని తెలిపాడు. 'రెండు నెలల క్రితం పెద్దకుమారుడిపై కత్తితో దాడి చేసిన సమయంలోనూ తనకేం తెలియదన్నట్లుగానే నటించింది.. పిల్లలను ఎందుకు చంపావని అడిగితే సరిగా సమాధానం ఇవ్వడం లేదు.. కుటుంబ సమస్యలుంటే పెద్దల మధ్య చర్చించి పరిష్కరించుకోవచ్చు.. ఏ తల్లి చేయని తప్పు చేసింది.. నా పిల్లలను అలా చంపుతుందని ముందుగానే ఊహించి ఉంటే కాపాడుకునేవాన్ని..' అని రోదిస్తూ తెలిపాడు.

బీసీల్లో జోష్

(5వ పేజీ తరువాయి)

జిల్లా అధికారులకు అందజేసింది. రిజర్వేషన్లను ఏవిధంగా చేపట్టాలనే సూచనలను కలెక్టర్లకు వివరించింది. 2011 జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు చేపట్టినా కులగణన ఆధారంగా బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసినట్టు సమాచారం. జీవో 9 ప్రకారం ఇప్పటికే ఖరారు చేసిన రిజర్వేష్ల ఆధారంగా మహిళలకు 50 శాతం స్థానాలు కేటాయించనున్నారు. వీరికి డ్రా పద్ధతిలో సీట్లు ఖరారు చేసే అవకాశం ఉంది.

రొటేషన్ తకరారు

2019 తర్వాత వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్ అయినందువల్ల రిజర్వేషన్ల ఖరారు విషయంలో సమస్య వచ్చి పడింది. ఈ సమస్య రాష్ట్రంలో ఎక్కడా లేదు. జిల్లా పేర్లు మారిపోయినందువల్ల కొత్త జిల్లా కింద తీసుకుంటారా? లేక పాత జిల్లాగా పరిగణిస్తారా? అనేది సందిగ్ధం వీడలేదు. దీనితో బీసీల రిజర్వేషన్లను మొదటి రోటేషన్ ప్రకారమా లేక రెండ రొటేషన్ మేరకా..? అనే విషయంలో స్పష్టత రావలసి ఉంది. దీనిపై ప్రభుత్వ అధికారులు కసరత్తు చేస్తున్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ స్థాయితో దీనిపై నిర్ణయం తీసుకోనున్నారు.

కేయూ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా నిరంజన్

కేయూ క్యాంపస్ సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కేయూ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కేయూ వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్ రెడ్డి, తదితరులు అభినందించారు.

కేయూ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ రాధిక

కేయూ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా బయోటెక్నాలజీ విభాగం కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.రాధిక నియమితులయ్యారు. రాధికను ఏడాదికి కాలానికి నియామిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాధికను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

స్టూడెంట్స్ అఫైర్ డీన్‌గా ఇస్తారీ

కాకతీయ యూనివర్సిటీ స్టూడెంట్స్ అఫైర్ డీన్‌గా జువాలజీ విభాగం ప్రొఫెసర్ మామిడాల ఇస్తారీ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ఉత్తర్వులు విడుదల చేశారు. కాగా, ఇస్తారీని డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, ప్రొఫెసర్లు అభినందించారు.

కేయూ ప్రీ పీహెచ్‌డీ పరీక్షల రీ షెడ్యూల్

కేయూ క్యాంపస్ సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కేయూ సోషల్‌సైన్స్, సైన్స్, ఆర్ట్స్, లా, ఇంజనీరింగ్, ఫార్మసీ, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, ఎడ్యుకేషన్ విభాగాల ప్రీపీహెచ్‌డీ పరీక్షలను రీషెడ్యూల్ చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ పోడేటి శ్రీనివాస్‌లు శుక్రవారం ప్రకటించారు. ఇటీవల ప్రకటించినట్లుగా అక్టోబరు 16, 18 తేదీలకు బదులుగా అక్టోబరు 22, 25వ తేదీలకు మారుస్తున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు క్యాంపస్ ప్రిన్సిపాల్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

'సద్దుల బతుకమ్మ'పై గందరగోళం

(5వ పేజీ తరువాయి)

మధ్యాహ్నం ముగుస్తుంది.. అష్టమి తిథి రోజునే దుర్గాష్టమి పూజ కూడా నిర్వహిస్తారు.. సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకునే అష్టమి రోజే జగన్మాతైన భద్రకాళి అమ్మవారు జన్మదినోత్సవం కాబట్టి అమ్మవారికి దుర్గాష్టమి పూజను నిర్వహించి సద్దులతో వేడుక జరిపే సంప్రదాయం కొన్ని సంవత్సరాల నుంచి కొనసాగుతోంది.

ఈ ప్రాంతంలో భద్రకాళి అమ్మవారిని బతుకమ్మ, భద్రమ్మ, భద్రకాళి, జగన్మాత అనే పేర్లతో పిలుస్తారు.. పువ్వులతో పూజ చేస్తూ సద్దులతో నైవేద్యం పెడుతూ జరుపుకునే పండుగ సద్దుల బతుకమ్మ.. ఈ పండుగను 30వ తేదీ మంగళవారం నాడే జరుపుకోవాలి..'అని భద్రకాళి శేషు విశ్లేషించారు.

శేష వాహనంపై ఊరేగిన భద్రకాళి



అమ్మవారి సన్నిధిలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

(5వ పేజీ తరువాయి)

అనంతరం ప్రధానార్చకుడు భద్రకాళి శేషు నేతృత్వంలో అమ్మవారిని రాజరాజేశ్వరి లలిత మహా త్రిపుర సుందరిగా అలంకరించి భక్తుల దర్శనానికి ఏర్పాటు చేశారు. అమ్మవారిని పూజించిన వారికి అష్టైశ్వర్యాలు కలుగుతాయని భద్రకాళి శేషు తెలిపారు. స్కందమాత నవరాత్రికల్పాన్ని అనుసరించి ఉదయం అమ్మవారికి పల్లకీసేవ నిర్వహించి, సాయంత్రం శేష వాహనంపై ఉత్సవ మూర్తిని ఊరేగించారు. పంచమి పర్వదినం సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కాగా, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ - రేవతి దంపతులు, వాగ్దేవి విద్యాసంస్థల అధినేతలు చందుపట్ల దేవేందర్‌రెడ్డి, వాణిదేవి, వాహినిదేవితో పాటు కుందూరు రవీందర్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. శుక్రవారం కావడంతో అమ్మవారి దర్శనానికి వేలాది భక్తులు తరలివచ్చారు. నవరాత్రుల్లో భాగంగా వేద పారాయణంతో మారుతి యాగం, శత చండీ యాగం, మహారుద్రయాగం, గణేష్ యాగం, సుందర్శన యాగం, సౌరయాగం, మహాలక్ష్మి యాగం, దశమహా విద్యయాగం, దుర్గాయాగం, సరస్వతి యాగాలు నిర్వహించారు. మధ్యాహ్నం, సాయంత్రం వేలాది మంది భక్తులకు భద్రకాళి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈవో రామల సునిత ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గాదె శ్రవన్‌కుమార్‌రెడ్డి, తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, మోతుక్కారి మయూరి, గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతి, పి.ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్, సిబ్బంది కూచన హరినాథ్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

వరదనీరు నిలువకుండా చర్యలు చేపట్టండి

● వరంగల్ నగర మేయర్ గండు సుధారాణి ● బాలసముద్రంలో ఫ్రీడం పార్క్ పరిశీలన



బాలసముద్రంలో ఫ్రీడం పార్క్‌ను పరిశీలిస్తున్న మేయర్

వరంగల్ కార్పొరేషన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వరద నీరు నిలువకుండా చర్యలు చేపట్టాలని మేయర్ గుండు సుధారాణి కోరారు. హనుమకొండ బాలసముద్రంలోని ఫ్రీడం పార్క్‌ను శుక్రవారం అక్కడి సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తర్వాత రామన్నపేటలో శానిటేషన్, ఇంజనీరింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ఇటీవల నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద నీరు నిలిచే అవకాశాలు ఉన్నాయని, ఆయా ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు వరద నీటిని తొలగించాలన్నారు. ఇండ్ల మధ్యలో నిలిచిన నీటిని జేసీబీల సహాయంతో తరలించాలన్నారు. అదే విధంగా రామన్నపేటలోని వెంకటేశ్వరస్వామి దేవాలయం వెనుక నిలిచిన నీటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఇంకా డ్రైన్‌లలో చెత్త లేకుండా చూడాలన్నారు. ప్రజామరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, శానిటరీ సూపర్‌వైజర్లు, ఏఈలు, డీఈలు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు : కమిషనర్

ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు జరుగుతాయని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చహత్ బాజ్‌పాయ్ అన్నారు. శుక్రవారం వరంగల్ నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. 24, 25, 28, 34, 35, 36 డివిజన్‌లలోని వార్డ ఆఫీస్, డీమార్ట్, సంతోషిమాత టెంపుల్, శివనగర్, చింతల్ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. సంబంధిత పనుల ఎంబీ బుక్‌లను పరిశీలించి ప్రామాణికంగా కొలతలను చూశారు. ఈ కార్యక్రమంలో డీఈ సంతోష్‌బాబు, ఏఈ హబీబుద్దిన్ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కమిషనర్

అవమానం భరించలేక దళిత రైతు ఆత్మహత్య

ఆవు తన పొలంలో మేసిందని మరో రైతు ఆగ్రహం.. కులం పేరుతో దూషించి, దాడి

ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించలేదని బాధితుడి మనస్తాపం

ఈ నెల 16న ఆత్మహత్యాయత్నం.. చికిత్స పొందుతూ మృతి



బొల్లం భిక్షపతి (ఫైల్)

గణపురం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కులం పేరుతో దూషించడమే కాకుండా, భౌతికంగా దాడి చేయడాన్ని తట్టుకోలేక ఓ దళిత రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన భూపాలపల్లి జిల్లా గణపురం మండలం ధర్మారావుపేటలో చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు, గ్రామస్థులు తెలిపిన ప్రకారం... గ్రామానికి చెందిన బొల్లం భిక్షపతి అనే రైతుకు రెండు ఆవులు ఉన్నాయి. పది రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన పూజారి బాబు (బీసీ సామాజికవర్గం) అనే రైతు పొలంలోకి భిక్షపతికి చెందిన ఆవు వెళ్లి మేసింది. ఈ క్రమంలో దానిని చూసిన బాబు వెంటనే అక్కడికి చేరుకుని ఆవును వెళ్లగొట్టాడు. అనంతరం భిక్షపతిని పిలిచి అడగగా, భిక్షపతి తప్పు జరిగింది వాస్తవమేనని ఒప్పుకున్నాడు. అయినప్పటికీ బాబు కోపోద్రిక్తుడై కర్రతో భిక్షపతిపై దాడి చేయడమే కాకుండా కులం పేరుతో దూషించాడు. దీంతో భిక్షపతి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే ఎస్సై పట్టించుకోకపోవడంతో మనస్తాపంతో ఈ నెల 16న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. భిక్షపతికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

ఈ విషయం తెలుసుకున్న మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాదావత్ రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కర్నాటకపు సమ్మయ్య, విద్యావంతుల వేదిక రాదండి దేవేందర్ సంఘటనపై విచారణ చేపట్టారు. ఎంజీఎంకు వెళ్లి కుటుంబసభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద దళిత రైతును కులం పేరుతో దూషించడమే కాకుండా దాడి చేసిన బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎస్సై అశోక్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సందడిగా 2కే రన్, 5కే సైక్లింగ్ పోటీలు



జేఎన్‌ఎస్‌లో 2కే రన్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

వరంగల్ స్పోర్ట్స్ సెప్టెంబరు26(ఆంధ్రజ్యోతి): స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (సాట్) ఆదేశాల మేరకు బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని హనుమకొండ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్‌ఏ) ఆధ్వర్యంలో 2కే రన్‌తో పాటు 5కే సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. శుక్రవారం హనుమకొండ జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియం (జేఎన్‌ఎస్)లో 2కే రన్‌తో పాటు 5కే సైక్లింగ్ పోటీలను డీవైఎస్‌వో అశోక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు బతుకమ్మ విశిష్టత గురించి డీవైఎస్‌వో వివరించారు. అనంతరం క్రీడాకారుల మధ్య హోరాహోరీగా జరిగిన 2కే రన్ పోటీల్లో ఎల్. శివ, రవితేజ, ఆరోగ్యపాల్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. అదే విధంగా 5కే సైక్లింగ్ పోటీల్లో చరణ్‌తేజ్, భార్గవ్, అర్శిత్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. కాగా, విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు అతిథులు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌ఏ కోచ్‌లు శ్రీమన్నారాయణ, నరేందర్, రాయబారపు నవీన్, కూరపాటి రమేష్, ఎండీ. అఫ్జల్, బత్తిని జీవన్‌గౌడ్, దేవిక, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, రాజారపు రమేష్, ప్రభుదాస్, శంకర్, రాజు, డీఎస్‌ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో కొలువుల మేళా

- ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ
- రీజియన్ పరిధిలో భర్తీ కానున్న 130 డ్రైవర్, 66 మెకానికల్, 10 ఇతర పోస్టులు
- సుదీర్ఘ కాలం తర్వాత కొత్త ఉద్యోగాల భర్తీ
- అక్టోబరు 8 నుంచి దరఖాస్తుల స్వీకరణ



హనుమకొండ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో 13 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఉద్యోగ నియమకాలు జరుగబోతున్నాయి. వేయి మంది డ్రైవర్లు, 743 మంది శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) వరంగల్ రీజియన్ పరిధిలో డ్రైవర్లు, మెకానిక్ (శ్రామిక్) పోస్టులు త్వరలో భర్తీ కానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 1,100 డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ పోస్టులను భర్తీ చేయాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో భాగంగా వరంగల్ రీజియన్ పరిధిలోని 9 డిపోల్లో మొత్తం 196 పోస్టులు ఉండగా, 130 డ్రైవర్ పోస్టులు, 66 మెకానిక్ పోస్టులు ఖాళీ ఉన్నట్లు నోటిఫికేషన్‌లో చూపారు. నియామక ప్రక్రియ బాధ్యతను ఆర్టీసీకి కాకుండా పోలీసు నియామక మండలికి అప్పగించారు. దీంతో నోటిఫికేషన్ పోలీసు నియామక మండలి ద్వారానే జారీ అయింది.

డ్రైవర్ పోస్టులు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొత్తం 5 డ్రైవర్ పోస్టుల్లో 1 ఎల్ఆర్ కింద, 4 డీఆర్ కింద భర్తీ చేస్తారు. ములుగు జిల్లాలో మొత్తం 3 పోస్టులను డీఆర్ కింద ఎంపిక చేస్తారు. వరంగల్ జిల్లాలో మొత్తం 29 ఖాళీల్లో 2 ఎల్ఆర్ కింద, 27 డీఆర్ కింద, హనుమకొండ జిల్లాలో మొత్తం 41 పోస్టుల్లో 4 ఎల్ఆర్ కింద, 37 డీఆర్ కింద, మహబూబాబాద్ జిల్లాలో మొత్తం 31 పోస్టుల్లో 3 ఎల్ఆర్ కింద, 28 డీఆర్ కింద జనగామ జిల్లాలో మొత్తం 21 పోస్టుల్లో 2 ఎల్ఆర్ కింద, 19 డీఆర్ కింద నింపుతారు. ఎల్ఆర్ పోస్టులలో స్థానికులనే ఎంపిక చేస్తారు.

శ్రామిక్ పోస్టులు

వరంగల్ రీజియన్‌లోని మొత్తం 66 శ్రామిక్ ఖాళీల్లో భూపాలపల్లి జిల్లా పరిధిలో 3, ములుగు జిల్లాలో 2, వరంగల్ జిల్లాలో 15, హనుమకొండ జిల్లాలో 21, మానుకోట జిల్లాలో 15, జనగామ జిల్లాలో 10 పోస్టులను ప్రత్యక్షంగా నియామకం చేస్తారు.

ఆరు జిల్లాల్లో పోస్టులు

ఆర్టీసీ వరంగల్ రీజియన్ పరిధిలోని ఆరు జిల్లాల్లో మొత్తం 130 డ్రైవర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో ఎల్ఆర్ (లిమిటెడ్ రిక్రూట్ మెంట్-బ్యాక్‌లాగ్) కేటగిరీ కింద 13 పోస్టులను భర్తీ చేయగా మిగతా 117 పోస్టులను డీఆర్ (డైరెక్టు రిక్రూట్‌మెంట్) కింద నింపుతారు. అలాగే శ్రామిక్ (మెకానిక్ డీజిల్, మెకానిక్ (మోటార్ వెహికిల్) పోస్టులు 66 భర్తీ చేయనున్నారు. వీటితో పాటు షీట్‌మెటల్, ఆటో ఎలక్ట్రీషియన్ తదితర మరో 10 ఇతర పోస్టులను కూడా నింపుతారు. వీటన్నిటిని ప్రత్యక్ష నియామకం ద్వారానే ఎంపిక చేస్తారు.

10 ఇతర పోస్టులు

ఇవికాకుండా వరంగల్ రీజియన్ పరిధిలో పది ఇతర పోస్టులను కూడా భర్తీ చేస్తారు. షీట్‌మెటల్-ఎంవిబీబీ/ఆర్‌హెచ్‌జీకి సంబంధించి మొత్తం 4 పోస్టుల్లో వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జనగామ జిల్లాల్లో ఒక్కోక్కటి చొప్పున, అలాగే వరంగల్ జిల్లాలో 1 శ్రామిక్ పేయింటిగ్ పోస్టును, హనుమకొండ జిల్లాలో శ్రామిక్ వెల్డింగ్ పోస్టును, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ జిల్లాలో ఒక్కొక్కటి చొప్పున కట్టింగ్, పీవింగ్ అప్‌హోల్‌స్టర్ పోస్టులను, ములుగు, మహబూబాబాద్ జిల్లాలో ఒక్కోక్కటి చొప్పున మిల్‌రైట్ మెకానిక్ పోస్టులను కూడా ఇదే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తారు.

నియామకాలు ఇలా..

డ్రైవర్ పోస్టులకు పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి. నోటిఫికేషన్ వెలువడిన తేదీ నాటికి 18 నెలలకు తక్కువ కాకుండా హెవీ ప్యాజింజర్ మోటార్ వెహికిల్/ హెవీ గూడ్స్ వెహికిల్, ట్రాన్స్‌పోర్టు వెహికిల్ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలి. 1 నుంచి 7వ తరగతుల వరకు స్టడీ సర్టిఫికెట్లు, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఈడబ్ల్యుఎస్ సర్టిఫికెట్, బీసీ అయితే నాన్ క్రిమిలేయర్ పత్రాలు దరఖాస్తుతో పాటు జతపరచాలి. డ్రైవర్ పోస్టులకు పోటీ పడే అభ్యర్థుల ఎత్తు 160 సెంటీమీటర్ల కన్నా తక్కువ ఉండరాదు. మొత్తం 100 మార్కుల్లో డ్రైవింగ్ పరీక్షకు 60, వెయిటేజీ కింద 40 మార్కులను కేటాయిస్తారు. ఏడు ప్యారామీటర్లలో డ్రైవింగ్ పరీక్ష ఉంటుంది. దీనికి 60 మార్కులు కేటాయించారు. కనీసం 30 మార్కులు సాధించాలి. మూడు, అంతకన్నా ఎక్కువ ప్యారామీటర్లలో కనీస మార్కులు సాధించాలి. లేదంటే ఫెయిల్ అయినట్లే. అభ్యర్థి పదో తరగతి సాధించిన మార్కులు, డ్రైవింగ్ లైసెన్సు రకం, సీనియారిటీని అనుసరించి మార్కులు వేస్తారు. మొత్తం 100 మార్కులకు అర్హత సాధించాలంటే ఓసీ, ఈడబ్ల్యుఎస్ వర్గాలు 50, బీసీలు 45, ఎస్సీలు, ఎస్టీలు 40 శాతం మార్కులు సాధించాలి.

ప్రతిభ ఆధారంగా..

మెకానిక్ (శ్రామిక్) పోస్టులకు సంబంధించి అభ్యర్థి ప్రతిభ ఆధారంగా నియామక ప్రక్రియ ఉంటుంది. ఐటీఐలోఊపిన ప్రతిభ ఆధారంగా 90 మార్కులు, నేషనల్ అప్రెంటిస్‌షిప్, ధ్రువీకరణ పత్రాలకు 10 మార్కులు కేటాయిస్తారు. మొత్తం 100 మార్కుల్లో ఓసీ, ఈడబ్ల్యుఎస్ వర్గాల వారికి 50, బీసీలకు 45, ఎస్సీ, ఎస్టీలకు 40 శాతం మార్కులు రావాలి. ఎస్సీ ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్ వర్గాల వారికి, మాజీ సైనికులకు మూడేళ్ల వయోపరిమితి సడలింపు ఉంటుంది. దరఖాస్తులను అక్టోబర్ 8 నుంచి 28వ తేదీ వరకు .టీటీ్బ్ఞఙుటఛ్జీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు దాఖలు చేయాలి.

13 ఏళ్ల తర్వాత..

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఆర్టీసీలో జరగబోతున్న తొలి నియామక ప్రక్రియ ఇదే. చివరిసారిగా 2012లో డ్రైవర్లు, కండక్టర్లను నియమించారు. ఆ తర్వాత మళ్లీ నియమకాలు జరగలేదు. ఉద్యోగ విరమణలతో భారీగా ఖాళీలు ఏర్పడినప్పటికీ ఉన్న సిబ్బందితోనే ఆర్టీసీ నెట్టుకొస్తోంది. సమీప భవిష్యత్తులో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్‌లు ఉద్యోగ విరమణ పొందుతున్నారు. దీంతో డబుల్ డ్యూటీలు పెరిగి ఇప్పటికే తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. ఇక మరింత భారం మోపితే పరిస్థితి అదుపు తప్పుతుందని డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఖాళీల భర్తీకి ఆర్టీసీ ప్రభుత్వానికి ప్రతిపాదించింది.

అర్హతలు - ప్రక్రియ

డ్రైవర్ వేతనం రూ.20,960-60,080 మధ్య ఉంటుంది. వయసు 22 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. దరఖాస్తు రుసుము ఎస్సీ, ఎస్టీలకు రూ.300, ఇతరులకు రూ.600 కాగా, శ్రామిక్ వేతనం రూ.16,550-45,030. వయసు 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి. దరఖాస్తు రుసుము ఎస్సీ, ఎస్టీలకు రూ. 200, ఇతరులకు రూ.400.

మద్యం షాపుల దరఖాస్తుల్లో

నిబంధనలు పాటించాలి

- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

వరంగల్ క్రైం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వైన్‌షాపుల లైసెన్స్ నవంబర్ 30న ముగుస్తున్నందున (2025-27) రెండేళ్ల కాలవ్యవధికి నూతన మద్యం పాలసీ అమలులో భాగంగా దరఖాస్తులు స్వీకరించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు హనుమకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ఎక్సైజ్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వరంగల్ అర్బన్ జిల్లాలోని 4 ఎక్సైజ్‌స్టేషన్ల పరిధిలో ఉన్న 67 షాపులకు టెండర్లను ఆహ్వానిస్తున్నామన్నారు. టెండర్ల వేయాలనుకునే ఆసక్తిగల దరఖాస్తుదారుడు రూ.3 లక్షల (నాన్ రిఫండబుల్)ను వరంగల్ అర్బన్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి పేరిట డీడీ ద్వారానైనా లేదా ప్రభుత్వ చలాన్ ద్వారానైనా చెల్లించవచ్చున్నారు. రిజర్వేషన్ వ్యక్తులు తప్పనిసరిగా కుల ధ్రువీకరణ పత్రాన్ని దరఖాస్తుతో జతపరిచి ఇవ్వాలన్నారు. 3 పాస్ ఫొటోలు, ఆధార్, పాన్ కార్డులను ఇవ్వాలన్నారు.

హనుమకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 27 వైన్స్ షాపులు ఉండగా, ఎస్టీ-1, ఎస్సీ-5, గౌడ్-4, కాజీపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 15 వైన్స్‌షాపులు ఉండగా ఎస్సీ-3, గౌడ్-6, వరంగల్ అర్బన్ పరిధిలో 12 వైన్స్ ఉండగా, ఎస్సీ-1 గౌడ్-1, ఖిలా వరంగల్ పరిధిలో 13 వైన్స్‌షాపులు ఉండగా ఎస్సీ-1, గౌడ్-4 షాపులను రిజర్వేషన్‌ల్లో భాగంగా ఆయా సామాజిక వర్గాలకు కేటాయించినట్లు తెలిపారు. హనుమకొండ కలెక్టరేట్ సెల్లార్‌లో అక్టోబర్ 18 వరకు సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఆపై వచ్చే నెల 23న అంబేద్కర్‌భవన్‌లో లాటరీ పద్ధతిన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. నోటిఫికేషన్‌కు సంబంధించి ఎలాంటి సందేహాలున్నా.. దరఖాస్తుల స్వీకరణ ప్రాంతంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్‌ను సందర్శించి నివృత్తి చేసుకోవచ్చున్నారు. దరఖాస్తులను కలెక్టరేట్‌తో పాటు హైదరాబాద్ నాంపల్లిలోని అబ్కారీ భవన్, దర్గా రోడ్డులోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో అందజేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్, హనుమకొండ ఎక్సైజ్ సీఐ దర్గాభవాని, వరంగల్ అర్బన్ ఎక్సైజ్ సీఐ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వరంగల్ రూరల్‌లో 57 షాపులకు టెండర్లు

వరంగల్ క్రైం (ఆంధ్రజ్యోతి): వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 57 వైన్‌షాపులకు టెండర్లు నిర్వహిస్తున్నట్లు వరంగల్ రూరల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి.అరుణ్‌కుమార్ తెలిపారు. ఇందులో 22 మద్యం షాపులను ఎస్సీ, ఎస్టీ, గౌడ్‌లకు కేటాయించినట్లు వెల్లడించారు. నర్సంపేట పరిధిలో ఉన్న 22 షాపుల్లో గౌడ్-4, ఎస్సీ-4, ఎస్టీ-1, పరకాల పరిధిలోని 20 షాపుల్లో గౌడ్- 6, ఎస్సీ-2, ఎస్టీ-1, వర్ధన్నపేట పరిధిలోని 15 షాపుల్లో గౌడ్స్-4 షాపులు కేటాయించినట్లు తెలిపారు. దరఖాస్తులను హనుమకొండ ప్రగతినగర్‌లోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే అక్టోబర్ 23న వరంగల్ ఉర్సు రోడ్డులోని నాని గార్డెన్‌లో లాటరీ పద్ధతిలో కలెక్టర్ సమక్షంలో అబ్ధిదారుల వివరాలను ప్రకటిస్తామన్నారు. దరఖాస్తులు (నాన్ రిఫండబుల్) ఫీజు రూ.3లక్షలను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వరంగల్ రూరల్ పేరిట డీడీ తీసి దరఖాస్తుకు జతపరచాలన్నారు. మిగతా వివరాల కోసం దరఖాస్తుల స్వీకరణ కేంద్రంలోని ప్రత్యేక కౌంటర్‌లో సంప్రదించాలని డి.అరుణ్‌కుమార్ పేర్కొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఎన్నికైన సంఘం నూతన కమిటీ సభ్యులు

ఆదివాసీ తెగలకు అండగా ఏటీటీఎస్ఎస్

- ఏటీటీఎస్ఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం కమలామనోహర్

గీసుగొండ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): అటవీ ప్రాంతాలలో ఉంటున్న ఆదివాసీ 9 రకాల తెగలకు ఆదివాసీ తోటి తెగ సేవా సంఘం(ఏటీటీఎస్ఎస్) అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం కమలామనోహర్ అన్నారు. శుక్రవారం జాన్‌పాకలో ఏర్పాటు చేసిన ఆదివాసీ తెగల ఐక్యవేదిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చెంచు, కొలం, తోటి, కొండారెడ్డి తెగలు ఇప్పటికీ విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో పూర్తిగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. ఆదివాసి తోటి తెగల కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఎస్టీ రిజర్వేషన్‌లో అధిక సంఖ్యాకులైన వలసదారులు లంబాడీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ లబ్ధిపొందుతూ ఆదివాసీలకు దక్కకుండా చేస్తున్నారని మండిపడ్డారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే ఏకైక డిమాండ్‌తో సుప్రీంకోర్టులో పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

ఆదివాసీ తోటి సంఘం రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా షెడ్మాకి సంజీవ్, అధ్యక్షుడిగా ఆత్రం కమలామనోహర్, ప్రధాన కార్యదర్శిగా గుర్రం రఘు, ఉపాధ్యక్షుడిగా ఆత్రం జగన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుర్సంగ వేణు, కోశాధికారిగా షెడ్మాకి భిక్షపతి, కార్యదర్శిగా సోయం రమేష్, సహాయ కార్యదర్శులుగా గుర్రాల సమ్మయ్య, సోయం శరత్‌బాబు, సలహాదారులుగా సోయం వెంకటస్వామి, సోయం సాంబయ్య, మడావి రాంచందర్, ప్రచార కార్యదర్శులుగా కుమ్రం సాయి, షెడ్మాకి వీరయ్య, సాంస్కృతిక కారదర్శులుగా ఆత్రం రవిందర్, ఆత్రం పురుషోత్తం, రాష్ట్ర యువ సంఘం కన్వీనర్‌గా షెడ్మాకీ సారయ్యను ఎనుకున్నారు.

గ్రూప్-1లో తోట సోని ప్రతిభ

ఏటీవో ఉద్యోగానికి ఎంపిక



హనుమకొండ చౌరస్తా, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఇటీవల విడుదల చేసిన గ్రూప్-1 తుది ఫలితాల్లో హనుమకొండ టైలర్స్ స్ట్రీట్‌లోని పేద కుటుంబానికి చెందిన తోట జ్యోతి-దామోదర్ పెద్ద కుమార్తె సోని 203వ ర్యాంకు సాధించి అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ (ఏటీవో) కొలువును సాధించారు. కాగా, సోని ఇప్పటికే గ్రూప్-4లో ఎంపికై శాయంపేట మండల కేంద్రంలోని ఎంజేపీ జూనియర్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. దీంతో సోనీ తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు. ఈ మేరకు ఏటీవోగా ఎంపికైన తోట సోని శనివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామకపత్రాన్ని అందుకోనున్నారు.

సీటీవో ఉద్యోగానికి కొడారి గీత ఎంపిక



జఫర్‌గఢ్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్ -1 ఫలితాల్లో జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం ఉప్పుగల్లుకు చెందిన కొడారి గీత కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ (సీటీఓ)గా ఎంపికైంది. పట్టుదలతో చదివి గ్రూప్-1లో ప్రతిభను చాటి 121వ ర్యాంకును సాధించింది. వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్న రైతు కొడారి కనకయ్య-రజిత దంపతుల కుమార్తె అయిన గీత టెన్త్ స్టేషన్‌ఘన్‌పూర్‌లో, ఇంటర్, డిగ్రీ వరంగల్, హైదరాబాద్‌లో చదివింది. 2024-25లో ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో పీజీ పూర్తి చేసింది. యూనివర్సిటీలో ఉంటూ పట్టుదలతో కష్టపడి చదివి పరీక్ష రాసిన గీత తొలి ప్రయత్నంలోనే గ్రూప్-1లో మంచి ర్యాంకు సాధించి సీటీఓగా కొలువు సాధించడం విశేషం.

మునిసిపల్ కమిషనర్‌గా అక్షితారెడ్డి



లింగాలఘణపురం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): టీజీపీఎస్సీ గ్రూప్-1 ఫలితాల్లో జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన చిట్ల రాజేందర్‌రెడ్డి- ఇందిర దంపతుల కుమార్తె అక్షితారెడ్డి గ్రేడ్-1 మునిసిపల్ కమిషనర్‌గా సెలెక్ట్ అయ్యారు. అక్షితారెడ్డి 1-10 వరకు జనగామ ఏకశిల హైస్కూల్‌లో, ఇంటర్ విజ్ఞాన్ జూనియర్ కాలేజీ హైదరాబాద్‌లో, ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ ఫిజిక్స్ హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో చేశారు. సివిల్స్ లక్ష్యంగా ఎక్సెల్ ఐఏఎస్ అకాడమీలో సెంటర్ హెడ్‌గా పనిచేస్తున్న అక్షితారెడ్డి తాజాగా వెలువడిన గ్రూప్-1 ఫలితాల్లో తన సత్తా చాటుకున్నారు.

డీఎస్పీగా ఎంపికైన ఆదిశేషురెడ్డి



అలాగే ఇదే గ్రామానికి చెందిన చిట్ల దేవేందర్‌రెడ్డి- అంజనీదేవి దంపతుల కుమారుడు ఆదిశేషురెడ్డి గ్రూప్-1 ఫలితాల్లో మల్టీజోన్-2లో 91 ర్యాంకును సాధించి డీఎస్పీగా ఎంపికయ్యారు. ఆదిశేషురెడ్డి 1నుంచి6 వరకు జనగామలోని సెయింట్‌మేరీస్‌లో, 7నుంచి10 వరకు హైద్రాబాద్‌లోని బ్రిలియంట్ హైస్కూల్‌లో, ట్రిపుల్‌ఐటీ బాసరలో కెమికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. కాగా సెంట్రల్, స్టేట్ ఎగ్జామ్‌లను రాసిన ఆదిశేషురెడ్డి రైల్వేలో ఉద్యోగం సాధించారు. ఆ తర్వాత వెలువడిన గ్రూప్-2 పరీక్షల్లో తన ప్రతిభను చాటి ఎక్సైజ్ ఎస్సైగా కొలువును సాధించి ప్రస్తుతం వికారాబాద్ జిల్లా తాండూర్‌లో పనిచేస్తున్నారు. తాజాగా వెలువడిన గ్రూప్-1 ఫలితాల్లో మల్టీజోన్ పరిధిలో 91వ ర్యాంకును సాధించి డీఎస్పీ ఉద్యోగానికి ఎంపికయ్యారు.

గ్రూపు-1లో సత్తా చాటిన కల్యాణ్

ఎంపీడీవోగా ఎంపిక - జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ గ్రూపు 1,2,3లో అర్హత




బయ్యారం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ కొలువు సాధించడమంటే ఓ యజ్ఞమే. ఎన్నో ఏళ్లు కష్టపడాల్సి వస్తది. అలాంటిది ఓ యువకుడు ఏకంగా గ్రూపు 1,2,3,4 ఫార్మెట్లలో అన్ని పరీక్షలు రాసి, ర్యాంకులు సాధించాడు. తాజాగా వెల్లడైన గ్రూప్-1 ఫలితాల్లో ఎంపీడీవో ఉద్యోగ అర్హత సాధించి, పలువురు ప్రశంసలు పొందాడు నూతనపాటి కల్యాణ్. ఈ అరుదైన ఘట్టానికి మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి గ్రామం వేదికగా నిలిచింది.

గంధంపల్లి గ్రామానికి చెందిన నూతనపాటి శ్రీనివాస్‌రావు-సునీత దంపతులది వ్యవసాయ కుటుంబం. వీరికి ఒక్క కుమారుడు కల్యాణ్ సంతానం. శ్రీనివాస్‌రావు చాలాకాలం క్రితం గుండె సంబంధిత వ్యాధితో చనిపోగా, సునీత ఐకేపీలో వీవోఏగా పనిచేస్తూ కుమారుడిని చదివిస్తూ వచ్చింది. పదో తరగతి వరకు మానుకోటలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో కల్యాణ్ విద్యనభ్యసించాడు. ఇంటర్ విద్య హైదరబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాల్లో పూర్తి చేశాడు. 2019లో నోబుల్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన కల్యాణ్ అనంతరం హైదరాబాద్‌లో ఉంటూ 4 ఏళ్లుగా గ్రూప్స్, సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్నాడు. ఈ క్రమంలోనే తొలిసారి 2023లో గ్రూప్స్ రాసిన కల్యాణ్ గ్రూపు-4లో ఉత్తీర్ణత సాధించి, మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో రెవెన్యూ శాఖలో ల్యాండ్ లిటికేషన్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మరోపక్క గ్రూప్స్, సివిల్స్‌కు కూడా ప్రిపేర్ అవుతూవచ్చాడు.

ఈ క్రమంలోనే 2024లో టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్స్ 1,2,3 పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాడు.ఆరు మాసాల క్రితం వచ్చిన గ్రూప్-2 ఫలితాల్లో 194వ ర్యాంకు సాధించి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్‌వో)గా ఉద్యోగ అర్హత పొందాడు. గ్రూప్-3లో సైతం 384వ ర్యాంక్ సాధించి సీనియర్ ఆడిటర్ (ఎస్ఏ)గా ఉద్యోగ అర్హత సాధించాడు. తాజాగా వెలువడిన గ్రూప్-1 ఫలితాల్లో 605 ర్యాంక్ సాధించి ఎంపీడీవోగా ఉద్యోగ అర్హత పొందాడు.

డిప్యూటీ కలెక్టర్‌గా బంధనపల్లి యువకుడు



ఇల్లందుల రాకేష్

రాయపర్తి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బంధనపల్లి గ్రామానికి చెందిన ఇల్లందుల రాకేష్ గ్రూప్ -1 ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యాడు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన ఇల్లందుల నర్సయ్య భాగ్యమ్మ దంపతుల కుమారుడు రాకేష్ పదో తరగతి వరకు స్థానిక కొత్తూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివాడు. అనంతరం డీఆర్డీఏ ద్వారా హన్మకొండలోని ఎస్సార్ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్ పూర్తి చేసి గ్రూప్ 4, గ్రూప్ 3 లో సైతం విజయం సాధించాడు. మళ్లీ గ్రూప్ 1 కోసం సాధన చేసి ఫలితాల్లో 491 మార్కులుతో 78వ ర్యాంకు సాధించాడు. నేడు(శనివారం) డిప్యూటీ కలెక్టర్‌గా నియామకపత్రం అందుకోనున్నట్లు తెలిపాడు. ఐఏఎస్ కావడమే తన లక్ష్యమని, దాని కోసం మరింత కృషి చేస్తానని స్పష్టం చేశాడు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన రాకేష్‌ను స్థానికులు, తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

వైభవంగా అమ్మవారి శోభాయాత్ర

పైడిపెల్లిలో ఆధ్యాత్మిక సందడి



శోభాయాత్రలో కాళికామాత విగ్రహం

పోచమ్మమైదాన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 3వ డివిజన్ పైడిపెల్లిలో భద్రకాళి యూత్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. అమ్మవారిని పెద్ద ఎత్తున అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పలు రకాల అమ్మవారి విగ్రహాలు ఏర్పాటు చేసి శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ జన్ను షీబారాణి, కాంగ్రెస్ నాయకుడు జన్ను అనిల్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై యాత్రను ప్రారంభించారు. యాత్రలో ఏర్పాటు చేసిన అమ్మవారు, కాళికామాత రూపంలో ఉన్న విగ్రహాలు ఎంతో ఆకట్టుకున్నాయి. డప్పు చప్పుళ్లు, భజనల మధ్య వైభవంగా, జాతరను తలపించేలా ఊరేగింపు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చిన కళాకారులు వివిధ రూపాలలో అమ్మవారి అలంకరణలో వైవిధ్యమైన ప్రదర్శనలు చేశారు. నిప్పుతో, డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ చూపరులను మంత్రముగ్ధుల్ని చేశారు. పెద్ద ఎత్తున బాణసంచా పేలుస్తూ జాతరను తలపించేలా రకరకాల విన్యాసాలతో అలరించారు. అనేక చోట్ల నుంచి ప్రజలు తరలి వచ్చి శోభాయాత్రను వీక్షించారు. కార్యక్ర మంలో ఇట్యాల హరికృష్ణ, ఎల్లావుల లలితాయాదవ్, ఎల్లావుల కుమార్‌యాదవ్, పోతురాజు రాజు, విద్యాసాగర్‌రావు, రతన్, జన్ను రాజయ్య, లింగం మూర్తి, ఆకుల సంపత్, ఆకుల శ్రీనివాస్, ఆకుల సతీష్, ఏనుమాముల సీఐ సురేష్, ఎస్సై రాజు తదితరులు పాల్గొన్నారు.



శోభాయాత్రను ప్రారంభిస్తున్న ప్రముఖులు

వెల్లి విరియని పర్యాటకళ

5వ పేజీ తరువాయి

ఫలితంగా ఉమ్మడి వరంగల్ జిల్లా హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలుగా ఏర్పడ్డాయి. వీటిలో హనుమకొండ జిల్లాలో మినహా మిగతా జిల్లాలో ఇప్పటి వరకు టూరిజం ఆఫీసులు లేవు. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా ఉన్న పూర్వ పర్యాటక కార్యాలయం హనుమకొండ కలెక్టరేట్‌లో కొనసాగుతోంది. కొత్త జిల్లాల పరిధిలో పలు పర్యాటక ప్రాంతాలు అనేకం ఉన్నా అక్కడ టూరిజం ఆఫీసులు లేకపోవడంతో పర్యవేక్షణ, పర్యాటక ప్రాంతాలపై ప్రచారం కరువైంది. ఈ జిల్లాల్లో పర్యాటకాభివృద్ధి కుంటుపడుతోంది.

9 జిల్లాలకు ఒకే అధికారి

బీఆర్ఎస్ హయాంలో పర్యాటకం తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. అంతకు ముందు కాంగ్రెస్ హయాంలో ఎంతో కొంత అభివృద్ధి జరిగింది. జిల్లాలకు నిధులు కూడా విడుదలయ్యేవి. కానీ ఆ తర్వాత బీఆర్ఎస్ సర్కార్ పర్యాటకాన్ని ఏ మాత్రం పట్టించుకోలేదు. రాష్ట్రంలో ఇప్పటికీ మూడు జిల్లాలు హైదరాబాద్, హనుమకొండ, నల్లగొండ జిల్లాల్లో మాత్రమే పర్యాటక కార్యాలయాలు ఉన్నాయి. వీటికి ముగ్గురు అధికారులు ఉండగా, ఒక్కో అధికారి పరిధిలో 9 నుంచి 10 జిల్లాలు ఉన్నాయి. హనుమకొండ కలెక్టరేట్ కేంద్రంగా ఉన్న పర్యాటక కార్యాలయ అధికారి శివాజీ.. వరంగల్ ఉమ్మడి జిల్లాతో పాటు నల్లగొండ ఉమ్మడి జిల్లా బాధ్యతలను కూడా చూస్తున్నారు. 13 ఏళ్లుగా ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాల పరిధిలోని 9 జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాల పర్యవేక్షణను ఆయనే చూస్తున్నారు.

సిబ్బంది కొరత

పర్యాటక శాఖకు చాలినంత సిబ్బంది లేరు. ప్రస్తుతం ఉన్నవారిలో చాలా మంది కాంట్రాక్టు ఉద్యోగులే. జిల్లా పర్యాటక శాఖ కార్యాలయంలో ఉన్న ఏడుగురు ఉద్యోగుల్లో జిల్లా అధికారి, ముగ్గురు అటెండర్లు మినహా మిగతా వారు చాలా ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిపై పని చేస్తున్నారు. ఈ అటెండర్లు కూడా కారుణ్యనియామకాల కింద నియమితులైనవారే. ఉమ్మడి జిల్లా పరిధిలో అనేక ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ వాటి గురించి టూరిస్టులకు వివరించడానికి, వాటి గొప్పతనం, విశిష్టతలను విదేశీ పర్యాటకలు, ఇతర రాష్ట్రాల సందర్శకులకు తెలియచేయడానికి చాలినంత మంది గైడ్లు లేరు. పాండవులగుట్ట, ఖిలా వరంగల్, రామప్ప గుడి వద్ద తప్ప మిగతా ప్రాంతాల్లో గైడ్లు లేరు. వారు కూడా కాంట్రాక్టు పద్ధతిపైనే పని చేస్తున్నారు.

అటకెక్కిన శిల్పారామం

నగర ప్రజలు ఏళ్లుగా ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న శిల్పారామం ఏర్పాటు ప్రతిపాదన అటకెక్కింది. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు కావలసిన శిల్పారామం కలగానే మిగిలింది. హైదరాబాద్ తరహాలో వరంగల్‌కు 16 ఏళ్ల కిందటినాటి కాంగ్రెస్ ప్రభుత్వం శిల్పారామాన్ని మంజూరు చేసింది. ఇందుకోసం రూ.6.50కోట్ల మేర నిధులు కూడా కేటాయించింది. శిల్పారామం ఏర్పాటుకు అవసరమైన స్థలం ఎంపికపై తకరారు ఎడతెగకుండా కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉన్నా ఎంపికలో తీవ్ర జాప్యం జరుగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందువల్ల గతంలో తమ హయాంలో మంజూరైన శిల్పారామాన్ని కనీసం ఇప్పుడైనా ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని అభ్యర్థిస్తున్నారు. శిల్పారామం ఏర్పాటైతే పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. స్థానికంగా చేతి వృత్తుల వారికి పని దొరుకుతుంది.

మూడింటికీ ఒకే అధికారిని నియమించాలి

పర్యాటకం అంటే టూరిజం, కల్చర్, ఆర్కియాలజీతో కూడినటువంటిది. ప్రస్తుతం ఈ మూడు వేరే శాఖల పరిధిలో ఉండడం వల్ల సమన్వయం కొరవడుతోంది. ఫలితంగా పర్యాటకాభివృద్ధి కుంటుపడుతోంది. ఒక ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలు, ఆ ప్రాంత సంస్కృతి, అక్కడి పురావస్తు కట్టడాలు, వస్తువుల పర్యవేక్షణ ఒకే అధికారికి కిందికి తీసుకురావాలన్న అభిప్రాయాన్ని పర్యాటకులు వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు వీటి కోసం జిల్లాకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని కోరుతున్నారు. దీని వల్ల అయా జిల్లాల్లో పర్యాటకం సమగ్రంగా అభివృద్ధి జరిగేందుకు అవకాశం ఏర్పడుతుంది.

ప్రపంచ పర్యాటక దినోత్సవం

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం 10 గంటలకు హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు బతుకమ్మ థీమ్ ప్రదర్శన నిర్వహించనున్నారు. పర్యాటక దినోత్సవంలో భాగంగా హనుమకొండ జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పర్యాటక రంగం మీద నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేస్తారు.

మ్యూజియం తరలింపు ఎప్పుడు ?

రాష్ట్ర పురావస్తుశాఖకు చెందిన మ్యూజియం తరలింపు నత్తనడకన సాగుతోంది. ప్రస్తుతం వరంగల్ నగర పాలక సంస్థ కార్యాలయం వెనుక ఉన్న మ్యూజియంను పర్యాటకుల సౌకర్యార్థం వరంగల్ కోటకు తరలించేందుకు 2015లో కోటకు దగ్గరలోనే భవనాన్ని నిర్మించారు. సుమారు రూ.5కోట్లతో భవనమైతే పూర్తయింది. కానీ అక్కడికి మ్యూజియంను మాత్రం తరలించలేదు. భవనంలో పురావస్తు వస్తువులను ప్రదర్శనకు పెట్టడానికి వీలుగా ప్లాట్‌ఫారాలను, షోకేసులను, ఇతరత్రా ఏర్పాట్లకు సంబంధించిన పనులు మిగిలిపోయాయి. మరో రూ.1 కోటి అవసరమవుతాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను ఇవ్వకపోవడంతో మ్యూజియం పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే చందంగా మారింది. పదేళ్లుగా మ్యూజియం తరలింపు ముందుకు సాగడం లేదు. ఈ భవనం ప్రస్తుతం వరంగల్ కోట సెక్యూరిటీ సిబ్బందికి అవాసంగా ఉపయోగపడుతోంది. కార్పొరేషన్ కార్యాలయం వెనుక ప్రస్తుతం ఉన్న మ్యూజియంకు సరైన దారి లేదు. అసలు ఇక్కడ ఒక మ్యూజియం ఉన్న సంగతి చాలా మందికి తెలియదు.

ఘనంగా నిర్వహించాలి

కొండా లక్ష్మణ్ జయంతిని

రెడ్డికాలనీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించనున్నట్లు భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బత్తుల రమేశ్‌బాబు తెలిపారు. శుక్రవారం రెడ్డికాలనీలోని సంఘం కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల రమేశ్‌బాబు మాట్లాడుతూ.. శనివారం ఉదయం 8 గంటలకు ఏకశిలా పార్కు నుంచి సుబేదారిలోని ఫారెస్ట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుర్రపు రమేశ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బత్తుల రమేశ్‌బాబు తదితరులు



వేడుకల్లో పాల్గొన్న వెలమ సహకార సంఘం సభ్యులు

బ్యాంకాక్‌లో బతుకమ్మ సంబురాలు

వెలమ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వరంగల్ ట్రై సిటీస్ వెలమ సహకార సంఘం ఆధ్వర్యంలో థాయిలాండ్‌లోని బ్యాంకాక్ (పట్టాయా) నగరంలోని మహంకాళీ దేవాలయంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి అక్కడి మహిళలతో ఆడి పాడి తీర్థ ప్రసాదాలు అందజేసి బతుకమ్మ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పిన్నింటి వెంకటేశ్వరరావు, వర్ధినేని రఘుపతిరావు, నెమురుగొమ్ముల రవి, పల్లెపాటి జైపాల్‌రావు, బల్గూరి శ్రీపతి రావు, మాధవరావు, దుర్గారావు, అనిల్‌రావు, జయప్రకాశ్‌రావు, వెంకటేశ్వరరావు, మురళీధర్‌రావు, వినిల్ రవీంద్రరావు, రాజేశ్వరరావుతో పాటు సుమారు 200 మంది పాల్గొన్నారు. కాగా, వేడుక నిర్వహణకు సహకరించిన పట్టాయ విశ్వహిందూ పరిషత్, భారతీయ హిందూ సమాజం బాధ్యులు కున్‌నేయ్, దేవ్‌సింగ్, నరేశ్‌సందర్, అరవింద్‌లకు సంఘం అధ్యక్షుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 24న థాయిలాండ్‌కు వెళ్లిన సంఘం సభ్యులు తిరిగి ఆదివారం వరంగల్ చేరుకోనున్నారు.

ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.శ్రీనివాస్‌రావు ముందస్తు బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, అధ్యాపకులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీదేవి, జ్యోతిర్మయి, సంధ్యారాణి, శోభ, రేవతి, సరిత, జ్యోతి, సువర్ణ, బావన, ఫర్జానా పాల్గొన్నారు.

బతుకమ్మ పాటల రచన పోటీలు

బాలసముద్రం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ పాటల రచన పోటీలను నిర్వహిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షుడు మండల పరశురాములు ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల్లో సాంస్కృతిక, సృజనాత్మకతను ప్రోత్సహించడానికి పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎంతో ప్రాముఖ్యత గల ఈ పండుగను రాష్ట్రవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తేవడానికి బతుకమ్మ పాటలను రచించి పోటీల్లో పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు. పోటీల్లో విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులతో పాటు సర్టిఫికెట్లను ప్రదానం చేయనున్నట్లు పరశురాములు తెలిపారు. పూర్తి వివరాల కోసం సెల్ నంబర్ : 9849208279లో సంప్రదించాలని ఆయన కోరారు.

కాలనీలోని సమస్యలు పరిష్కరించాలి

హనుమకొండ టౌన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): బాలసముద్రంలోని పలు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్‌కు శుక్రవారం బాలసముద్రం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎల్.సీతారాంరెడ్డి వినతి పత్రం ఇచ్చారు. బాలసముద్రం లో ఉన్న వెంటనే డంపింగ్ యార్డును తరలించాలని, బాలసముద్రంలో ఉన్న ఆస్పత్రులకు అనుమతులు ఇవ్వొద్దని, పార్కింగ్ లేకుండా నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, కోదండ రామాలయం సమీపంలో డ్రెయినేజీ కాలువల నిర్మాణం ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి రక్షించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సీహెచ్. రవీందర్‌రెడ్డి, చిట్టిరెడ్డి రాంరెడ్డి, దేవేందర్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకటనారాయణ, సత్యనారాయణ గౌడ్, రావుల కిషన్, సుధాకర్‌రెడ్డి, సాంబరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న బాలసముద్రం అభివృద్ధి కమిటీ సభ్యులు

మాగంటి సునీతకు పుష్పగుచ్ఛం అందజేత

హనుమకొండ టౌన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జరుగుతున్న ఉప ఎన్నికకు గోపీనాథ్ సతీమణి సునీతను బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించారు. శుక్రవారం మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సునీత నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు అందజేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సునిత గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజక వర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, రహమత్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



సునీతకు శుభాకాంక్షలు తెలుపుతున్న వినయ్ భాస్కర్

ఐలమ్మ పోరాటం యువతకు స్ఫూర్తి

» వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

» ఘనంగా వీరనారి జయంతి వేడుకలు

న్యూశాయంపేట, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): పోరాటయోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి యువతకు స్ఫూర్తి అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి ఉత్సవాలను హనుమకొండ హంటర్‌రోడ్‌లోని న్యూశాయంపేట కూడలిలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్‌రెడ్డి, సంధ్యారాణి, 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజుయాదవ్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాచదేవ ట్రస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన వేడుకల్లో చాకలి ఐలమ్మ ఫొటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ ఒక గొప్ప స్ఫూర్తిప్రదాత అని, ఆమె సామాన్య వర్గానికి చెందినప్పటికీ సామాజిక అసమానతలకు, భూదోపిడికి, జమిందారీ శాసనానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఐలమ్మ ధైర్యం, పట్టుదల మనందరికీ ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజుయాదవ్, హనుమకొండ, వరంగల్ ఆర్డీఓలు రాథోడ్ రమేష్, సత్యపాల్‌రెడ్డి, వివిధ కుల సంగాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

● ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా హనుమకొండ హంటర్‌రోడ్ లోని న్యూశాయంపేట కూడలిలో ఉన్న ఐలమ్మ విగ్రహానికి బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మన్నె చంద్రయ్య, రావులకార్ వెంకటేష్, తాడిచర్ల రవి, వెల్దండి మధు, రాములు, గోపి, రామకృష్ణ, చారి, రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



రాంనగర్‌లో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



న్యూశాయంపేటలో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్, ప్రజాప్రతినిధులు

హనుమకొండ చౌరస్తా: చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం హనుమకొండ రాంనగర్‌లోని సీపీఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, బొట్ల చక్రపాణి, ఎల్. దీప, ఎం.రమాదేవి, మంద మల్లేశం, పాపయ్య, కె.సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ టౌన్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, హనుమకొండ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాస్యం వినయ్‌భాస్కర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రవీందర్ రావు, వాసుదేవరెడ్డి, పులి రజినీకాంత్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలపెల్లి రాంమూర్తి, సల్వాజి రవీందర్ రావు, పబ్బోజు శ్రీకాంతాచారి, జేకే శ్రీనివాస్, మహేందర్, ఎం.డి. గౌస్‌ఖాన్, రాజ్‌కుమార్, దేవేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్ : రాంనగర్‌లోని బీసీభవన్‌లో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ టి.విజయలక్ష్మీ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నిరంకుశపాలనపై దండెత్తిన చాకలిఐలమ్మ త్యాగం చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మెంబర్ నాగరాజు, ఓదెల ప్రసాద్, నీలం శివ, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ క్రైం: వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని పరిపాలన విభాగం సముదాయంలో శుక్రవారం చాకలి ఐలమ్మ చిత్రపటానికి అడ్మిన్ అదనపు డీసీపీ రవి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేశ్‌కుమార్, శ్రీనివాస్, ఏవో సంపత్, ఏసీపీ అంతయ్య, జాన్ నర్సింహులు, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట: కాజీపేట ఫాతిమా జంక్షన్‌లో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాజు శ్రీనివాస్, భగవాన్ ఉపాధ్యాయ, కుమారస్వామి, శివాజీ, గణేశ్, యాకుబ్ , రవి, నర్సింగ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కేయూ క్యాంపస్: కేయూ బీసీ సెల్ నేతృత్వంలో ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కేయూ వీసీ కర్నాటి ప్రతాప్‌రెడ్డి నివాళులర్పించారు. రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రంతో కలిసి చాకలి అయిలమ్మ చిత్రపటానికి పూలమాల వేశారు. అలాగే కేయూ మొదటి గేటు వద్ద చిట్యాల చాకలి అయిలమ్మ చిత్రపటానికి తెలంగాణ రజక విద్యార్థి సంఘం కేయూ ఇన్‌చార్జి కొరెపల్లి రాజేశ్ నేతృత్వంలో నివాళులర్పించారు.

మడికొండ: మడికొండలో మణిగిరి రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. రజక సంఘం నేతలు గంగారపు యాదగిరి, నార్లగిరి రమేష్‌తో పాటు రజక కులస్తులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కార్యాలయంలో ఐలమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు

అంబేద్కర్ జీవితమే స్ఫూర్తి

ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు గాలి వినోద్‌కుమార్

వడ్డెపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జీవితాన్ని తాను స్ఫూర్తిగా తీసుకొని స్వయం కృషితో ఎదిగానని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ) రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో గాలి వినోద్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. సీనియర్ జర్నలిస్టు దాసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన అభినందన సభలో గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. జర్నలిస్టుగా ప్రస్థానాన్ని ప్రారంభించి ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని న్యాయ కళాశాలలో ప్రొఫెసర్ పదవిని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంతో అనుభవం గడించాక ఆ పదవికి వాలంటరీ రిటైర్‌మెంట్ ఇచ్చి రాజకీయ క్షేత్రంలో ప్రవేశించినట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను సమాజంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తానని, త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా రథ యాత్ర చేపడుతానని అన్నారు. ఈ అభినందన సభలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, మితయ్యల్‌వార్ రాష్ట్ర నేత టీఎన్ స్వామి, సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురములు, పెండెం వేణుమాధవర్‌రావు, ఆర్.లక్ష్మణ్ సుధాకర్, రౌతు రమేష్‌కుమార్, రామారావు, శ్రీధర్, సదానందంతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్

వీసీ తనిఖీలు

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కాకతీయ వర్సిటీలో శుక్రవారం మధ్యాహ్నం కేయూ వీసీ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రంలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వర్సిటీ పరిపాలన భవనంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఆడిట్ విభాగం పనితీరును పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, కార్యాలయ సిబ్బంది హాజరును పరిశీలించారు. ఇటీవల వర్షాల నేపథ్యంలో కార్యాలయంలో వర్షపు నీరు రావడం, స్లాబ్ నుంచి నీళ్ల కారడాన్ని పరిశీలించారు. ఉద్యోగులకు సంబంధించిన కీలకమైన ఫైళ్ల భద్రతను అడిగి తెలుసుకున్నారు. అయితే ఫైనాన్స్ ఆఫీసర్, డీఆర్ డాక్టర్ ఎమ్డీ హబీబుద్దీన్ వీసీ, రిజిస్ట్రార్‌లు కార్యాలయాన్ని తనిఖీచేసే సమయంలో లేరు. సెలవులో ఉన్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. కార్యాలయ నిర్వహణ, ఉద్యోగుల పనితీరుపై కీలక సూచనలు చేశారు. సక్రమంగా విధులకు హాజరు కావాలని, ఎప్పటికప్పుడు కార్యాలయం పనులు పూర్తి చేయాలని సూచించారు. సమయపాలన పాటించాలని, నిబంధనల మేరకు పనిచేయాలని పేర్కొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

వడ్డెపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): 57వ డివిజన్ వికాస్‌నగర్‌లో ఇటీవల వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించారు. ఆలయంలో ప్రతిష్ఠించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నుంచి వేంకటేశ్వరస్వామి, భూదేవి, శ్రీదేవితోపాటు ద్వారపాలకుల రాతి విగ్రహాలను కమిటీ అధ్యక్షుడు పులి వీరారెడ్డి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మందడి యాదగిరిరెడ్డి, పంచవేణి గోపాల్‌రావు, చదువు వెంకటరమణారెడ్డి, నైనకంటి జనార్ధన్‌రెడ్డి, శ్యాంసుందర్ తదితరులు పాల్గొని విగ్రహాలను కొలిచారు. శనివారం సాయంత్రం 4 గంటలకు ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు పులి వీరారెడ్డి తెలిపారు. కాలనీ వాసులు విగ్రహాలకు స్వాగతం పలకాలని కోరారు.

మత్తడి పడిన సోమిడి చెరువు



మత్తడి పోస్తున్న చెరువు

కాజీపేట, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రెండురోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సోమిడి చెరువుకు జలకళవచ్చింది. శుక్రవారం కురిసిన వర్షంతో సోమిడి చెరువుకు మత్తడి పడింది. చుట్టుపక్కల గ్రామస్థులు మత్తడిని సందర్శించారు. చేపలుపట్టేందుకు జాలరులు చెరువు వద్దకు వచ్చారు. నీటి ఉధృతి పెరిగితే జరిగే ప్రమాదాలను గమనించిన స్థానిక ఇన్‌స్పెక్టర్ వై.సుధాకర్ రెడ్డి పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు. నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రదేశాలకు స్థానికులు వెళ్లకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు.

ఉద్యోగులకు పండుగ అడ్వాన్స్ ఇవ్వాలి

వరంగల్ మెడికల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ పండుగ అడ్వాన్స్ ఇవ్వాలని కోరుతూ శుక్రవారం డీఎంహెచ్‌ఓ కార్యాలయ సూపరింటెంటెంట్‌కు ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్‌ఖన్నా, ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేశ్ మాట్లాడుతూ.. లక్షల రూపాయలు జీతం పొందే పర్మినెంట్ కార్మికులకు రూ. 25వేల అడ్వాన్స్ ఇస్తున్నప్పుడు ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ దసరా పండగ అడ్వాన్స్ రూ.20వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూర సంపత్ పటేల్, జన్ను కోర్నేలు తదితరులు పాల్గొన్నారు.

దర్గాలను పూడ్చి వేయడం దుర్మార్గం

వడ్డెపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో ముస్లింలకు సంబంధించిన దర్గాలను పూడ్చివేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ మైనారిటీ సెల్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎమ్డీ నయీమొద్దీన్ దుయ్యబట్టారు. శుక్రవారం హనుమకొండలోని అలంగీర్ మసీదులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొడంగల్‌లోని మూడు ఖబరస్థాన్‌లను, అషురఖానా (పీర్లకొట్టం)ను రోడ్డు విస్తరణ పేరుతో ధ్వంసం చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మసీదులు, ఖబరస్థాన్‌ల మరమ్మతులకు, నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని ధ్వంసం చేయడం తగదని అన్నారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు మౌలానా సయ్యద్ అయూబ్ ఖాస్మీ, మునవర్ ఖాస్మీ, అఫీజ్, మహ్మద్ మంజూర్, నయీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు. కొడంగల్‌లో ఖబరస్థాన్‌లను ధ్వంసం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకో వాలని తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ తాజోద్దీన్ డిమాండ్ చేశారు.



మీడియాతో మాట్లాడుతున్న నయీమొద్దీన్

మారథాన్‌ను జయప్రదం చేయాలి

నగరవాసులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి విజ్ఞప్తి

హనుమకొండ సిటీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): క్రెడాయి, తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నవంబరు 23న నగరంలో నిర్వహించే 'హాఫ్ మారథాన్'లో పాల్గొని జయప్రదం చేయాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి నగర వాసులను కోరారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలో క్యాంపు కార్యాలయంలో ఆయన మారథన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. క్రెడాయి, తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్‌తో పాటు వరంగల్ రన్నర్స్ అసోసియేషన్ సౌజన్యంతో మారథాన్ నిర్వహణ ఉంటుందని వివరించారు. యువతలో సంపూర్ణ ఆరోగ్య అవగాహన, చైతన్యం థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ చారిత్రక నేపథ్యాన్ని ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రపంచానికి మరోమారు చాటి చెప్పే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, క్రెడాయి సంస్థ వరంగల్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, రజినీకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాఖమూరి అమరేందర్, సంయుక్త కార్యదర్శి వెంకటమల్లారెడ్డి, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ పొద్దుటూరి రక్షిత్‌రెడ్డి, తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమ జగన్ మోహన్‌రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులు సాంబారి రవి, చరణ్, సరస్వతి, డాక్టర్ కొల్లా సుధాకర్, డాక్టర్ తులసీ, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లలితా త్రిపుర సుందరిగా అమ్మవారు

అమ్మవారిని దర్శించుకున్న మేయర్, ఎమ్మెల్యే

హనుమకొండ కల్చరల్: చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం 5వ రోజుకు చేరుకున్నాయి. సుప్రభాతం, మంగళవాయిద్య సేవ అనంతరం నిత్యాహ్నికం, చోడచోపచార పూజలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి ప్రీతికర పంచమి తిథిని అనుసరించి లలితా మహా త్రిపుర సుందరిగా అలంకరింపజేశారు. మేయర్ గుండు సుధారాణి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి- నీలిమా దంపతులు, రవీందర్‌రెడ్డి దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. యాగశాలలో గణపతి నవగ్రహ రుద్ర హోమం, మహా సుదర్శన యాగాన్ని నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో అమ్మవారి భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ చేశారు. రాత్రి పరమేశ్వర్ శిష్య బృందంతో బతుకమ్మ నృత్య ప్రదర్శన, సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. అదేవిధంగా నగరంలోని ప్రసిద్ధ పద్మాక్షి ఆలయంతో పాటు భద్రకాళి ఆలయంలో పెద్ద సంఖ్యలో పోటెత్తారు.



అమ్మవారి సన్నిధిలో మేయర్ సుధారాణి, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

కాజీపేట : కాజీపేట 47వ డివిజన్ పోచమ్మగుడి కాలనీ సమస్యలు పరిష్కరిస్తానని, కాలనీకి వాటర్ పైప్‌లైన్, సీ సీ రోడ్డు మంజూరు చేస్తున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోచమ్మగుడి కాలనీవాసులు కాలనీ అభివృద్ధిపై ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం సమర్పించారు. స్థానిక నాయకులు సలహామేరకు కాలనీ వాసులు అ న్ని సౌకర్యాలు సమకూర్చుతామని ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, నాయకులు సిరిల్ లారె న్స్ కాలనీ అధ్యక్షుడు మర్యాల కృష్ణ, అరుంధతి మాదిగ కుల సంఘం అధ్యక్షుడు సిలువేరు విజయ భాస్కర్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !

పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.

సంప్రదించగలరు : హన్మకొండ

Hanamkonda ACO - 9985410935,
Hasanparthy SR - 9059882000,
Hanamkonda - 9704361601
Parkal SR- 7396327489,
Kazipet SR - 8519926489 ACM - 9985411664



దసరా పండుగ వస్తుందనగానే రకరకాల పిండి వంటలు చేసుకుంటూ ఉంటాం. ఒక్కో ప్రాంతంలో ఒక్కో వంటకం ప్రాశస్త్యంలో ఉంటుంది. మనం కూడా వాటిని ప్రయత్నించవచ్చు. ఎప్పటిలా కాకుండా ఈ పండుగ రోజున విభిన్నంగా ఆస్వాదించాలనుకునేవారి కోసమే ఈ రుచులు...

విజయదశమికి వెరైటీగా..

పాల పాయసం (కేరళ)



కావాల్సిన పదార్థాలు

బాస్మతి బియ్యం- అర కప్పు, చిక్కటి పాలు- ఒక లీటరు, పంచదార- ఒక కప్పు, యాలకులు- నాలుగు, కుంకుమ పువ్వు రేకులు- అయిదు, నెయ్యి- రెండు చెంచాలు, జీడిపప్పు- కొద్దిగా, బాదం పలుకులు- కొన్ని, కిస్‌మిస్‌లు- కొన్ని, ఉప్పు- చిటికెడు

తయారీ విధానం: బాస్మతి బియ్యంలో నీళ్లు పోసి రెండుసార్లు కడగాలి. స్టవ్ మీద కుక్కర్ పెట్టి అందులో మూడు కప్పుల నీళ్లు, కడిగిన బాస్మతి బియ్యం వేసి కలపాలి. మూతపెట్టి రెండు విజిల్స్ వచ్చే వరకు ఉడికించి దించాలి. కుక్కర్ చల్లారాక మూత తీసి బాస్మతి అన్నాన్ని గరిటెతో మెత్తగా మెదపాలి. స్టవ్ మీద మందపాటి గిన్నె పెట్టి పాలు పోసి బాగా మరిగించాలి. తరువాత అందులో బాస్మతి అన్నం మిశ్రమాన్ని వేసి బాగా కలుపుతూ పావుగంటసేపు ఉడికించాలి. ఆపైన పంచదార, యాలకుల పొడి, కుంకుమ పువ్వు రేకులు వేసి కలపాలి. పంచదార కరిగిన తరువాత పాయసం గిన్నెను స్టవ్ మీద నుంచి దించాలి. స్టవ్ మీద చిన్న గిన్నె పెట్టి నెయ్యి వేసి కరిగించాలి. అందులో జీడిపప్పు, బాదం పలుకులు, కిస్‌మిస్‌లు వేసి దోరగా వేయించి పాయసంలో కలపాలి. చివరగా చిటికెడు ఉప్పువేసి కలిపితే రుచికరమైన పాల పాయసం రెడీ!

దెహరోరి (ఛత్తీస్‌ఘర్)



కావాల్సిన పదార్థాలు

బియ్యప్పిండి- ఒక కప్పు, పెరుగు- ఒక కప్పు, బేకింగ్ సోడా- అర చెంచా, బొంబాయి రవ్వ- రెండు చెంచాలు, పంచదార- ఒక కప్పు, యాలకుల పొడి- అర చెంచా, నూనె- తగినంత, జీడిపప్పు పలుకులు- కొన్ని, బాదం పలుకులు- కొన్ని

తయారీ విధానం: వెడల్పాటి గిన్నెలో బియ్యప్పిండి, బేకింగ్ సోడా, బొంబాయిరవ్వ, యాలకుల పొడి, పెరుగు వేసి అరగ్లాసు నీళ్లు పోసి బాగా కలపాలి. ఆపైన గిన్నెమీద మూతపెట్టి నాలుగు గంటలు నాననివ్వాలి.

- స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో చక్కెర వేసి కొన్ని నీళ్లు చిలకరించి వేడిచేయాలి. గులాబ్‌జామ్ పాకంలా రానివ్వాలి.
- స్టవ్ మీద మూకుడు పెట్టి సగానికిపైగా నూనె పోసి వేడిచేయాలి. బియ్యప్పిండి మిశ్రమాన్ని చెంచాతో తీసుకుంటూ నూనెలో బోండాల మాదిరి వేయాలి. ఇవి దోరగా వేగిన తరువాత వాటిని తీసి పంచదార పాకంలో వేయాలి. పావుగంట తరువాత బోండాలన్నీ పూర్తిగా పాకం పీల్చుకుని దెహరోరీలు తయారవుతాయి. వీటీ మీద జీడిపప్పు, బాదం పలుకులు చల్లి సర్వ్ చేయడమే.

ఈ రైతు బిడ్డ.. డీఎస్పీ



చిన్నప్పటి నుంచీ ఒకటే ఆశయం... ఉన్నత హోదా అలంకరించాలని. ఆ దృఢ సంకల్పమే ఆమెను లక్ష్యం వైపు నడిపించింది. కుటుంబ కష్టాలు... ప్రతికూల పరిస్థితులు... ఇవేవీ ఆమె అవరోధంగా భావించలేదు. చదివింది ప్రభుత్వ పాఠశాలలో అయినా... అకుంఠిత దీక్షతో అనుకున్నది సాధించారు. **మండ్ల కవిత**... ఇటీవల విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో 480వ ర్యాంకు సాధించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా ఎంపికయ్యారు. ఒక పేద రైతు బిడ్డ సాధించిన ఈ అపురూప విజయం 'నవ్య' పాఠకుల కోసం...

మండ్ల కవిత స్వస్థలం... వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని శానాయపల్లి. ఆమె తండ్రి మండ్ల నాగయ్య. తల్లి పార్వతమ్మ. వీరికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు. కవిత రెండో కూతురు. పెద్ద కూతురు విజయలక్ష్మికి పెళ్లయింది. కుమారుడు సాయితేజ సివిల్స్‌కు సన్నద్ధమవుతున్నాడు. వ్యవసాయమే ఆధారమైనా... పిల్లలను ఉన్నత చదువులు చదివించాలనుకున్నారు నాగయ్య. పంటపై వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో... వ్యవసాయ పనులతో పాటు జేసీబీ ఆపరేటర్‌గా కూడా పని చేశారు. ప్రస్తుతం గ్రామంలోనే పాల వ్యాపారం చేస్తున్నారు. కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో కవిత విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలోనే సాగింది. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివారు. పదో తరగతిలో 9.7 జీపీఏతో ఉత్తీర్ణత సాధించి మండల స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. 2020లో బాసర ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. 9.32 సీజీపీఏ సాధించారు.

వారి కష్టానికి ఫలితం: కవిత

"మమ్మల్ని చదివించడానికి మా నాన్న అహర్నిశలూ కష్టపడ్డారు. వ్యవసాయంతోపాటు ఇతర పనులు కూడా చేశారు. ఆ కష్టం వృథా కాకూడదని, నాపై అమ్మానాన్న పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలని అనుకున్నాను. బాగా చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో ముందుకు వెళ్లాను. ట్రాన్స్‌కోలో ఏఈగా ఉద్యోగం వచ్చినా... కచ్చితంగా సివిల్స్‌లో ఉద్యోగం సంపాదించాలనే ఉద్దేశంతోనే కోచింగ్‌కు వెళ్లాను. నాకు వచ్చిన మార్కులతో ఏ ఉద్యోగం వచ్చినా చేయడానికి సిద్ధపడ్డాను. ఇప్పుడు డీఎస్పీగా ఎంపికయ్యాను. ఎంతో ఆనందంగా ఉంది. నా కోసం అమ్మానాన్నలు పడ్డ కష్టానికి ఫలితం ఈ విజయం."

చిన్ననాటి కల...


2014లో పాఠశాల వార్షికోత్సవంలో కవిత ఉపన్యాసానికి... ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి.జనార్దన్‌రెడ్డి ముగ్ధులయ్యారు. 'పెద్దయ్యాక ఏమవుతావు' అని ఆయన అడిగితే... 'కలెక్టర్ అవుతా' అంటూ ఆమె సమాధానం చెప్పారు. అదే లక్ష్యంతో పట్టుదలగా చదివారు. సివిల్స్‌కు సన్నద్ధం అవుతున్న క్రమంలో టీజీ ట్రాన్స్‌కోలో ఏఈగా ఎంపికయ్యారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని శ్రీరంగాపురం ఏఈగా పని చేశారు. అంతటితో ఆమె సంతృప్తి చెందలేదు. మళ్లీ గ్రూప్ వన్ కోసం ఎనిమిది నెలలు సెలవు పెట్టి తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందారు. చివరకు ఆమె కష్టం ఫలించింది. ఇటీవల విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో 480వ ర్యాంకు (బీసీ-ఏ విభాగంలో పదో ర్యాంకు) సాధించారు. డీఎస్పీగా అర్హత పొందారు. తమ కూతురు డీఎస్పీగా ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉందంటూ ఆమె తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.



● **నోముల రవీందర్‌రెడ్డి**, మహబూబ్‌నగర్

వేడుక

నేడు వేపకాయల బతుకమ్మ



బతుకమ్మ వేడుకల్లో ఏడో రోజున (శనివారం) నాడు బియ్యం పిండిని వేయించి, బెల్లం కలిపి వేపకాయ ఆకారంలో చేసిన వంటను చేసి గౌరమ్మకు నివేదిస్తారు. కాబట్టి 'వేపకాయల బతుకమ్మ' అంటారు. చేమంతి, గునుగు, రుద్రాక్ష తదితర పూలను ఏడు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

నైవేద్యం: వేయించిన బియ్యం పిండి, బెల్లం కలిపి చేసిన వంటకం

దుర్గా నవరాత్రులు



నేటి అలంకారం

శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి

ఆశ్వయుజ శుద్ధ పంచమి, శనివారం

శరన్నవరాత్రి మహోత్సవాల్లో ఈ రోజు శ్రీ లలితా త్రిపురసుందరీదేవిగా విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ దర్శనమిస్తారు. త్రిపురాత్రయంలో లలితాదేవి రెండో శక్తి. దేవీ ఉపాసకులకు ఈ తల్లి ముఖ్యదేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపం ఆమెది. లక్ష్మీ సరస్వతులు ఇరువైపులా ఉండి వింజామరలు వీస్తుండగా శ్రీచక్ర అధిష్ఠాన శక్తిగా ఆమె కొలువై ఉంటుంది. చెరుకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించి, శివుడి వక్షస్థలంపై కూర్చుని భక్తులకు వరాలిస్తుందనీ, పంచ, దశాక్షరీ మహా మంత్రాధి దేవతగా తనను కొలిచే భక్తుల్నీ, ఉపాసకుల్నీ అనుగ్రహిస్తుందనీ భక్తులు నమ్ముతారు. లలితాదేవి విద్యా స్వరూపిణి. సమస్త సుఖాలు ప్రసాదించే శక్తి స్వరూపిణి అనీ, మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుందనీ భక్తుల విశ్వాసం. లలితాదేవి అనుగ్రహం కోసం సువాసినీ పూజ చెయ్యాలనీ, వివిధ పూలతో, కుంకుమతో అర్చించాలనీ పురాణాలు పేర్కొంటున్నాయి. త్రిమూర్తులు, సకల దేవతలు ఆమెను కొలుస్తారనీ, ఆమెను ఆరాధించిన వారికి ఎల్లప్పుడూ సుఖ సౌఖ్యాలు కలుగుతాయనీ చెబుతున్నాయి.

నైవేద్యం: అల్లం గారెలు, ఐదురకాల తీపి పదార్థాలు
అలంకరించే చీర రంగు: బంగారు వర్ణం
అర్చించే పూల రంగు: వివిధ రకాలు
పారాయణ చెయ్యాల్సినవి: లలితా సహస్రనామం.

తెలంగాణ జ్యుడీషియల్ సర్వీసు పరీక్ష ఫలితాలు ప్రకటించండి

- 2 నెలల్లో జిల్లా జడ్జీలను నియమించండి
- నియామకం తేదీ నుంచే సీనియార్టీ లెక్కింపు
- 2023నాటి రూల్స్ రాజ్యాంగబద్ధమే
- సుప్రీంకోర్టు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో 2023లో జరిగిన జ్యుడీషియల్ సర్వీస్ రిక్రూట్‌మెంట్ పరీక్ష ఫలితాలను ప్రకటించాలని శుక్రవారం సుప్రీంకోర్టు ఆదేశించింది. అర్హత సాధించిన వారిని రెండు నెలల్లోపు జిల్లా జడ్జీలుగా నియమించాలని సూచించింది. 2023నాటి తెలంగాణ స్టేట్ జ్యుడీషియల్ సర్వీస్ నిబంధనలు భవిష్యత్‌లో జరిగే అన్ని నియామకాలకు వర్తిస్తాయని తెలిపింది. వాటి రాజ్యాంగ బద్ధతను ప్రశ్నించలేమని స్పష్టం చేసింది. హైకోర్టు రూపొందించిన ఆ నిబంధనలు రాజ్యాంగంలోని 233 అధికరణ ప్రకారం సరైనవేనని తేల్చింది. తెలంగాణ రాష్ట్ర కోర్టుల్లో ఏడేళ్ల పాటు ప్రాక్టీసు ఉంటేనే జిల్లా జడ్జీ పదవులకు అర్హులని 2023లో హైకోర్టు నిబంధనలు రూపొందించింది. స్థానిక చట్టాలు, భాష, కోర్టు విధానాల్లో సరైన పరిజ్ఞానం ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ నిబంధనలను రూపొందించినట్టు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ టి. వినోద్ కుమార్‌ల ధర్మాసనం ఓ తీర్పులో స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయమూర్తులు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఆగస్టిన్ జార్జి మాసిహ్ విచారించారు. పిటిషన్‌దారుల తరఫున సీనియర్ న్యాయవాదులు మీనాక్షి అరోరా, సాదినేని రవికుమార్‌లు వాదిస్తూ ఒక రకంగా స్థానికులకు రిజర్వేషన్ కల్పించడంలాంటిదేనని చెప్పారు. దాని వల్ల ఇతర అర్హుల పట్ల వివక్ష చూపినట్లవుతుందని తెలిపారు. సీనియర్ న్యాయవాది జి. విద్యాసాగర్ హైకోర్టు వైఖరిని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. 2023 నాటి నిబంధనలను సడలించబోదని తెలిపారు. అయితే ప్రస్తుతానికి మాత్రం ఆ నిబంధనను అమలు చేయకుండా అర్హత సాధించిన వారిని జిల్లా జడ్జీలుగా నియమించేందుకు అభ్యంతరం లేదని తెలిపిందని చెప్పారు. ఈ ఒక్కసారికి మాత్రమే మినహాయింపు ఇవ్వాలని నిర్ణయించిందని తెలిపారు. హైకోర్టు అందించిన సహకార వైఖరిని ప్రశంసించిన ధర్మాసనం దీనిని ప్రత్యేక కేసుగా భావించి ఈసారి అర్హులైన వారిని జిల్లా జడ్జీలుగా నియమించేందుకు అనుమతించింది. ఈ తీర్పు భవిష్యత్ నియామకాలకు వర్తించదని తెలిపింది. నిబంధనలు రూపొందించే అథారిటీగా హైకోర్టుకు ఉన్న హక్కులను గౌరవిస్తామని స్పష్టం చేసింది. భవిష్యత్‌లో జరిగే నియామకాలకు అర్హత సాధించాలంటే తెలంగాణలో ప్రాక్టీసు చేయడం అవసరమని తెలిపింది. సుప్రీంకోర్టు సూచనల మేరకు నియామకాలు జరుగుతున్నందు వల్ల జిల్లా జడ్జీలుగా నియమించిన తర్వాత తమకు బకాయిలు చెల్లించాలని కోరే అధికారం పిటిషన్‌దారులకు ఉండదని తెలిపింది. నియమించిన రోజు నుంచే వారి సీనియార్టీని లెక్కిస్తారని పేర్కొంది. ఇప్పటికే జడ్జీలుగా నియమితులైనవారు వారి కంటే సీనియర్లు అవుతారని తేల్చిచెప్పింది.

ఉగ్ర మూసీ



హైదరాబాద్ చాదర్‌ఘాట్‌లో వరదబాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న దృశ్యం

(మొదటిపేజీ తరువాయి)

శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మి ఆలయ సమీపంలో ఉన్న 55 మందిని గోడే కీ ఖబర్ ప్రాంతంలోని కమ్యూనిటీ కేంద్రానికి తరలించారు. చాదర్‌ఘాట్ కాజ్‌వేపై నుంచి నీరు వెళుతుండటంతో ట్రాఫిక్ జాం ఏర్పడింది. కాజ్‌వేను ఏ క్షణమైనా మూసివేసే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. మూసారంబాగ్ వంతెనపై నుంచి నాలుగు అడుగుల మేర వరద ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిపివేశారు. గోల్నాక మీదుగా ట్రాఫిక్‌ను మళ్లించారు. హుస్సేనీఆలంలోని శివాలయం జలదిగ్బంధంలో చిక్కుకుంది. గండిపేటపై పొద్దుటూరు, చినమంగళవారం వంతెనలు మూసివేశారు. సుల్తాన్‌పూర్-ఆమడపూర్ మధ్య కేతిరెడ్డిపల్లి వద్ద, గండిపేట కల్వర్టు వద్ద, మంచిరేవుల కల్వర్టు వద్ద, రాయల్ ఫంక్షన్‌హాల్ మిలటరీ ఏరియా వద్ద రాకపోకలు నిలిపివేశారు. బాపూఘాట్ వద్ద మూసీ ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. జంట జలాశయాలకు ఎగువ నుంచి 8వేల క్యూసెక్కుల చొప్పున వరద వస్తోంది. హిమాయత్‌సాగర్ ఆరు గేట్లను ఎత్తి 14,446 క్యూసెక్కులను దిగువకు వదిలారు. గండిపేట జలాశయం నుంచి 12గేట్లు ఎత్తి 10,668 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు వాటర్ బోర్డు అధికారులకు రానున్న రెండ్రోజుల పాటు సెలవులు రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. సెలవుల్లో ఉన్నవారు వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు. ఇక హైదరాబాద్‌ను మరోసారి వర్షం ఉక్కిరిబిక్కిరిచేసింది. నగరవ్యాప్తంగా శుక్రవారం ఉదయం నుంచి రాత్రిదాకా పలుచోట్ల భారీగా వర్షం పడింది. జనం ఎక్కువగా ఇంటికే పరిమితమయ్యారు. లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. ఐటీ కారిడార్ పరిధిలోనే 26 ప్రాంతాల్లో రోడ్లు వరదతో చెరువులను తలపించాయి.. భారీ వర్షం కారణంగా బతుకమ్మ కుంట జాతికి అంకితమిచ్చే కార్యక్రమం సహా పలు కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి వాయిదా వేసుకున్నారు. అయితే ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం కల్పించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఐటీ కంపెనీలకు విజ్ఞప్తి చేయడం కొంత మేర ట్రాఫిక్ ఇబ్బందులను నివారించినట్లయింది. ట్రాఫిక్ పోలీసుల సూచన మేరకు ఐటీ కంపెనీలు వర్క్ ఫ్రం హోంకు అనుమతివ్వడంతో ఉద్యోగులు శుక్రవారం ఇళ్ల నుంచే పనులు చేశారు. జిల్లాల్లోనూ పలుచోట్ల వర్షాలు పడ్డాయి. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో 10.2 సెంమీ వర్షపాతం నమోదైంది. సంగారెడ్డి-పటాన్‌చెరు మధ్య జాతీయ



మూసారంబాగ్‌లో జలమయమైన రోడ్డు

రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి: సీఎం

రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని.. ప్రధానంగా నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ మేరకు రాజధానిలో జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరుస వర్షాలతో ఆర్‌అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆర్‌అండ్‌బీ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. కల్వర్టులు, వంతెనలపై నుంచి వరద ప్రవాహం ఉన్నచోట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను అనుమతించొద్దని అధికారులకు స్పష్టం చేశారు. ఎక్కడైనా రోడ్లు కోతకు గురైతే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు. దసరా సెలవులతో రహదారులపై రద్దీ పెరిగిందని.. యువత సరదా కోసం రోడ్ల మీదకు వచ్చి ప్రాణాల మీదకు తెచ్చుకోవొద్దని సూచించారు. భారీ వర్షాల వల్ల ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను మంత్రి పొంగులేటి ఆదేశించారు. వరుస వర్షాలపై మంత్రి పొంగులేటి.. సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జలాశయాల వద్ద సెల్ఫీలు దిగకుండా యువతను నివారించాలని సూచించారు.



కోఠి ఈఎన్‌టీ ఆస్పత్రిలోకి చేరిన వరద నీరు

విషాదాలు..

ఆ వాగు ఉప్పొంగి ప్రవహించి.. దారిని మూసివేయకపోయి ఉంటే తీవ్ర అస్వస్థతకు గురైన ఆ వృద్ధుడు సకాలంలో వైద్యం అంది బతికేవాడేమో! ఆసిఫాబాద్ జిల్లా జన్కాపూర్‌కు చెందిన పవార్ బిక్కునాయక్ (78)కు శుక్రవారం గుండెపోటు వచ్చింది. అతడిని కుటుంబసభ్యులు ఆటోలో ఎక్కించుకొని కెరమెరి ఆస్పత్రికి బయలుదేరారు. మార్గమధ్యలో అనార్‌పల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వాహనం దాటే పరిస్థితి లేకపోయింది. దీంతో బిక్కునాయక్‌ను కొందరు తమ భుజం మీద ఎక్కించుకొని వాగు దాటే ప్రయత్నం చేయగా.. మార్గమధ్యలోనే అతడు ప్రాణాలు విడిచాడు. వరుసగా కురుస్తున్న వర్షాలతో భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం బెగ్లూర్‌లో శుక్రవారం అర్ధరాత్రి ఓ ఇంటిగోడ కూలింది. ఆ శిథిలాలు నిద్రిస్తున్న ఇల్లాలు మంద లక్ష్మిపై పడటంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఇదే జిల్లాలోని కాటారం మండలం దేవరాంపల్లిలో వర్షానికి నేరెళ్ల పోచమ్మ అనే వ్యక్తి ఇల్లు కూలిపోయింది. వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం సుల్తాన్‌పూర్ సమీపంలో కొత్తపల్లి చెరువు అలుగును దాటుతూ కొత్తపల్లికి చెందిన చింతకింది రవి (36), ఎదిరింటి ప్రేమ్ అనే ఇద్దరు కొట్టుకుపోయారు. ప్రేమ్ ఓ చెట్టును పట్టుకొని ప్రాణాలతో బయటపడగా.. రవి గల్లంతయ్యాడు. రంగారెడ్డి జిల్లా జిల్లేడ్ చౌదరిగూడ మండలం గుర్రంపల్లికి చెందిన ఎంకేపల్లి సత్యయ్య (54) ఇంద్రనగర్ శివారులో వాగుదాటేందుకు ప్రయత్నిస్తూ నీళ్లలో కొట్టుకుపోయాడు. కొద్దిదూరంలో చెట్ల పొదలకు తట్టుకున్న సత్యయ్య మృతదేహం కనిపించింది.

ఈఎన్‌టీ ఆస్పత్రిలోకి వరద

కోఠి ఈఎన్‌టీ ఆస్పత్రిలో భారీ వరద నీరు చేరింది. ఆస్పత్రి ఓపీకారిడార్‌లోకి నీరు రావడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. ఆస్పత్రి గేటు వద్ద డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడంతో వివిధ ప్రాంతాల్లోంచి వరదంతా ఆస్పత్రిలోకి చేరింది. దుర్వాసన ఆస్పత్రిలోని వార్డులకు వ్యాపించడంతో వైద్యులు, రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. డ్రైనేజీ నీరు ఆస్పత్రిలోకి పోటెత్తినా జీహెచ్‌ఎంసీ అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ ఆచార్య ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితిపై జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు, హైడ్రా కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదని రోగులు, వారి సహాయకులు వాపోయారు.

శంషాబాద్‌లో విమానాల రాకపోకలకు అంతరాయం

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో వాతావరణం అనుకూలించకపోవడంతో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు విమాన సర్వీసులను దారి మళ్లించారు. జీఎంఆర్ ఎయిర్‌పోర్టు అధికారుల వివరాల ప్రకారం.. ముంబై, కోల్‌కతా, పుణె నుంచి శంషాబాద్‌కు రావాల్సిన ఇండిగో విమానాలను విజయవాడకు దారి మళ్లించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి పలు ప్రాంతాలకు వెళ్లాల్సిన పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. విమాన సర్వీసుల దారి మళ్లింపుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



కోఠి ఈఎన్‌టీ ఆస్పత్రి వద్ద వరద నీరు వెళ్లేందుకు దారి తీస్తున్న దృశ్యం

మరో 2 రోజులు వర్షాలు

బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో మరో 2 రోజులపాటు వర్షాలు కురుస్తాయని.. కొన్ని జిల్లాల్లో అతిభారీగా పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

రిజర్వేషన్ల కేటాయింపు సరిగా లేదు

- కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో ప్రక్రియ మళ్లీ చేపట్టాలి
- సీఎస్‌కు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఫిర్యాదు

కరీంనగర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు స్థానాలను రిజర్వు చేసే ప్రక్రియ కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో సరిగా జరగలేదనే ఆరోపణలు వస్తున్నాయని అధికార కాంగ్రెస్‌కు చెందిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఈ ప్రక్రియను తిరిగి జరిపించాలంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. చొప్పదండి నియోజకవర్గంలోని చొప్పదండి, రామడుగు, గంగాధర, బోయినపల్లి, మల్యాల, కొడిమ్యాల మండలాలు కరీంనగర్ జిల్లాతోపాటు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లోనూ ఉన్నాయి. అయితే జగిత్యాల, కరీంనగర్ జిల్లాల్లో రిజర్వేషన్ల ప్రక్రియలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయం జరగలేదనే ఆరోపణలు వస్తున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.

మద్యం షాపులకు రిజర్వేషన్ల ఖరారు

- గౌడలకు 398, ఎస్సీలకు 262, ఎస్టీలకు 131
- లాటరీ ద్వారా ఎంపిక చేసిన ఆయా జిల్లాల కలెక్టర్లు

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న 2,620 మద్యం దుకాణాల్లో గౌడసామాజిక వర్గంతోపాటు ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల కోటా ఖరారైంది. ఎక్సైజ్‌శాఖ ప్రకటించిన వివరాల ప్రకారం.. గౌడ కులస్థులకు 398, ఎస్సీలకు 262, ఎస్టీలకు 131 చొప్పున మద్యం దుకాణాలు కేటాయించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో ఆయా జిల్లాల కలెక్టర్లు డ్రా పద్ధతిన షాపుల కేటాయింపు పూర్తి చేశారు. కొత్త మద్యం దుకాణాల కోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల కాగా.. రిజర్వేషన్ల ప్రక్రియ కూడా పూర్తి కావడంతో శుక్రవారం నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. అయితే, మొదటి రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్కరూ దరఖాస్తు చేయలేదు.

డీఎస్సీ-2024 స్పోర్ట్స్ కోటా అభ్యర్థుల ఆందోళన

- ఫలితాల వెల్లడిలో ఆలస్యంపై నిరసన

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ-2024 స్పోర్ట్స్ కోటాకు సంబంధించిన సర్టిఫికెట్ల రీ-వెరిఫికేషన్ ఫలితాలు వెల్లడించడంలో జాప్యం జరుగుతోందంటూ అభ్యర్థులు శుక్రవారం ప్రజాభవన్‌లోని ప్రజావాణి వేదిక ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణి ఇన్‌చార్జి జి.చిన్నారెడ్డికి తమ సమస్యను వివరించారు. డీఎస్సీలో 2% స్పోర్ట్స్ కోటా కింద 96 టీచర్ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు 393 మంది క్రీడాకారులు క్వాలిఫై కాగా, అధికారులు 33 మందిని మాత్రమే ఎంపిక చేసి పోస్టింగులు ఇచ్చారని అభ్యర్థులు ఆరోపించారు. ఈ ఎంపిక ప్రక్రియలో అక్రమాలు జరిగాయని, జాతీయ స్థాయి క్రీడాకారులైన తమను పక్కన పెట్టి, జిల్లా స్థాయి క్రీడాకారులను ఎంపిక చేశారని వారు తీవ్రంగా మండిపడ్డారు. ఈ విషయమై అభ్యర్థులు కోర్టును ఆశ్రయించగా, రీ-వెరిఫికేషన్ చేయాలని ఆదేశించింది. దీంతో గత నవంబర్‌లో సర్టిఫికెట్ల రీ-వెరిఫికేషన్ పూర్తయినప్పటికీ, ఇంతవరకు ఫలితాలను వెల్లడించకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫలితాలను వెంటనే వెల్లడించి, క్రీడల్లో మెరిట్ ఉన్న అభ్యర్థులను ఎంపిక చేయాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు.

కట్టా రామచంద్రారెడ్డి దేహాన్ని భద్రపరచండి

- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సుప్రీంకోర్టు ఆదేశం
- కట్టా కుమారుడు రాజా చంద్ర వెల్లడి

న్యూఢిల్లీ, కోహెడ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): అబూజ్‌మడ్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు కట్టా రామచంద్రారెడ్డి మృతదేహాన్ని భద్రపరచాలని సుప్రీంకోర్టు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ ఎన్‌కౌంటర్ బూటకమంటూ ఈనెల 23న ఛత్తీస్‌గఢ్ హైకోర్టులో రామచంద్రారెడ్డి కుమారుడు రాజాచంద్ర రిట్ పిటిషన్ దాఖలు చేయగా దసరా సెలవుల కారణంగా అత్యవసర ప్రాతిపదికన వినేందుకు నిరాకరించిందంటూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టి.. ఛత్తీస్‌గఢ్ హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు కట్టా దేహాన్ని మార్చురీలో భద్రపరచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెల 6కు వాయిదా వేసింది.

నన్ను అరెస్టు చేస్తారా? చేసుకోండి!

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటా
- 280 ఎకరాల మెట్రో భూములపై రేవంత్ కన్ను
- అందుకే కక్ష గట్టి ఎల్‌అండ్‌టీని పంపించేస్తున్నారు:కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : "నన్ను అరెస్టు చేస్తారని కాంగ్రెస్ నేతలు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. రేవంత్‌రెడ్డి పైశాచిక ఆనందం కోసం తనను అరెస్టు చేస్తామంటే.. చేసుకోండి! నేను నిజాయితీకి కట్టుబడి ఉన్నా. అరెస్టులకు భయపడేది లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను అరెస్టు చేసినా.. ప్రజల పక్షాన నిలదీస్తూనే ఉంటా. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకూ వెంటాడుతుంటా" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ మెట్రో నిర్వహణ కోసం ఎల్‌అండ్‌టీకి కేటాయించిన 280ఎకరాల భూములపై సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన సన్నిహితుల కన్ను పడిందని, అందుకే కక్ష గట్టి ఆ సంస్థను వెళ్లగొడుతున్నారని ఆరోపించారు. ప్రజలపై మరో రూ.15వేల కోట్ల అప్పును రుద్దాలని చూస్తున్నారన్నారు. మేడిగడ్డ విషయంలో బీఆర్ఎస్‌ను బద్నాం చేసే అవకాశం ఇవ్వకుండా, తామే మరమ్మతులు చేస్తామని ఎల్‌అండ్‌టీ ముందుకు రావడం వల్లే.. సీఎం ఆ సంస్థపై కక్ష గట్టారని విమర్శించారు. ఎల్‌అండ్‌టీకి అర్హత లేదని చెప్పి నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం టెండర్‌ను తన అనుచరుడైన బాంబులేటి శ్రీనివాస్‌రెడ్డి సంస్థకు కట్టబెట్టారని ధ్వజమెత్తారు. మెట్రోను హస్తగతం చేసుకోవాలన్న నిర్ణయంలో పారదర్శకత లేదని, కనీసం క్యాబినెట్‌లోనూ చర్చించలేదని మండిపడ్డారు. ఓ కార్పొరేట్ సంస్థను రేవంత్‌రెడ్డి ఎలా బ్లాక్ మెయిల్ చేస్తున్నారో నాలుగైదు రోజుల్లో ఆధారాలతో సహా బయటపెడతానని వెల్లడించారు.

15 వేల కోట్ల పెట్టుబడులు 50 వేల ఉద్యోగాలు

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శిల్పారామంలో నేడు టూరిజం కాంక్లేవ్

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి వచ్చే పర్యాటకులకు అద్భుతమైన అనుభూతి కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక శాఖ వడివడిగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా పలు నూతన ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతోంది. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శిల్పారామం వేదికగా శనివారం నిర్వహించే తెలంగాణ టూరిజం కాంక్లేవ్-2025లో వాటిని ఆవిష్కరించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న పలు కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. తెలంగాణ సర్కారు పర్యాటక విధానాన్ని అధ్యయనం చేసిన పలువురు పెట్టుబడిదారులు.. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన హోటళ్లు, వెల్‌నెస్ సెంటర్లు, హాస్పిటాలిటీ ప్రాజెక్టుల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. ఇందులో అనంతగిరి కొండల్లో జెసోమ్ అండ్ జెన్‌మేఘా సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో అత్యాధునిక వెల్‌నెస్‌సెంటర్, ద్రాక్ష పంట నుంచి వైన్ తయారీ యూనిట్, అటవీ ప్రాంతంలో తాజ్‌సఫారీ, మహేంద్ర కంపెనీ ఆధ్వర్యంలో వాటర్ ఫ్రంట్ రిసార్ట్స్, ఫైవ్ స్టార్ హోటల్స్ రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాల్లో జింజర్ హోటళ్ల వంటి ప్రాజెక్టులున్నాయి. నాగార్జున సాగర్‌లో వెల్‌నెస్ రిట్రీట్.. వెడ్డింగ్ డెస్టినేషన్ సెంటర్‌గా బుద్ధవనాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు తైవాన్‌కు చెందిన ఫో గంగ్‌షాన్ సంస్థ సిద్ధంగా ఉంది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో టూరిజం కాంక్లేవ్‌లో ఈ సంస్థలు ఆయా పనులకు సంబంధించి ఒప్పందాలు చేసుకోనున్నాయి. ఫలితంగా పరోక్షంగా సుమారు 50వేల మందికి ఉపాధి లభించనుంది.

అంతర్జాతీయ చిత్ర నగరంగా ....

ప్రపంచ స్థాయి చిత్రాల నిర్మాణ కేంద్రంగా ఇప్పటికే హైదరాబాద్‌కు గుర్తింపు లభించింది. దాన్ని మరింతగా అభివృద్ధిచేసి ప్రపంచ చిత్ర పరిశ్రమకు మరింత స్నేహపూరిత వాతావరణం కల్పించి అత్యధిక చిత్రాలు ఇక్కడే నిర్మించేలా చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా శనివారం ఫిలిం ఇన్ తెలంగాణ పోర్టల్‌ను ప్రారంభించనుంది. ఈ పోర్టల్ ద్వారా సినిమా నిర్మాణాలకు సంబంధించి సింగిల్ విండో అనుమతులు ఇస్తారు. ఇక.. చౌక ధరల్లో మెరుగైన వైద్య సదుపాయం అందుబాటులో ఉండడంతో ప్రపంచం నలుమూలల నుంచి ఇప్పటికే పెద్ద సంఖ్యలో పేషెంట్లు వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రులకు వస్తున్నారు. అలా వచ్చేవారికి వీలుగా రాష్ట్ర సర్కారు 'తెలంగాణ మెడికల్ వాల్యూ టూరిజం (ఎంవీటీ)' పోర్టల్‌ను ప్రారంభించనుంది. హైదరాబాద్‌లోని ప్రముఖ ఆస్పత్రులు, స్పెషాలిటీలు, ప్రముఖ వైద్యులు, బీమా సౌకర్యాలు, వీసా సంబంధిత వివరాలు ఈ పోర్టల్‌లో ఉంటాయి.

హెలికాప్టర్ విహారం.. డబుల్‌డెకర్ బోటు..

పర్యాటకులు సరికొత్త అనుభూతి చెందేందుకు హెలికాప్టర్ టూరిజాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతోంది. ఇందులో భాగంగా తొలుత హైదరాబాద్ నుంచి సోమశిల.. అక్కడి నుంచి శ్రీశైలం వరకు హెలికాప్టర్ సేవలు ప్రారంభిస్తారు. అలాగే.. నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం, శ్రీశైలం నుంచి భద్రాచలం వరకు సీ ప్లేన్ అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. జల విహారాల ప్రోత్సాహంలో భాగంగా హుస్సేన్ సాగర్‌లో 120 సీట్ల సామర్థ్యమున్న డబుల్ డెకర్ బోట్‌ను ప్రారంభించనుంది. ఒకప్పుడు హైదరాబాద్‌కు జీవనాడిగా ఉన్న మూసీనది అసలు పేరు ముచుకుందానది. అందుకే ఆ నది పేరును ఈ బోట్‌కు పెట్టారు. వీటితోపాటు.. తెలంగాణ రుచులను ప్రపంచానికి పరిచయం చేసేందుకు నెదర్లాండ్స్ ప్రభుత్వంతో మన ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. ఇక.. తెలంగాణను సందర్శించే పర్యాటకులకు భద్రత కల్పించేందుకు టూరిస్టు పోలీసుల సంఖ్యను 15నుంచి 90కి పెంచాలని నిర్ణయించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశాల సందర్శనకు వెళ్లేవారు రైళ్లు, బస్సులు, అవసరమైన వాహనాల్లో సాఫీగా ప్రయాణం చేసేందుకు వీలుగా ఐఆర్‌సీటీసీ, ఇతర ట్రావెలింగ్ సంస్థలతో టూరిజం శాఖ ఒప్పందం చేసుకోనుంది. అలాగే డిజిటల్ టూరిజం కార్డ్‌ను అందుబాటులో తేనుంది. ఈ కార్డు ద్వారా రాష్ట్రంలోని వివిధ ఆలయాలు, రవాణా వాహనాలు, హోటళ్లలో రాయితీలు లభిస్తాయి. ఇక రాష్ట్రంలో భారీ కార్యక్రమాల నిర్వహణకు వీలుగా బుక్ మై షోతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోనుంది.

ఫ్యూచర్ సిటీకి రేపు సీఎం భూమి పూజ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్‌సిటీ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం శ్రీకారం చుట్టనున్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ కమిషనరేట్, టీజీఐఐసీ కార్యాలయాల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేస్తారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజనల్ రింగు రోడ్డును కలిపే రేడియల్ రోడ్ల పనులకు కూడా భూమి పూజ చేస్తారు.

నేడు 65 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అందించే దిశగా.. 65 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) సీఎం రేవంత్‌రెడ్డి శనివారం ప్రారంభించనున్నారు. మల్లేపల్లి గవర్నమెంట్ ఐటీఐ కళాశాలలో ఐదు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించి ప్రజాప్రతినిధులు, శిక్షణార్థులు, అధ్యాపకులతో ప్రత్యక్షంగా సంభాషించనున్నారు. నేడు మొత్తం 65 ఏటీసీలు ప్రారంభం కానుండగా.. మరో 51 కేంద్రాలకు కూడా అనుమతులు లభించాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 116 ఏటీసీలు పనిచేయనున్నాయి. 2047 నాటికి ఒక కోటి మంది యువతకు శిక్షణ ఇచ్చి, తెలంగాణను ప్రపంచ స్థాయి వర్క్‌ఫోర్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విద్యా సంవత్సరంలో 3 లక్షల మందికి షార్ట్ టర్మ్ కోర్సులను, ఇరవై వేల మంది వరకు యువతకు లాంగ్ టర్మ్ కోర్సులను అందించాలనే లక్ష్యంతో ముందుకెళ్తోంది.



మాగంటి సునీతను అభినందిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే సబిత,

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత

(మొదటిపేజీ తరువాయి)

ఆమోదంతో అధికారిక ప్రకటన వెలువడింది. జూబ్లీహిల్స్ అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం సునీత తెలంగాణ భవన్‌కు వెళ్లి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సునీత మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్ ఆశయాలను కొనసాగించేందుకు పార్టీ అధిష్ఠానం తనకు అవకాశం ఇచ్చిందన్నారు. ప్రజల ఆశీర్వాదం, పార్టీ శ్రేణుల మద్దతు తనకు ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో పోటీ చేయాల్సి వస్తుందని తాను ఎప్పుడూ అనుకోలేదన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధే ఉప ఎన్నికలో తనను గెలిపిస్తుందన్నారు.

ప్రతి ఓటరును కలిసేలా కార్యాచరణ

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజారిటీతో గెలవబోతున్నామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేటీఆర్, హరీశ్‌రావు, మహమూద్‌అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్ తదితరులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయని, ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మాగంటి గోపీనాథ్‌కు జూబ్లీహిల్స్ ప్రజానీకంలో మంచి పేరుందని, దాన్ని సద్వినియోగం చేసుకోవడంతోపాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల ప్రక్రియపై సుదీర్ఘంగా చర్చించిన కేసీఆర్.. ప్రభుత్వం తీసుకోబోయే చర్యలను నిశితంగా గమనించాలని సూచించినట్లు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నిక ల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని, ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు.

మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తా?

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్
- కాంగ్రెస్ ఓడితే అయిలయ్యదే బాధ్యత
- బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటారా ? అంటూ..
- డీసీసీ అధ్యక్షుడు, మదర్ డెయిరీ చైర్మన్‌పై ఫైర్

యాదాద్రి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మదర్ డెయిరీ ఎన్నికల్లో జిల్లాకు చెందిన కొందరు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నారంటూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నైతిక బాధ్యత వహించి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే సామేల్.. భువనగిరిలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఓ డీసీసీ అధ్యక్షుడు, మదర్ డెయిరీ చైర్మన్ తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే అధికారం మీకు ఎవరు ఇచ్చారంటూ? మండిపడ్డారు. ఏఐసీసీ, టీపీసీసీ, ముఖ్యమంత్రి నుంచి ఆదేశాలు ఉన్నాయా ? అని ప్రశ్నించారు. డీసీసీ అధ్యక్షుడు, చైర్మన్‌కు బీఆర్ఎస్ నేతలతో బంధుత్వం ఉంటే అది వ్యక్తిగతంగా చూసుకోవాలని సూచించారు. అలా కాకుండా అక్రమంగా పొత్తు పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తే అది రాజకీయ వ్యభిచారం చేస్తున్నట్టేనని విమర్శించారు. 11 ఎమ్మెల్యే, రెండు, ఎంపీ స్థానాలు గెలుచుకుని జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందన్నారు. ఎవరి మీద కొట్లాడి గెలిచి అధికారంలోకి వచ్చామో వారితో కలిసి రాజకీయాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. అందరి విజయం కోసం అధిష్ఠానం, సీఎం రేవంత్ కృషి చేస్తే మీరు చేసే పని ఇదా ? అంటూ మండిపడ్డారు. అన్ని విషయాలు తెలిసినా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో మొత్తం 311మంది పాల సంఘాల చైర్మన్లకు ఆలేరు నియోజకవర్గంలోనే 110మంది ఉన్నారని తెలిపారు. గెలుపు ఓటములు బీర్ల అయిలయ్య చేతిలో ఉన్నాయన్నారు. అందువల్ల ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే అయిలయ్య బాధ్యత తీసుకోని రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్‌గా ఉన్న ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీని బొందపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. శనివారం జరిగే మదర్ డెయిరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని దండం పెడుతున్నానని అన్నారు. ఎవరూ ప్రలోభాలకు గురి కాకుండా, ముగ్గురు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ప్రెస్ మీట్‌లో ఉండగానే టీపీసీసీ చీఫ్ ఫోన్

ఎమ్మెల్యే సామేల్ ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతుండగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆయనకు ఫోన్ చేశారు. మదర్ డెయిరీ ఎన్నికల్లో పలు అంశాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. స్థానికంగా ఉన్న కొందరు నేతలు బీఆర్ఎస్‌కు మద్దతు తెలియజేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాన్ని తాను తీవ్రంగా పరిగణిస్తున్నానని, అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ దాటవేత ధోరణి ఎన్నాళ్లు?

ఇష్టమొచ్చినట్లు టికెట్ ధరలు పెంచుతారా?

- రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం
- 'ఓజీ' టికెట్ ధరల పెంపు మెమో సస్పెన్షన్
- బుధవారం నాటి ఆదేశాల పునరుద్ధాటన
- అమలు చేయాలని అధికారులకు ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సినిమా టికెట్ ధరల పెంపుపై దాటవేత ధోరణి ఎన్నాళ్లు కొనసాగిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. "కొత్త సినిమా విడుదలైన ప్రతిసారీ టికెట్ ధరల పెంపునకు అనుమతిస్తూ ఉత్తర్వులు ఇస్తున్నారు. సదరు టికెట్ రేట్ల పెంపును సవాల్ చేస్తూ దాఖలయ్యే పిటిషన్లలో కౌంటర్‌లు దాఖలు చేయకుండా దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారు. టికెట్ ధరలను నియంత్రిస్తూ జారీ అయిన జీవో 120ని ఎందుకు అమలు చేయడం లేదు? సదరు జీవోను కచ్చితంగా అమలు చేయాలని ఇదే హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. జీవో 120, హైకోర్టు తీర్పులు అమలులో ఉండగా మళ్లీ టికెట్ ధరలు పెంచుకునేలా హోంశాఖ ముఖ్యకార్యదర్శి మెమో ఎలా జారీచేస్తారు?" అని ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఓజీ సినిమా టికెట్ ధరల పెంపు మెమోను శుక్రవారం తాజాగా మళ్లీ సస్పెండ్ చేసింది. బుధవారం రోజు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులనే ధ్రువీకరిస్తున్నట్లు స్పష్టం చేసింది. వాటిని సంబంధిత అధికారులు అమలు చేయాలని స్పష్టం చేసింది. ఓజీ టికెట్ రేట్లు పెంచుతూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన మెమోను సవాల్ చేస్తూ బర్ల మల్లేశ్ యాదవ్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తొలుత బుధవారం రోజు జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టి సదరు మెమోను సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తమ వాదన వినకుండా మధ్యంతర ఆదేశాలు ఇచ్చారని పేర్కొంటూ గురువారం డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సింగిల్ జడ్జి ఆదేశాలను నిలిపేసిన డివిజన్ బెంచ్ అందరి వాదన విని శుక్రవారమే మళ్లీ నిర్ణయం తీసుకోవాలని సింగిల్ జడ్జికి ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఈ అంశంపై జస్టిస్ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం మళ్లీ విచారణ చేపట్టింది. నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్, సుదర్శన్ థియేటర్ తరఫున సీనియర్ న్యాయవాదులు ఎస్.నిరంజన్‌రెడ్డి, అవినాశ్ దేశాయి వాదనలు వినిపించారు. ఇది భారీ బడ్జెట్ సినిమా అని, ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి పొందే భారీ బడ్జెట్ సినిమాలు రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సినిమాకు మినహాయింపు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ఎవరికీ లేని బాధ పిటిషనర్ ఒక్కడికే ఎందుకని ప్రశ్నించారు. పిటిషనర్‌కు కావాలంటే రూ.100 చొప్పున ఆయన కుటుంబం మొత్తానికి 20 టికెట్లు ఇస్తామని తెలిపారు. మొదటి రోజే సినిమా చూడాలి, అదీ సాధారణ ధరలకే చూడాలి అనే పిటిషనర్ ధోరణి సమంజసం కాదన్నారు. వారం రోజులు వేచి చూస్తే సాధారణ ధరలకే చూడొచ్చని చెప్పారు. టికెట్లు ఇప్పటికే బుకింగ్ అయిపోయాయని.. వాటిపై ఇప్పటికే ప్రభుత్వానికి ట్యాక్స్ కట్టామని, వారందరి వాదన వినకుండా ఏకపక్షంగా టికెట్ రేట్ల పెంపును సస్పెండ్ చేయడం కరెక్ట్ కాదని హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. హోంశాఖ తరఫు ప్రభుత్వ న్యాయవాది మహేశ్ రాజే వాదిస్తూ, మెమో జారీచేసే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది విజయ్ గోపాల్ వాదనలు వినిపిస్తూ, నిర్మాణ సంస్థ దానం తమకు అక్కర్లేదని, చట్టాన్ని కాపాడటానికి తాము ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అన్ని వర్గాల వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. టికెట్ ధరల పెంపును సవాల్ చేస్తూ గతంలో చాలా పిటిషన్లు దాఖలయ్యాయని, వాటిలో ఒక్క దాంట్లో కూడా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదని అసహనం వ్యక్తం చేసింది. ఓజీ టికెట్ ధరలను పెంచుతూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి జారీచేసిన మెమోను మళ్లీ సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 24న ఇచ్చిన ఆదేశాలు కొనసాగుతాయని చెప్పింది. ప్రభుత్వం తప్పకుండా కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది.

డీవీవీ ట్వీట్‌పై వివాదం

ఓజీ సినిమా టికెట్ ధరల పెంపు మెమో సస్పెన్షన్ కేవలం పిటిషనర్ బర్ల మల్లేశ్ యాదవ్ ఒక్కడికే వర్తిస్తుందని పేర్కొంటూ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ ట్వీట్ పెట్టడంపై వివాదం నెలకొంది. హైకోర్టు టికెట్ ధరల పెంపు మెమో మొత్తాన్ని సస్పెండ్ చేసిందని, అది రాష్ట్రం మొత్తం వర్తిస్తుందని, ప్రముఖ నిర్మాణ సంస్థ ఇలా ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం సమంజసం కాదని పిటిషనర్ ఖండించారు.

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

దర్శకుడు వైవీఎస్ చౌదరికి మాతృవియోగం



దర్శకుడు, నిర్మాత వైవీఎస్ చౌదరి మాతృమూర్తి రత్నకుమారి (88) కన్నుమూశారు. గురువారం రాత్రి ఆవిడ తుది శ్వాస విడిచినట్లు దర్శకుడు చౌదరి తెలిపారు. 'లారీ డ్రైవర్ అయిన మా నాన్న యలమంచిలి నారాయణ రావు సంపాదనతో మా అమ్మ మమ్మల్ని పెంచి పెద్ద చేశారు. పనిమనిషి ప్రమేయం లేని జీవితాన్ని మాకు అందించాలనే తపనతో ప్రతి రోజూ తెల్లారే లేచి అన్నీ తానే చేసేవారు. మమ్మల్ని పెంచడానికి తన జీవితాన్ని అంకితం చేశారు. మా అవసరాలకు తగ్గట్లుగా తన నోటి లెక్కలతోనే బడ్జెట్ కేటాయించిన ఆర్థిక రంగ నిపుణురాలు మా అమ్మ. ఆవిడకు తెలిసిన లెక్కలు, మమ్మల్ని పెంచిన విధానం ఏ చదువు, ఏ విద్యా నేర్పించలేనివి. తన విధానాలతో మాలో కూడా స్ఫూర్తిని నింపిన మహనీయురాలు మా అమ్మ' అంటూ నివాళులు అర్పించారు వైవీఎస్ చౌదరి.

సంక్రాంతికి వినోదాల విందు



తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి మరో కుటుంబ కథా చిత్రం 'అనగనగా ఒక రాజు'తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. మారి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయిక. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బేనర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సంక్రాంతికి కానుకగా 2026 జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. తాజాగా ఈ చిత్ర టీజర్‌ని యూనిట్ విడుదల చేసింది. బంగారు ఆభరణాల ప్రకటనతో టీజర్ ప్రారంభమౌతుంది. సినిమా ప్రోమోలో భాగంగా ఒంటి నిండా ఆభరణాలు ధరించిన మీనాక్షి చౌదరి, తమ సినిమాకు బదులు ఆభరణాల గురించి మాట్లాడుతుంది. దాంతో నవీన్ పొలిశెట్టి ఆమె ఆభరణాలను తాను ధరించి 'అనగనగ ఒక రాజు' సినిమా సంక్రాంతికి వస్తోంది అని చెప్పడం సరదాగా ఉంది. టీజర్‌లో నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి పోటీ పడుతూ నవ్వులు పంచారు. ఈ చిత్రానికి డీవోపీ: జె.యువరాజ్, సంగీత దర్శకుడు: మిక్కీ జె.మేయర్.

మరోసారి భయపెట్టనున్న నవాజుద్దీన్



ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్న జంటగా ఆదిత్య సర్పోత్‌దార్ తెరకెక్కించిన రొమాంటిక్ హారర్ కామెడీ చిత్రం 'థామ్మా'. మడాక్ ఫిల్మ్స్ బేనర్‌పై దినేశ్ విజన్, అమర్ కౌశిక్ నిర్మిస్తున్నారు. మడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో భాగంగా ఇప్పటికే వచ్చిన 'స్త్రీ', 'ముంజ్యా', 'భేదియా', 'స్త్రీ 2' చిత్రాలు ప్రేక్షకులను మెప్పించాయి. ఇప్పుడు అదే కోవలో 'థామ్మా' వస్తోంది. దీపావళి సందర్భంగా అక్టోబరు 21న థియేటర్లలో సందడి చేయనుంది. తాజాగా యూనిట్ ఈ చిత్రం ట్రైలర్‌ని విడుదల చేసింది. 'యక్షాసన్' అనే భేతాళుడి పాత్రలో నవాజుద్దీన్ సిద్ధిఖి కట్టి పడేశారు. మరోసారి ప్రేక్షకులను నవాజుద్దీన్ తన భీకర నటనతో భయపెట్టబోతున్నట్లు ట్రైలర్‌ని చూస్తే అర్థమవుతోంది.

'దృశ్యం 3' సెట్‌లో మోహన్‌లాల్‌కు సత్కారం



ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ పురస్కారం అందుకొన్న మలయాళ చిత్రరంగ సూపర్ స్టార్ మోహన్‌లాల్‌కు శుక్రవారం 'దృశ్యం 3' చిత్రం సెట్‌లో సాదర స్వాగతం లభించింది. ఆ చిత్రంలో మోహన్‌లాల్‌కు భార్యగా నటిస్తున్న మీనా, దర్శకుడు జీతూ జోసెఫ్ అభినందనలు తెలిపి, కేక్ కట్ చేయించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను మీనా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

'అవతార్ 3' విడుదలకు సిద్ధం



హాలీవుడ్ స్టార్ డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన అద్భుత ప్రపంచం 'అవతార్' సంచలన విజయాలు నమోదు చేసిన విషయం విదితమే. హాలీవుడ్ రూపురేఖలనే మార్చేసిన ఈ అవతార్ యూనివర్స్‌లో ఇప్పటికే రెండు భాగాలు విడుదలై ప్రేక్షకులను మెప్పించాయి. ఇప్పుడు మూడో భాగం 'అవతార్: ఫైర్ అండ్ యాష్' డిసెంబరు 19న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రెండు నెలల క్రితమే ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. తాజాగా మరో కొత్త ట్రైలర్‌ని విడుదల చేసింది. ఇందులో పోరాట ఘట్టాలు కట్టిపడేసేలా ఉన్నాయి. రెండు తెగల మధ్య జరిగిన యుద్ధాన్ని దర్శకుడు అద్భుతంగా ఆవిష్కరించారు. అలాగే పండోరాకు చెందిన అద్భుతమైన నీటి అడుగు ప్రపంచాన్ని మరోసారి ప్రేక్షకులకు అందించనుంది.

కార్మిక రాజ్య బీమా సంస్థ

(కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)

క.రా.బీ.సం. ESIC
ప్రాంతీయ కార్యాలయం, 5-9-23, హిల్‌ఫోర్ట్ రోడ్, ఆదర్శనగర్, హైదరాబాద్, తెలంగాణ - 500063
ఫోన్: 040-23232357/58/59, ఇ-మెయిల్ ఐడి: ins3.ts@esic.nic.in

सत्यमेव जयते

ప్రకటన

కార్మిక రాజ్య బీమా చట్టం, 1948లోని సెక్షన్ల 45-A క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, జారీచేయబడిన C-18 నోటీసులకు సంబంధించి ప్రతీ కేసులో దిగువ తెలిపిన జాబితాలోని యజమాని(లు) సంబంధిత ఇన్సూరెన్స్ III అధీకృత అధికారి సమక్షంలో హాజరు కావాలని ఇందుమూలముగా నోటీసులు ఇవ్వబడినవి.

క్ర. సం.	కోడ్ నంబర్	ఫ్యాక్టరీ/Estt. పేరు	యూనిట్ చిరునామా	సి-18 అడ్‌హాక్ ప్రకటన తేదీ	వ్యవధి నుండి	వ్యవధి వరకు	కాంట్రిబ్యూషన్ల క్లెయిమ్ మొత్తం
1.	52000420400001001	కె. ప్రకాష్, లేబర్ కాంట్రాక్టర్	5-42, కొత్తూరు, కొత్తూరు గ్రామం మరియు మండలం, మహబూబ్‌నగర్-509325	25-10-2021	సెప్టెంబర్-16	మే-21	రూ. 41,29,340
2.	52000420970000999	శ్రీ యాడ్స్	1-7-148/3, బకారం, ముషీరాబాద్, సికింద్రాబాద్, హైదరాబాద్-500003, 500003	29-03-2022	ఫిబ్రవరి-17	డిసెంబర్-21	రూ. 3,56,318
3.	52000421290001019	టి. భాస్కరరావు సివిల్ కాంట్రాక్టర్	ఇ.నం. 7-47, చెట్‌పూర్, ములుగు, ఘనపూర్, వరంగల్-506168	26-10-2021	ఆగస్టు-16	జులై-21	రూ. 9,55,598
4.	52000421340000999	రెయిన్‌బో ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్	ఇ.నం. 10-3-377/1 వీధి నం. 2, గాయత్రి గార్డెన్ పక్కన, 0, తార్నాక-500017	17-05-2023	మే-18	ఫిబ్రవరి-23	రూ. 36,08,105
5.	52000422990001099	రమిషా నప్లై చైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్	ప్లాట్ నం. 134&135, ఫేజ్-5, ఐడిఎ, జీడిమెట్ల, హైదరాబాద్-500055	22-11-2022	ఏప్రిల్-18	మార్చి-22	రూ. 1,06,029
6.	52000423280001499	సాయి నవభారత్	8-1-11/2, మార్కెట్ వీధి, జులేలీ భవన్, 0, 500003	03-08-2022	మార్చి-17	నవంబర్-21	రూ. 3,44,190
7.	52000424820001001	ప్రొటక్షన్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్	ప్లాట్ నం. 30సి, ఇ.నం. 34-139/1/1, భరిణి కాలనీ, నేరెడ్‌మెట్ క్రాస్ రోడ్, సికింద్రాబాద్-500094	19-05-2023	మే-18	డిసెంబర్-22	రూ. 2,09,402
8.	52000425740000912	ఆటో కేర్ సెంటర్	సర్వే నం. 253 & 254 ఎన్.హెచ్-9, జహీరాబాద్ - 502220	25-09-2024	జనవరి-20	ఏప్రిల్-24	రూ. 5,52,552
9.	52000426170000999	అనిప్రట్ల మ్యాన్ పవర్ సెక్యూరిటీ & డిటెక్టివ్ సర్వీసెస్	# 2-2-979, చంద్రకళ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నం. 302, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్-500013 500013	01-04-2022	ఫిబ్రవరి-17	డిసెంబర్-21	రూ. 3,56,318
10.	52000426320001099	నిత్య హాస్పిటాలిటీ సర్వీసెస్	డోర్ నం. 5-7-18/3, సంగీత నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500033	25-11-2022	జూన్-17	ఫిబ్రవరి-22	రూ. 1,67,764
11.	52000426640000606	శ్రీ బాలాజీ ఎంటర్‌ప్రైజెస్	33-121/1, రాజీవ్‌గాంధీనగర్, ఐడిఎ జీడిమెట్ల, ఐడిఎ జీడిమెట్ల-500055	23-11-2022	మే-19	మార్చి-21	రూ. 1,90,575
12.	52000427640000999	దీప గార్డెన్ కాంట్రాక్టర్స్	21033, ద్వారకా నగర్ కాలనీ, ఉప్పల్ - 500039	25-05-2022	ఏప్రిల్-17	డిసెంబర్-21	రూ. 6,82,605
13.	52000430290000999	సత్య ఇండస్ట్రియల్ పెయింటింగ్	ఇ.నం. 1-1-88, కంసారి బజార్, న్యూ బోయినపల్లి, సికింద్రాబాద్-500011	17-05-2023	మే-18	జనవరి-23	రూ. 1,21,506
14.	52000430710000999	ది ఎన్‌టిపిసి ఎల్‌టోహెచ్ & బివి ఎల్‌సిసిఎస్ లిమిటెడ్	గ్రామం:మల్లియల్‌పల్లి,మండలం: రామగుండం-505208	17-05-2023	మే-18	మార్చి-23	రూ. 3,13,005
15.	52000432670000305	శ్రీ వెంకటేశ్వర కెమ్‌టెక్	ప్లాట్ నం. డి-29, ఫేజ్-1, ఐడిఎ పాశమైలారం, మెదక్ జిల్లా-502319	03-09-2024	జులై-19	మార్చి-24	రూ. 5,26,680
16.	52000433010000699	మెట్రో ఇంజనీరింగ్ సర్వీసెస్	8-8-16-2, దిల్‌ఖుష్‌నగర్, ఫిరోజ్‌గూడ, కూకట్‌పల్లి-500037	25-10-2021	సెప్టెంబర్-16	ఆగస్ట్-21	రూ. 5,13,513
17.	52000434060000999	కాకతీయ ఫ్యాబ్రికేటర్	ఓరుగల్లు ఫిల్లింగ్ స్టేషన్ పక్క లేన్, హంటర్ రోడ్, హన్మకొండ-506001	12-08-2024	జులై-19	ఏప్రిల్-24	రూ. 3,75,144
18.	52000436040000999	స్వర్ణవర్షిణి చిట్‌ఫండ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్	ఇ.నం. 21-2-41/4/ఎ, మెయిన్ రోడ్, మార్కండేయ కాలనీ, గోదావరిఖని-505209	06-02-2023	ఆగస్టు-18	సెప్టెంబర్-21	రూ. 2,49,480
19.	52000436380001017	ఫ్రిడ్జి లైటింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్	ఎం.ఐ.జి-154, 4వ అంతస్తు, త్రివేణి టవర్స్, రోడ్ నం. 1, కెపిహెచ్‌బి కాలనీ-500072	25-10-2021	ఏప్రిల్-17	జులై-21	రూ. 6,04,585
20.	52000437090000907	శ్రీకృష్ణ ఎంటర్‌ప్రైజెస్	6-2-1/1/1, సబ్‌స్టేషన్ పక్కన శివరాంపల్లి, రాజేంద్రనగర్, హైదరాబాద్-500052	24-03-2022	మార్చి-17	డిసెంబర్-21	రూ. 3,48,810
21.	52000437140000999	కె. మహేందర్ ఫ్యాబ్రికేషన్	13-176/39, దీన్‌దయాల్ నగర్, సనత్‌నగర్, బాలానగర్, హైదరాబాద్-500018	24-03-2022	మార్చి-17	డిసెంబర్-21	రూ. 1,04,643
22.	52000437190000199	ఆర్.వి.ఔట్‌సోర్సింగ్ సర్వీసెస్	ప్లాట్ నం. 163, శాతవాహన నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072	24-03-2022	మార్చి-17	డిసెంబర్-21	రూ. 3,48,810
23.	52000438330001001	శ్రీ జ్యోష్ణ కాంట్రాక్ట్	ఇ.నం. 7-235, జెపి కాలనీ, రోడ్‌నం.3, శిశుమందిర్ స్కూల్ రోడ్, పటాన్‌చెరు-502317	17-05-2023	మే-18	ఫిబ్రవరి-23	రూ. 5,85,932
24.	52000438750000999	అమృత్ ఇండస్ట్రీస్	సి.ఎఫ్.సి బిల్డింగ్, ఇండస్ట్రీస్ ఎస్టేట్, వరంగల్-506007	01-12-2022	సెప్టెంబర్-17	ఆగస్ట్-22	రూ. 3,06,653
25.	52000439230001019	ముఖేష్ శర్మ లేబర్ కాంట్రాక్టర్	ఇ.నం. 14-9-158, చుడిబజార్, బేగంబజార్, హైదరాబాద్ - 500012	20-03-2025	మార్చి-20	నవంబర్-24	రూ. 8,16,354
26.	52000443360000199	కె. పి. ఆర్ పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్	డి.నం. 6-3-1198, ఫ్లాట్‌నం. 302, ఈస్ట్ ఫేస్ హోమిక్స్, వామన్‌నాయక్ లేన్, కుందన్‌బాగ్, బేగంపేట్, హైదరాబాద్-500016	01-03-2023	ఏప్రిల్-18	డిసెంబర్-22	రూ. 13,18,606
27.	52000445200001001	శ్రేయాన్ సర్వీసెస్	# 1-11-138/1/ఎ, శ్యామ్‌లాల్‌బిల్డింగ్, బేగంపేట్, హైదరాబాద్-500016	13-03-2023	జులై-18	డిసెంబర్-22	రూ. 2,47,979
28.	52000445930001006	ఎస్‌బిపి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్	ఫ్లాట్ నం. 907, బ్లాక్-7, మానస హైట్స్-2, హస్మత్‌పేట్, తిరుమలగిరి, సికింద్రాబాద్-500015	28-04-2023	సెప్టెంబర్-20	డిసెంబర్-22	రూ. 1,77,870
29.	52000448770000999	శ్రీ లక్ష్మీనరసింహ స్వామి హమాలీ లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, చిట్యాల	కేరాఫ్ సిడబ్ల్యుసి గోడౌన్, చిట్యాల-508114	22-08-2022	ఏప్రిల్-18	జనవరి-22	రూ. 41,44,487
30.	52000450440000902	ప్రజయ్ లైఫ్ స్టైల్ యుపివిసి విండోస్ ప్రైవేట్ లిమిటెడ్	సర్వే నం. 69 మరియు 70, మజీద్‌పూర్ గ్రామం, శామీర్ పేట్, మండలం, 0, 500078	09-01-2021	సెప్టెంబర్-16	జూన్-21	రూ. 3,93,311
31.	52000451510000008	ఎంఎస్ వాసుదేవ్ ఆక్వా ఇండస్ట్రీస్	సర్వే నం. 186/ఎ, సహవికాస, కాలనీ, భీమారం రూరల్ (గ్రా.) & టౌన్, హసన్‌పర్తి (మం.), వరంగల్-506001	28-04-2023	సెప్టెంబర్-18	జనవరి-23	రూ. 1,91,615
32.	52000452410000999	ఎండిఎస్ఎ ఎంటర్‌ప్రైజెస్	2-4-680/43, సుందర్‌నగర్ కాచిగూడ, హైదరాబాద్-500027	07-03-2022	డిసెంబర్-16	ఆగస్ట్-21	రూ. 3,50,708
33.	52000454000000604	పవర్‌విజన్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఎంటర్‌ప్రైజెస్	ఇ.నం. 6-159, పెద్ద అంబర్ పేట్, హయత్‌నగర్, రంగారెడ్డి-501505	12-04-2024	మార్చి-19	డిసెంబర్-23	రూ. 2,79,510
34.	52000454240000899	పిజిపి రోలర్ పేపర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్	సర్వే నం. 25/ఎ, గడ్డపోతారం గ్రామం, జిన్నారం మండలం, మెదక్-502310	22-12-2023	డిసెంబర్-18	ఆగస్ట్-23	రూ. 1,73,828
35.	52000454470000403	క్యాప్‌స్టోన్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్	ప్లాట్ నం. 6&7, సర్వే నం. 199, పాటి (గ్రా.), పటాన్‌చెరు, 502319	22-11-2022	ఫిబ్రవరి-19	మార్చి-22	రూ. 3,03,996
36.	52000454600000999	శ్రీ శివశక్తి ఇండస్ట్రీస్	ప్లాట్ నం. 36బి, (డి-7బి), ఐడిఎ బాలనగర్, హైదరాబాద్-500037	12-04-2024	ఏప్రిల్-20	మార్చి-23	రూ. 1,44,144
37.	52000455010000606	ఎస్.ఎస్.కార్తికేయ ఎంటర్‌ప్రైజెస్	ప్లాట్ నం. 32, బీరప్ప నగర్, కుత్బుల్లాపూర్, హైదరాబాద్-500055	09-12-2021	సెప్టెంబర్-16	ఆగస్ట్-21	రూ. 3,66,795
38.	52000456130000999	వండర్ హెర్బల్స్	12-6-19/3/5, సర్వే నం. 664&665, మెట్రో పై జంక్షన్ ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072	25-05-2022	మార్చి-17	డిసెంబర్-21	రూ. 6,97,620
39.	52000457700000005	అరుంధతి ఎస్‌సి లేబర్ కాంట్రాక్ట్ సొసైటీ	ఇ.నం. 8-1, ఎస్‌సి కాలనీ, సలూర క్యాంప్, బోధన్-503185	09-11-2021	సెప్టెంబర్-16	జూన్-21	రూ. 25,02,885
40.	52000457910001019	మినీ సేఫ్ సర్వీసెస్ & సప్లయిర్స్	# 1-11-293/36/4, భగవంత్‌పూర్, ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్ దగ్గర, బేగంపేట్, హైదరాబాద్-500016	23-11-2022	నవంబర్-17	సెప్టెంబర్-21	రూ. 1,05,105
41.	52000459810001102	కింగ్స్ రెస్టారెంట్ - బార్	# 3-8, సర్వే.నం. 69/70, బండ్లగూడ జాగీర్, రాజేంద్రనగర్ మండల్ 500008	12-04-2024	మార్చి-19	ఫిబ్రవరి-24	రూ. 2,88,750
42.	52000460400000999	మెస్సర్స్ శ్రీ మణికంఠ సోషల్ సర్వీస్ సొసైటీ	ఇ.నం. 8-6-393, భగత్ సింగ్ నగర్, గోదావరిఖని కరీంనగర్ 505209	29-05-2025	ఆగస్ట్-21	ఫిబ్రవరి-25	రూ. 4,96,650
43.	52000462920001009	ఎస్ ఆర్ టవర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్	ఇ.నం. 8-6-268/1/బి/12, మొదటి ఫ్లోర్, అరోరా కాలనీ, రోడ్ నం.3, బంజారా హిల్స్ హైదరాబాద్ 500034	03-08-2022	మే-17	ఏప్రిల్-22	రూ. 2,46,593
44.	52000464330001099	మెస్సర్స్ ఎంబెడెడ్ కంప్యూటింగ్ & పవర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్	The V, 5వ ఫ్లోర్, కపెల్లా బ్లాక్, వనేన్‌బర్గ్ ఐటి పార్క్, ప్లాట్ నం. 17, సాఫ్ట్‌వేర్ యూనిట్స్ లేఔట్, మాధాపూర్, హైదరాబాద్ 500081	09-11-2021	సెప్టెంబర్-16	ఆగస్ట్-21	రూ. 3,66,795
45.	52000465090000606	శ్రీ శ్రవణ్ ఆటో వర్క్స్	KNM డిగ్రీ కాలేజ్ బైపాస్ రోడ్ సమీపాన ఎద్దులగూడ, మిర్యాలగూడ 508207	09-12-2021	ఏప్రిల్-19	ఆగస్ట్-21	రూ. 1,14,114
46.	52000465130001008	గ్లోబల్ బిజినెస్ సొల్యూషన్స్	ఫ్లాట్ నం. 134, # 4-1-15/1, నాచారం గ్రామం, ఉప్పల్ మండలం, హైదరాబాద్ 500007	03-09-2024	జూలై-19	మార్చి-21	రూ. 1,16,424
47.	52000465230000606	ఫైన్‌టెక్ ఇండస్ట్రీస్	ప్లాట్ నం. ఎఫ్-15/బి/1, ఫేస్ ఐ, ఐడిఎ జీడిమెట్ల, హైదరాబాద్ 500055	25-07-2025	జూన్-20	మార్చి-25	రూ. 2,67,960
48.	52000467420001099	LBANON ఎంటర్‌ప్రైజెస్	ఇ.నం. 5-19, జయశ్రీ కాలనీ సరూర్ నగర్, సరూర్ నగర్ మండలం 500097	03-06-2025	జూన్-23	ఫిబ్రవరి-25	రూ. 3,97,320
49.	63000471630000911	ప్రొటోకాల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్	ప్లాట్ నం. 235, 4వ ఫ్లోర్, సాయి సదన్, SOI ఎంప్లాయిస్ సొసైటీ, మాధాపూర్ 500081	01-12-2022	డిసెంబర్-19	జూలై-22	రూ. 2,06,976
50.	52000471900001001	అభయ ప్రొటెక్షన్ ఫోర్స్	నం. 1-7-1002/12నుండి 15 రామ్ నగర్ క్రాస్ రోడ్, రామ్ నగర్, హైదరాబాద్-500020	04-08-2022	మార్చి-17	నవంబర్-21	రూ. 19,27,464
51.	52000472910001009	తిరుమల శంకు చక్ర కన్‌స్ట్రక్షన్స్	3-5-720/ఎ, 5వ ఫ్లోర్, నారాయణగూడ, హైదరాబాద్ 500036, 500036	11-11-2021	సెప్టెంబర్-16	ఆగస్ట్-21	రూ. 4,03,475
52.	52000473180000301	నాగార్జున సుబో గ్రీన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్	డో.నం. 8-2-248/1/13/ఎ1, లక్ష్మి టవర్స్, నాగార్జున హిల్స్, పంజాగుట్ట, హైదరాబాద్ 500082, 500082	11-06-2024	మే-19	జనవరి-24	రూ. 1,34,558
53.	52000474090000606	శ్రీ హనుమాన్ ఎంటర్‌ప్రైజెస్	షాప్ నం. 9, ఫ్లాట్ నం. 102 & 103, బృందావన్ కాంప్లెక్స్, బొల్లారం, కొంపల్లి రోడ్, సికింద్రాబాద్, రంగారెడ్డి 500010	10-11-2021	మార్చి-18	ఆగస్ట్-21	రూ. 2,40,240
54.	52000477130000999	బి.ఎస్.ఆర్ ఎంటర్‌ప్రైజెస్	డోర్.నం. 1-10-4/3/4, కుషాయిగూడ, ఇసిఐఎల్ పోస్ట్, రంగారెడ్డి 500062	11-11-2021	సెప్టెంబర్-16	మే-21	రూ. 7,05,870
55.	52000478990000911	మినిపై టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్	7-1-24/2/సి, ఫ్లాట్ నం. 301/ఎ, 4వ ఫ్లోర్, ధన్వీ సురభి కాంప్లెక్స్, గ్రీన్‌ల్యాండ్స్, అమీర్‌పేట్ 500016	22-12-2023	ఏప్రిల్-19	నవంబర్-23	రూ. 6,41,718
56.	52000480880001009	శ్రీ సాయి దత్తా కన్‌స్ట్రక్షన్స్	ఇ.నం. 1-2-107/4, శ్రీరామ్ నగర్ కాలనీ, చందానగర్ హైదరాబాద్ 500050	28-04-2023	డిసెంబర్-19	జనవరి-23	రూ. 3,33,564
57.	52000480910001008	పెల్ సాఫ్ట్ కంప్యూటర్ సొల్యూషన్స్ లిమిటెడ్	అపార్ట్‌మెంట్ నం. 303, ప్లాట్ నం. 93, ఆదిత్య హిల్ ప్యారడైజ్ నందగిరి హిల్స్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ 500033	16-08-2022	ఏప్రిల్-19	ఫిబ్రవరి-22	రూ. 1,70,363
58.	52000481370001099	డోమెస్టిక్ ఎలక్ట్రికల్స్ సర్వీసెస్ & లిమిటెడ్	4-4/4/ఎ, హుస్సేన్ షహీ దర్గా, గోల్కొండ పోస్ట్, హైదరాబాద్ 500008	17-05-2023	ఏప్రిల్-18	ఫిబ్రవరి-23	రూ. 3,15,893
59.	52000482080001001	ఎస్ డి ఎంటర్‌ప్రైజెస్	ప్లాట్ నం. 75, ఫేస్ 1, ప్రుడెన్షియల్ బ్యాంక్ కాలనీ, సుభాష్ నగర్, తిరుమల గిరి సికింద్రాబాద్ 500015	27-01-2022	మే-17	జూన్-21	రూ. 7,34,580
60.	52000482170000999	సింగరేణి యువజన వెల్ఫేర్ సొసైటీ (వేదిక)	ఇ.నం. 5-17, నతీర్‌పల్లి, ఇందారం గ్రామం, జైపూర్ మండలం 504216	06-02-2023	ఆగస్ట్-19	మే-22	రూ. 3,64,636
61.	52000482650001302	సెయింట్ మేరీస్ హై స్కూల్	వినయ్‌నగర్ కాలనీ, సైదాబాద్ పోస్ట్, హైదరాబాద్-59. 500059	11-04-2021	సెప్టెంబర్-16	జూన్-21	రూ. 4,64,822
62.	52000483030000999	ఈగల్ సెక్యూరిటీ సర్వీస్	3-12-92/157, రాక్ టౌన్ కాలనీ, మన్సూరాబాద్ 500068	01-02-2021	మే-16	సెప్టెంబర్-20	రూ. 32,21,007
63.	52000483690000999	నాభి టెలికాం సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్	ప్లాట్ నం. 115/సి, ఒకటవ ఫ్లోర్ న్యూ బాలాజీ నగర్, మీర్‌పేట్ సరూర్ నగర్, హైదరాబాద్, 500079	13-12-2023	జూన్-18	ఏప్రిల్-23	రూ. 3,10,118
64.	52000483760001302	మరియా పియాస్ గుడ్ షెపర్డ్ హైస్కూల్	నాగోల్ క్రాస్ రోడ్ హైదరాబాద్, 500035	20-04-2021	జనవరి-16	నవంబర్-20	రూ. 4,41,738
65.	52000484300001304	నవరత్న టెక్నో ఎడ్యుకేషనల్ & వెల్ఫేర్ సొసైటీ	శివగంగ కాలనీ, ఎల్.బి నగర్ హైదరాబాద్ 500013	27-01-2022	జూన్-19	జూన్-21	రూ. 2,50,289
66.	52000485150000999	ఇకె ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్	ఇ.నం. 8-2-293/82/ఎల్/96-ఎ, జిఎఫ్, ఎమ్మెల్యేస్ కాలనీ, బంజారా హిల్స్, హైదరాబాద్, 500034	17-05-2023	ఏప్రిల్-19	మార్చ్-23	రూ. 9,90,817
67.	52000485330001009	పివి రావ్ కన్‌స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్	ఐ ఆర్ దబ్ల్యూ కాలనీ, రైల్వే ఓవర్ బ్రిడ్జి దగ్గర, తారానగర్, నల్లగండ్ల, లింగంపల్లి, హైదరాబాద్ 500050	08-04-2024	ఏప్రిల్-19	ఫిబ్రవరి-23	రూ. 2,25,803
68.	52000485680001001	శ్రీ లక్ష్మి సివిల్ ఇంజనీరింగ్ వర్క్స్	ఇండస్ట్రియల్ ఏరియా, మంచిర్యాల, 504209	13-12-2023	జూన్-18	ఏప్రిల్-23	రూ. 13,33,506
69.	52000488260001101	జ్ఞాన సరస్వతి ఎడ్యుకేషనల్ అథర్ క్యాటరింగ్ సొసైటీ	ఇ.నం. 1-4/బి, తూప్రాన్ 502334	04-08-2022	ఏప్రిల్-17	డిసెంబర్-21	రూ. 3,41,303
70.	52000488610001402	రాధిక నర్సింగ్ హోమ్	1-242, భీమారం, హన్మకొండ, వరంగల్ 506015	25-10-2023	ఫిబ్రవరి-20	జూన్-23	రూ. 1,27,050
71.	52000488850000999	రాజ్యలక్ష్మి వడ్డెర లేబర్ సంక్షేమ సంఘం	ఇ.నం. 3-52/1, గౌరవెల్లి (గ్రా) హుస్నాబాద్ (మం), కరీంనగర్ 505467	17-07-2024	జూలై-19	మే-24	రూ. 2,72,580
72.	52000489360001303	ఎస్.ఎమ్.ఆలీస్ శాంతినికేతన్ జూనియర్ కాలేజ్	ఇ.నం. 9-4-86/15/16, సాలార్‌జంగ్ కాలనీ, మెహదీ పట్నం, హైదరాబాద్ 5000028	17-07-2024	జూన్-19	ఏప్రిల్-24	రూ. 2,75,468
73.	52000489840000911	కీ అసైన్‌మెంట్స్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్	ఫ్లాట్ నం. 402, 8-3-319/11, బిసైడ్ సారథి స్టూడియో, యూసఫ్ గూడ, హైదరాబాద్ 500073	20-04-2021	ఫిబ్రవరి-16	సెప్టెంబర్-20	రూ. 3,18,162
74.	52000490330001019	సాయి దుర్గ ఎంటర్‌ప్రైజెస్	ఇ.నం. 3-54, పాషమైలారం, పటాన్‌చెరు 502307	17-07-2024	జూలై-19	మే-24	రూ. 2,72,580
75.	52000491380001302	శ్రీ సరస్వతి హై స్కూల్	12-11-156, నామాలగుండు, సికింద్రాబాద్, 500061	18-07-2024	జూన్-19	మార్చ్-24	రూ. 2,52,368
76.	52000491470000999	శ్రీ వెంకటేశ్వర సోషల్ వెల్ఫేర్ సొసైటీ	ఫ్లాట్ నం. 39, ఇ.నం. 4-7-146/39, శాంతినగర్, హయత్ నగర్, రంగారెడ్డి 500070	10-09-2024	ఆగస్టు-19	మే-24	రూ. 2,67,960
77.	52000491970000999	సూర్య ఇంజనీరింగ్ వర్క్స్	6-2-150/1 రోడ్ నం. 2, శోభన కాలనీ, బాలానగర్, హైదరాబాద్ 500037	03-09-2024	ఆగస్టు-19	మార్చ్-24	రూ. 1,03,488

(మిగతా 12వ పేజీలో)

78.	52000493060001099	ఎస్‌సిఎస్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్	ఫ్లాట్ నం 302, III ఫ్లోర్, దివ్యా ఎన్‌క్లేవ్, ప్లాట్ నం 13/జి, కల్యాణ్ నగర్, వెంచర్ II మోతీనగర్ 500018	22-12-2023	నవంబర్-18	అక్టోబర్-23	రూ.3,00,300
79.	52000493500001008	ఇన్‌జీనియస్ ఇన్‌వెస్టీస్ క్యాంప్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్	ఫ్లాట్ నం138, ఫ్లాట్ నం.102, శ్రీ సాయినికేతన్, భాగ్య నగర్ కాలనీ, కెపిహెచ్‌బి హైదరాబాద్ 500045	25-09-2024	సెప్టెంబర్-19	మే-24	రూ.2,63,340
80.	52000494640000999	హెచ్ ఆర్ ఎంటర్‌ప్రైజెస్	20-1-119/3 ఆపోసిట్ ఎస్‌విఎస్ నగర్, పురానాపూల్ బహదూర్‌పుర, హైదరాబాద్ 500064	17-07-2024	జూన్-19	మే-24	రూ.1,45,877
81	52000495470000008	ఎంఎస్ కూల్ కేప్స్ బెవరేజెస్	ఫ్లాట్ నం.41, మైత్రి నగర్, పేజ్ II, మదీనగూడ, మియా పూర్, హైదరాబాద్ - 500049	01-12-2022	జూన్-20	సెప్టెంబర్-22	రూ.5,69,184
82	52000496500000004	లక్ష్మి వెంకటరమణ రైస్ కార్పొరేషన్ (లోస్)	డి.న.o17-190, హుజూర్‌నగర్ రోడ్, కోదాడ - 508206	22-12-2023	నవంబర్-18	అక్టోబర్-23	రూ.3,00,300
83	52000497100000899	ఎస్.కె.ఎంటర్‌ప్రైజెస్	ఫ్లాట్ నం.21/పార్ట్, సి.ఐ.ఇ, గాంధీనగర్, ఖుత్బుల్లాపూర్ మండల్,హైదరాబాద్-500037	25-05-2022	మార్చి-17	ఫిబ్రవరి-22	రూ.3,58,050
84	52000497430000999	హనుమాన్ ఇంజినీరింగ్ వర్క్స్	ఇ.నం.3-17-56/18 గాంధీనగర్, రామాంతపూర్ హైదరాబాద్-500013	12-08-2024	ఏప్రిల్-22	మార్చి-24	రూ.1,10,880
85	52000497480000499	భవాని వడ్డెర లేబర్ కాంట్రాక్ట్ కంపెనీ ఎదురుగా, ఓపి సొసైటీ లిమిటెడ్	కె.గురువయ్య, ఇ.నం.3-7-72, గాంధీనగర్, గ్రెయిన్‌మార్కెట్ రోడ్, 507002	28-02-2023	ఫ్రిబవరి-18	డిసెంబర్-22	రూ.3,21,668
86	52000497990001099	పి.శ్రీనివాస్ కాంట్రాక్టర్	9-1-41/22/ఏ, ప్రశాంత్ నగర్ లంగర్‌హౌజ్, హైదరాబాద్-500008	13-12-2023	మే-18	మార్చి-23	రూ.6,26,010
87	52000498030000908	జై శ్రీరామ్ ఎస్‌సి లేబర్ కాంట్రాక్ట్ పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్	ఇ.నం.7-86, చేల్పూర్, ఎస్‌సి కాలనీ, వరంగల్-506168	03-08-2022	ఏప్రిల్-20	నవంబర్-21	రూ.2,58,720
88	52000498120000606	లోహిత్ ఫ్యాబ్రికేటర్స్	ఫ్లాట్ నం: 21/14, జె.ఎన్. ఎన్‌యుఆర్‌ఎమ్ కాలనీ, చేర్యాల్(గ్రామం), కీసర (మం) 501301	17-07-2024	ఆగస్ట్-20	మార్చి-24	రూ.1,21,968
89	52000498310001001	రేణుక హాస్పిటాలిటీ సర్వీసెస్	6-22/8, శ్రీ సాయినగర్ కాలనీ హెచ్‌ఎస్ దర్గా, లింగంపల్లి, హైదరాబాద్ - 500009	08-04-2024	డిసెంబర్-18	అక్టోబర్-23	రూ.4,97,748
90	52000498920000999	శ్రీ మహాగణపతి ఎంటర్‌ప్రైజెస్	సర్వేనం.139-140, న్యూగాంధీ నగర్, భరత్ నగర్, ఉప్పల్ రంగారెడ్డి - 500039	31-01-2022	డిసెంబర్-16	జూలై-21	రూ.6,92,175
91	52000498930000699	సేఫ్‌టెక్ పైపింగ్ సిస్టమ్స్	ఫ్లాట్ నం.386, సిల్వర్ ఓక్ బంగ్లాస్, చర్లపల్లి హైదరాబాద్ - 500051	31-01-2022	డిసెంబర్-16	జూలై-21	రూ.3,46,088
92.	52000499140000999	అభి ఎంటర్‌ప్రైజెస్	ఇ.నం.12-17-95, జనతానగర్, మూసాపేట్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం, 500018	31-01-2022	డిసెంబర్-16	ఆగస్టు-21	రూ.13,67,760
93.	52000499650001007	ఎమ్ఎస్ ఎలిగంట్ సేల్స్ & మార్కెటింగ్	ఫ్లాట్ నం.33 దుర్గ ఎన్‌క్లేవ్ రోడ్, నం.12, బంజారాహిల్స్, 500034.	09-11-2021	సెప్టెంబర్-19	జూన్-21	రూ.1,82,952
94.	52000499760001019	ఫైర్ సేఫ్టీ సెక్యూరిటీ సర్వీసెస్	ఫ్లాట్ నం.301, హబిటేట్ ఇలైట్, కవాడీగూడ, హైదరాబాద్ 500003	28-04-2023	ఫిబ్రవరి-18	నవంబర్-22	రూ.3,17,048
95.	52000500470001002	లకీ ట్రేడర్స్	19-5-482/1/ఏ బి,లకీ ఎస్టేట్ కిషన్ బాగ్ 500053	10-11-2021	సెప్టెంబర్-16	ఆగస్టు-21	రూ.5,13,513
96.	52000501310001008	డిజిటల్ క్యాంపస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్	డిజిటల్ క్యాంపస్ హౌస్, ఫ్లాట్ 1, పార్క్ వ్యూ ఎన్‌క్లేవ్, రోడ్ నం.2, బంజారా హిల్స్, హైదరాబాద్ 500034	25-10-2021	ఆగస్టు-16	జులై-21	రూ.3,67,538
97.	52000501320000999	ఎబిఆర్ ఇండస్ట్రీస్	1-132/9/1, బాలాజీ నగర్, ఘట్కేసర్, హైదరాబాద్, 501301.	03-11-2021	సెప్టెంబర్-16	జులై-21	రూ.4,70,828
98.	52000502280000602	ఎలక్ట్రో పవర్ ట్రాన్స్ సిస్టమ్స్	సర్వే నం.285, 286, 287 & 288, ప్లాట్ నం.65 పశ్చిమ భాగం, ఫేజ్-1, భాగం, జీడిమెట్ల గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా., 500055	03-11-2021	సెప్టెంబర్-16	జులై-21	రూ.3,62,175
99.	52000503100000999	శ్రీ లక్ష్మీ గణపతి ఎంటర్‌ప్రైజెస్	ప్లాట్ నం.58/సి, టెంపుల్ సమీపమున, వెంకట్రామ్ నగర్, సూరారం, జీడిమెట్ల, 500055	01-12-2022	మే-18	జులై-22	రూ.1,83,414
100	52000503410000699	ఎస్‌ఎమ్‌హెచ్ పాటిల్ జెవి	ఫ్లాష్ బట్ వెల్డింగ్ ప్లాంట్, ఎస్‌సిఆర్, మౌలా-అలి, సికింద్రాబాద్, తెలంగాణ, 500040	25-09-2024	జులై-22	ఏప్రిల్-24	రూ.1,52,460
101	52000503890000999	కల్చరల్ గ్రూప్ అసోసియేషన్	23-2-388, మొఘల్‌పూర చార్మినార్, హైదరాబాద్, 500002	24-03-2022	ఫిబ్రవరి-17	డిసెంబర్-21	రూ.2,91,638
102	52000505200001102	ఓయేలా జెసిన్ ఎల్‌ఎల్‌పి	ఇ.నం.2-92/1, థాలి ఎ బ్లాక్, నెక్టార్ గార్డెన్స్, మాదాపూర్, హైదరాబాద్500081	13-03-2023	జనవరి-18	నవంబర్-22	రూ.13,20,409
103	52000506070001099	కెఎం లేబర్ కాంట్రాక్టర్స్	ఇ.నం.4-43, మహేశ్వరం పోస్ట్, మహేశ్వరం మండలం 501359	11.06.2024	మే-19	ఏప్రిల్-24	రూ.5,09,355
104	52000506750001009	జ్యోతి కన్‌స్ట్రక్షన్స్	ఇ.నం.2-1-21/1,సాయిచారి కాలనీ, శంషీగూడ, కూకట్‌పల్లి రంగారెడ్డి,బాలానగర్-500072	31.01.2022	సెప్టెంబర్-16	జూన్-21	రూ.3,57,555
105	52000507010000999	ఎస్‌హెచ్ బిల్డింగ్ సర్వీసెస్	(సివిల్ కాంట్రాక్టర్స్ స్ట్రక్చరల్ రిపేర్స్, వాటర్ ప్రూఫింగ్ & ఇంటీరియర్ కాంట్రాక్టర్స్) # 8-43/4/8,వెస్ట్ బాలాజీహిల్స్ బోడుప్పల్, రంగారెడ్డి జిల్లా 500039	25.11.2022	ఏప్రిల్-18	ఏప్రిల్-22	రూ.5,93,324
106	52000508250000999	సాయి మాత ఎంటర్‌ప్రైజెస్	4-50, అంకుషాపూర్, ఘట్కేసర్ రంగారెడ్డి -501301	07.03.2022	ఫిబ్రవరి-17	సెప్టెంబర్-21	రూ.6,84,915
107	52000508350000999	శ్రీ గణేష్ ఇంటీరియర్	5-9-285/2, రాజీవ్ గాంధీనగర్, ప్రశాంత్‌నగర్ కూకట్‌పల్లి, రంగారెడ్డి 500072	24.03.2022	ఫిబ్రవరి-17	డిసెంబర్-21	రూ.3,20,686
108	52000509090000999	తిరుమల ఫెసిలిటి సర్వీసెస్	ఫ్లాట్ నం.87, ఇ.నం.8-3-169 /కెసి/బిఎస్‌సి/51, వెంకటేశ్వర కాలనీ,ఎస్వీఆర్‌హిల్స్, యూసూఫ్ గూడ-500045	29.12.2021	సెప్టెంబర్-16	జూన్-21	రూ.3,93,311
109	52000509710000606	సాయిరాం ఇన్నోవేటివ్ టెక్నాలజీస్	డి137-బి, సర్వే నం.50, ఫేజ్3 ఐడిఏ జీడిమెట్ల,హైదరాబాద్-500055	25.11.2022	ఏప్రిల్-19	మే-22	రూ.1,28,956
110	52000510500000999	ఎల్విస్ సెక్యూరిటి సర్వీసెస్	ఆర్కే రెసిడెన్సీ ఫ్లాట్ నం.30 31, తిరుమలగిరి, సికింద్రాబాద్ 500015	25.10.2021	సెప్టెంబర్-16	జూలై-21	రూ. 7,60,568
111	52000510540001099	ఎక్స్-మెన్ సెక్యూర్ సొల్యూషన్	9-2-502/4,పెన్షన్‌పుర లంగర్‌హౌస్, హైదరాబాద్, 500008	25.10.2021	జూన్-17	మే-21	రూ.3,52,737
112	52000510960000999	ఫ్లాష్ సోలార్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్	ఫ్లాట్ నం.13,లక్ష్మి CORP, రవి హౌజింగ్ సొసైటీ,పి&టి కాలనీ, తిరుమలగిరి, సికింద్రాబాద్, తెలంగాణ 500015	22.09.2021	సెప్టెంబర్-16	జూలై-21	రూ.3,62,175
113	52000511430000999	సిహెచ్ రవికుమార్ ఎలక్ట్రికల్ సర్వీసెస్	ఇ.నం.3-122,అలిబాద్,శామీర్ పేట్, రంగారెడ్డి,500078	17.07.2024	జూన్-19	మార్చి-24	రూ.5,41,695
114	52000512170000911	మైక్రోస్టాఫ్ గ్లోబల్ సర్వీసెస్ సెంటర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్	బిల్డింగ్-1, 3వ అంతస్తు, మైక్రోసాఫ్ట్ క్యాంపస్,గచ్చిబౌలి, హైదరాబాద్-500032	06.02.2023	మార్చి-17	సెప్టెంబర్-20	రూ.31,02,561
115	52000512250001399	ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ స్టడీస్	7-1-212/ఏ/58/ఏ,1వ అంతస్తు, ఫ్లాట్ నం.73/ఏ, మాస్టర్ బిల్డ్ అపార్ట్‌మెంట్, శివ్‌బాగ్ కాలనీ,అమీర్‌పేట హైదరాబాద్-500016	09.11.2021	సెప్టెంబర్-16	జూన్-21	రూ.4,29,066

కార్ల డీలర్ బసరత్ ఇంట్లో ఈడీ సోదాలు

- ఆయన స్నేహితుల ఇళ్లలో కూడా..
- కేటీఆర్ వాడుతున్న లగ్జరీ కారుపై బండి సంజయ్ ఆరోపణలు
- ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ఈడీ

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): లగ్జరీ కార్ల డీలర్ బసరత్ ఖాన్ నివాసం, కార్యాలయాలు, అతని బంధువులు, స్నేహితుల ఇళ్లలో శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సోదాలు నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని బసరత్ ఖాన్ ఇల్లు, గచ్చిబౌలిలోని ఎస్‌కే లాంజ్ కార్ల షోరూం, బసరత్ ఖాన్ స్నేహితుల ఇళ్లలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్ల కొనుగోలుదారుల వివరాలను పరిశీలించారు. రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రి బండి సంజయ్... బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌నుద్దేశిస్తూ.. కారు పార్టీ స్మగ్లింగ్ లగ్జరీ కార్ల మీద నడుస్తోందా? అంటూ సోషల్ మీడియాలో ప్రశ్నించారు. ఈ విషయం రాజకీయంగా హాట్‌టాపిక్‌గా మారిన నేపథ్యంలో ఈడీ అధికారులు బసరత్ ఖాన్ ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించడం చర్చనీయాంశమైంది. కాగా దాదాపు రూ.100 కోట్ల కస్టమ్స్ సుంకం ఎగవేత కేసులో బసరత్ ఖాన్‌ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్‌ఐ) అధికారులు ఇటీవల అరెస్టు చేశారు. గుజరాత్‌లో నమోదైన కేసు ఆధారంగా బసరత్ ఖాన్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అరెస్టు చేసి గుజరాత్‌కు తరలించారు. అమెరికా, జపాన్‌లో తయారైన అత్యంత ఖరీదైన లగ్జరీ కార్లను దుబాయ్ మీదుగా శ్రీలంకకు తరలించి అక్కడి వర్క్‌షాపుల్లో కార్లలో బసరత్ ఖాన్ మార్పులు చేయించేవారు. విదేశీ కార్లు లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్ ఉంటాయి. వీటిని శ్రీలంకలో రైట్ హ్యాండ్ డ్రైవ్‌గా మార్చేవారు. ఆ తర్వాత ఫోర్జరీ పత్రాలతో ఇన్‌వాయిస్‌లు సృష్టించి భారత్‌కు తీసుకొచ్చేవారు. కారు అసలు ధరలో సగమే ఇన్‌వాయిస్‌ల్లో చూపేవారు. ఆపై విదేశీ కార్లను దేశంలోని వివిధ రంగాల్లో ఉన్న ప్రముఖులకు ఎక్కువ ధరకు అమ్మేవారు. బసరత్ ఖాన్ వద్ద లగ్జరీ కార్లు కొన్న వారిలో సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు పారిశ్రామికవేత్తలున్నారు. దాదాపు 30 లగ్జరీ కార్లను బసరత్ ఖాన్ తప్పుడు ఇన్‌వాయిస్‌తో రూ.100కోట్ల మేర కస్టమ్స్ సుంకం ఎగవేసినట్టు డీఆర్‌ఐ కేసు నమోదు చేసింది. బ్లాక్‌లో నగదు చెల్లింపులు జరిగాయనే అనుమానాల నేపథ్యంలో మనీలాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు విచారణ ప్రారంభించారు. ధర తక్కువగా చూపడం ద్వారా కస్టమ్స్ సుంకం ఎగవేయడంతోపాటు మార్కెట్ ధరకు ఆ కార్లను తిరిగి అమ్మడం, సగం సొమ్ము బ్లాక్‌గా తీసుకోవడంతో మనీలాండరింగ్ జరిగిందన్న కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించడంతో కార్లు కొన్నవారు ఉలిక్కిపడ్డారు.


ఈడీ దర్యాప్తును స్వాగతిస్తున్నాం : బండి సంజయ్

లగ్జరీ కార్ల అక్రమ దిగుమతులపై ఈడీ దర్యాప్తును స్వాగతిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్ పేర్కొన్నారు. 'విక్రేతలతోపాటు కొనుగోలుదారులపైనా విచారణ జరపాలి' అని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

రేవంత్ పాలనలో ప్రజలపై పన్నుల భారం

- మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శ

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల వేళ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమాన్ని వదిలేసి.. పేదోళ్ల సంపాదనను కొల్లగొట్టే పథకాలు రచిస్తోందని, రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలపై పన్నుల భారం పెరిగిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటికే మద్యం ధరలను ఇష్టారీతిన పెంచడమే కాకుండా ఇప్పుడు ఆదాయాన్ని మరింత పెంచుకునేందుకు కొత్త పాలసీని తెచ్చి.. మద్యం ఏరులై పారేలా చేస్తోందని ఎక్స్‌వేదికగా విమర్శించారు. ఆదాయం పెంచుకునేందుకు అడ్డదారులు తొక్కుతూ మద్యం అమ్మకాలు పెరగాలని అధికారులను వేధిస్తోందన్నారు. మద్యం షాపుల దరఖాస్తు ఫీజును ఏకంగా రూ.2 లక్షల నుంచి 3 లక్షలకు పెంచిందని విమర్శించారు. పల్లెలకు మద్యం చేర్చడంపై ఉన్న శ్రద్ధ వైద్యాన్ని అందించడంపై లేదన్నారు. గౌడ సోదరులకు వైన్ షాపుల్లో 25 శాతం రిజర్వేషన్లని ఊదర గొట్టి.. కేసీఆర్ ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్ కూడా కాంగ్రెస్ సర్కార్ ఇవ్వడం లేదన్నారు. నాసిరకం మద్యం బ్రాండ్లను అనుమతించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం దుర్మార్గమన్నారు.



116	52000512260000606	గణేష్ ఇండస్ట్రీస్	ఇ.నం.1-8-702/32/38/ పద్మ కాలనీ, విద్యానగర్, నల్లకుంట/NA/ హైదరాబాద్, తెలంగాణ, ఇండియా. 500044	31.01.2023	డిసెంబర్-17	అక్టోబర్-22	రూ.3,27,443
117	52000513900000699	సిరి ఎస్ ఎంటర్‌ప్రైజెస్	ఇ.నం.2-135/158, నియర్ యుఎంసిసి ఉషోదయ కాలనీ, గాజులరామారం, జీడిమెట్ల, హైదరాబాద్-500055	24.05.2022	ఏప్రిల్-17	జనవరి-22	రూ.5,18,884
118	52000516760001102	ఇన్ ద రాక్స్ రెస్టారెంట్ అండ్ బార్	ఇ.నం.2-8-305&306 ముఖరంపుర, కరీంనగర్ 505001	19.04.2021	సెప్టెంబర్-18	డిసెంబర్-20	రూ.3,16,470
119	52000518790000999	ఎస్వీ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్	ఇ.నం.3-7-85/1,అశోక్ నగర్, మల్లాపూర్ రంగారెడ్డి-500062	25.11.2022	ఏప్రిల్-19	మే-22	రూ.3,68,445
120	52000521320001099	వాజిన్ కేర్	16-9-409/బి/140/9ఏ, గోల్నాక, న్యూ బ్రిడ్జి, మలక్‌పేట్ హైదరాబాద్-500036	08.04.2024	సెప్టెంబర్-19	సెప్టెంబర్-23	రూ.1,13,190
121	52000521380000901	కబీర్ ప్లైవుడ్ ఇండస్ట్రీస్	సర్వే నం.675, 677, కొండమడుగు (గ్రా), బీబీ నగర్ (మం) 508126	08-04-2024	ఏప్రిల్-19	అక్టోబర్-23	రూ.5,51,802
122	52000522220001019	ఎస్‌వి ఎంటర్‌ప్రైజెస్ మెకానికల్ సివిల్ వర్క్స్	9-6-300 విఠల్ నగర్, గోదావరిఖని, మం. రామగుండం, కరీంనగర్, 505209	17-11-2021	అక్టోబర్-16	జూన్-21	రూ.3,52,193
123	52000523090000999	ఎస్‌ఆర్‌కె సర్వీసెస్	ఇ.నం.9-21/3/7/19, అశోక్‌నగర్, బొడుప్పల్, హైదరాబాద్ 500092	10-09-2024	జులై-19	ఏప్రిల్-24	రూ.1,60,776
124	52000524150000999	ఎమ్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్	ప్లాట్ నం.1, రోడ్ నం.5, నాగోల్, 500068	22-12-2023	డిసెంబర్-20	జులై-23	రూ.1,47,840
125	52000527820001002	బిగ్ షాపిన్ మాల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్	5-4-790, కట్టెల మండి, స్టేషన్ రోడ్, నాంపల్లి, 500001	08-04-2024	ఫిబ్రవరి-19	జనవరి-24	రూ.1,74,983
126	52000528920000602	దుకంప్ ఎంటర్‌ప్రైజెస్	ఇ.నం.29-1379/2, కాకతీయ నగర్, నేరెడ్‌మెట్, సికింద్రాబాద్ 500076	17-05-2023	ఏప్రిల్-18	డిసెంబర్-22	రూ.7,35,966
127	52000529120000604	సాత్విక ఫైర్ సర్వీసెస్	ఇ.నం.4-248 గౌతమ్ మోడల్ మున్సిపల్ ఆఫీస్ దగ్గర, గీతానగర్, సికింద్రాబాద్, 500062	11-08-2022	జూన్-17	ఏప్రిల్-22	రూ.6,89,535
128	52000529180000999	అరుంధతి ఎస్‌సి లేబర్ కాంట్రాక్ట్ కోఆపరేటివ్ సొసైటీ	3-84 ప్రకాష్ నగర్ కాలనీ, ఇంజాపూర్, హయత్‌నగర్ మండలం, హయత్‌నగర్, 501510	11-08-2022	జూన్-17	మే-22	రూ.6,98,775
129	52000531040000606	పుష్ప ఇంజనీరింగ్ వర్క్స్	ప్లాట్ నం.3-167/62, శ్రీరాంనగర్ కాలనీ, గాజుల రామారం, సురారం, ఐడిఎ, జీడిమెట్ల 500055	03-08-2022	ఏప్రిల్-18	మార్చి-22	రూ.1,32,537
130	52000532640000999	శ్రీ దుర్గ ఎంటర్‌ప్రైజెస్	డి.నం.1-7-54/3, కమలానగర్, ఇసిఐఎల్, కాప్రా, హైదరాబాద్-500062	10-11-2021	సెప్టెంబర్-16	ఆగస్టు-21	రూ.1,96,218
131	52000533250000999	విజయ బాలాజీ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్	3-6-504, 2వ అంతస్తు, స్ట్రీట్ నం.6, హిమాయత్ నగర్, హైదరాబాద్ - 500029.	10-11-2021	సెప్టెంబర్-16	జూన్-21	రూ.2,14,533
132	52000533520000999	భాగ్యనగర్ అర్చక పురోహిత సంఘం	2-2-1130/26/ఏ/3/4 ఎన్‌డి ఫ్లోర్ / పయొనీర్ టవర్స్, శివం రోడ్, అంబర్‌పేట్, 500044	09-12-2021	సెప్టెంబర్-16	జూన్-21	రూ.1,03,703
133	52000533700000699	కీర్తి టెక్నాలజీ	1-5-343/1 సూర్యానగర్, అల్వాల్, హైదరాబాద్, 500010	17-03-2022	ఫిబ్రవరి-17	నవంబర్-21	రూ.3,86,868
134	52000534000001099	బిల్డింగ్ అండ్ ఇండస్ట్రియల్ ఫైర్ కంట్రోల్స్	10-1-635, న్యూ నం.436, లేన్ నం.2, స్ట్రీట్ నం.10, ఈస్ట్ మారెడ్‌పల్లి, సికింద్రాబాద్, హైదరాబాద్ 500026	12-04-2024	మార్చి-19	ఫిబ్రవరి-24	రూ.2,88,750
135	52000534210000999	వాల్ మీడియా	ఇ.నం.1-5-458/1 ఎస్‌విఎస్ నగర్, న్యూ మారుతీ నగర్, కొత్తపేట్, హైదరాబాద్ 0, 500035	12-04-2024	మార్చి-19	ఫిబ్రవరి-24	రూ.2,88,750
136	52000535380000905	దుర్గ పవర్ లైన్స్	ఇ.నం.1-27/2, అహ్మద్‌గూడ, గ్రామం, కీసర మండలం, 501301	03-08-2022	మే-17	ఫిబ్రవరి-22	రూ.3,43,035
137	52000536450000999	నేహ క్యాంటీన్ క్యాటరర్స్	పి.నం.6-7, చింతల్ బస్తి, చింతల్, 500054.	01-12-2022	అక్టోబర్-17	జులై-22	రూ.5,91,476
138	52000536830001099	ఎస్‌ఎల్ ఎంటర్‌ప్రైజెస్	ఇ.నం.5-36/1, ప్రకాశంనగర్, భాస్కర్ అపార్ట్‌మెంట్స్ దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్ 500072	11-06-2024	జూన్-19	మార్చి-24	రూ.2,70,848

యజమాని (లు) స్వయంగా లేదా అధీకృత ప్రతినిధి ద్వారా అన్ని సంబంధిత రికార్డులు మరియు డాక్యుమెంట్లతో వ్యక్తిగత విచారణకు హాజరు కావాలని వారిని ఆదేశించడమైనది. ఈ ఆదేశాన్ని పాటించడంలో విఫలమైతే, సదరు విచారణ ప్రొసీడింగ్స్ ఏకపక్షీయంగా ఖరారు చేయడానికి దారి తీస్తుందని, మరియు ESI చట్టం, 1948లోని సెక్షన్ల 45A క్రింద ఎలాంటి తదుపరి నిర్దేశాలు లేకుండానే అందుబాటులోని రికార్డుల ఆధారంగా చందాలను నిర్ధారిస్తూ ఉత్తర్వులు జారీ చేయబడునని ఇందుమూలంగా స్పష్టంగా తెలియజేయడమైనది. అదనంగా, చట్టంలోని అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఆలస్య చెల్లింపులు వడ్డీ మరియు నష్టపరిహారాల చెల్లింపులకు దారి తీస్తాయి.

సదరు యజమాని(లు) ఈ ప్రచురణ తేదీ నుండి 15 రోజులకు లేదా ఆలోగా అధీకృత అధికారి సమక్షంలో హాజరు కావాలని వారికి సూచించడమైనది. యజమాని(ల)కి ఆమోదయోగ్యముగా ఇది చివరి అవకాశంగా పరిగణించబడుతుంది.

1. తేది:
2. ప్రదేశం: హైదరాబాద్

రీజనల్ డైరెక్టర్ (I/C)
ప్రాంతీయ కార్యాలయం, తెలంగాణ

బీసీలకు రిజర్వేషన్.. కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనం

- 42% రిజర్వేషన్ల జీవోపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- బీసీ రిజర్వేషన్లను అందరూ ఆహ్వానించాలి: పొన్నం
- బీసీల రాజ్యాధికారానికి ఇది తొలి అడుగు: వాకిటి శ్రీహరి

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీల అభివృద్ధి చెందాలన్న విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్ధికి ఈ జీవో నిదర్శనమని పేర్కొన్నారు. బీసీల తరఫున సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాలు సహకరించి రిజర్వేషన్ల అమలయ్యేలా చూడాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకొచ్చిన జీవోను అందరూ ఆహ్వానించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బీసీ రిజర్వేషన్లతో ఎవరికీ నష్టం లేదని, ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లకు ఎలాంటి ఢోకా ఉండబోదని చెప్పారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో బీసీల రాజ్యాధికారానికి తొలి అడుగు అని మంత్రి వాకిటి శ్రీహరి అభివర్ణించారు. సీఎం రేవంత్‌రెడ్డి.. బీసీల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల గుండె చప్పుడు అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కొనియాడారు. బీసీ బిడ్డ కాకపోయినా రాహుల్ గాంధీ ఇచ్చిన మాట కోసం రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు. ఇక, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోయినా రిజర్వేషన్లు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు పెద్దన్నగా నిలబడ్డారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. కాగా, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లక్షకు పైగా పదవులు పొందడానికి బీసీ నాయకులు సిద్ధం కావాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ పేర్కొన్నారు.

యాసంగికి ముందస్తుగా యూరియా కేటాయింపులు చేయాలి

- కేంద్రానికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి

ఈ ఖరీఫ్ సీజన్‌లో యూరియా సరఫరాలో జరిగిన ఇబ్బందుల నేపథ్యంలో వచ్చే యాసంగి సీజన్‌లో ముందస్తుగా రాష్ట్రానికి యూరియా కేటాయింపులు చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మొదటి మూడు నెలలు రెండు లక్షల టన్నుల చొప్పున యూరియా సరఫరా చేయాలని కోరుతూ శుక్రవారం ఆయన కేంద్రానికి లేఖ రాశారు. అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల్లో 6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు నెలతో పోలిస్తే సెప్టెంబరు నెలలో యూరియా సరఫరా మెరుగుపడిందన్నారు. ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు రాష్ట్రానికి మొత్తం 7.88 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాగా, సెప్టెంబరులో 1.84 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, దీంతో రైతులకు ఊరట కలిగిందని పేర్కొన్నారు.

దేశ ఏరో స్పేస్ రాజధానిగా తెలంగాణ

- రూ.28,000కోట్లకు చేరిన ఎగుమతులు:దుద్దిళ్ల

ఏరోస్పేస్ రాజధానిగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో 30కి పైగా ఏరోస్పేస్-డిఫెన్స్ ఓఈఎంఎస్‌లు(ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యూఫాక్చరర్లు), వెయ్యికిపైగా ఎంఎస్ఎంఈలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని గుర్తు చేశారు. రాష్ట్ర ఏరో స్పేస్ ఎగుమతుల విలువ రూ.28,000 కోట్లకు చేరడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ ఏరోస్పేస్ పారిశ్రామికవేత్తలు, నిపుణులతో సచివాలయంలో సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఏరోస్పేస్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్తు ప్రణాళికలపై సలహాలు, సూచనలు స్వీకరించారు.

గాంధీభవన్‌లో ఐలమ్మ జయంతి వేడుక



ఐలమ్మ చిత్రపటానికి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఎం రేవంత్

గాంధీభవన్‌లో శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి.. అయిలమ్మ వారసులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఐలమ్మ చిత్రపటానికి ఆయన నివాళిని అర్పించారు. అలాగే మంత్రి సీతక్క అయిలమ్మ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళిని అర్పించారు. . కాగా.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి మంత్రి సీతక్క, పార్టీ నేతలు నివాళి అర్పించారు. మరోవైపు.. శాసనసభ భవనంలోని మెంబర్స్ లాంజ్‌లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు.

మార్చి 31లోగా మెట్రో యాజమాన్య బదిలీ!

- బీఎస్ఈకి సమాచారం ఇచ్చిన ఎల్ అండ్ టీ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మెట్రోలో తన వాటాల ఉపసంహరణ ఈ ఆర్థిక సంవత్సరం చివరికల్లా పూర్తవుతుందని లార్సన్ అండ్ టర్బో కంపెనీ ప్రకటించింది. ఈ మేరకు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజికి సమాచారం ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో స్పెషల్ పర్పస్ వెహికల్(ఎస్పీవీ)ని స్వాధీనం చేసుకోనుందని వెల్లడించింది. ప్రస్తుత అప్పులను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, ఎల్ అండ్ టీ వాటాలను అంగీకరించిన రేటుకు తీసుకుంటోందని తెలిపింది. ఎల్ అండ్ టీ ప్రకటనతో మెట్రో యాజమాన్య బదిలీ మార్చి 31లోగా పూర్తవుతుందని భావించాల్సి వస్తుంది.

ట్రిపుల్ ఆర్ బాధితుల ఆరోపణలు నిజమే

- సీఎంతో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తా
- ప్రముఖ కంపెనీల కోసమే అలైన్‌మెంట్ మార్పు
- బాధితుల పక్షాన ఉంటానన్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రముఖ కంపెనీలతో పాటు ధనిక వర్గాల భూములను కాపాడేందుకే ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చారన్న బాధితుల ఆరోపణలు నిజమేనని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చెప్పారు. రీజనల్ రింగ్ రోడ్డు భూనిర్వాసితుల పక్షాన నిలబడతానన్నారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంలో భూములు కోల్పోతున్న మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, గట్టుప్పల్, మర్రిగూడెం మండలాల భూనిర్వాసితులు రాజగోపాల్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీలో ఉన్నా పదవి కంటే బాధ్యత ముఖ్యమని, ప్రజల పక్షాన ఉంటానని స్పష్టం చేశారు. ట్రిపుల్‌ఆర్ ఏర్పాటు చేసే ప్రాంత పరిధిలోని నియోజకవర్గ ఎమ్మెల్యేలందరితో కలిసి వెళ్లి ముఖ్యమంత్రితో మాట్లాడి బాధిత వర్గాలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

కవయిత్రి ఎన్ అరుణ కన్నుమూత

- ఆచార్య ఎన్ గోపి జీవిత భాగస్వామి అరుణ



హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): కవయిత్రి, ఆచార్య ఎన్ గోపీ జీవిత సహచరి అరుణ(77) ఇకలేరు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శుక్రవారం సాయంత్రం రామాంతపూర్‌లోని స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. అరుణ స్వస్థలం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బోధన్. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ తెలుగులో సహాధ్యాయులైన గోపీ, అరుణలది ప్రేమ వివాహం. వీరి కుమారుడు చైతన్య. వివాహానంతరం పూర్తిగా కుటుంబ బాధ్యతలకు అంకితమైన అరుణ ఐదు పదుల వయసు దాటిన తర్వాత కవిత్వం రాయడం ప్రారంభించారు. సినారె లాంటి ప్రసిద్ధ కవులు ఆమె కవిత్వాన్ని ప్రశంసించారు. 'మౌనమూ మాట్లాడుతుంది', 'సూది నా జీవన సూత్రం', పాటల చెట్టు, కవితా సంపుటాలుగా వెలువడ్డాయి. ఆమె సాహిత్య సృజనకు గాను ఉత్తమ కవయిత్రిగా పలు అవార్డులు వచ్చాయి. అరుణ అంత్యక్రియలు శనివారం ఉదయం 11 గంటలకు అంబర్ పేట శ్మశాన వాటికలో నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు వెల్లడించారు.

జీవో 42%

(మొదటిపేజీ తరువాయి)



వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, సామాజిక, రాజకీయ సూచికల ప్రకారం రాష్ట్రంలోని బీసీల బహువిధ వెనుకబాటుతనం, రాజ్యాంగం కల్పించిన అధికారాలు, ఎంపిరికల్ డేటా, న్యాయ వ్యవస్థ ఆమోదం మేరకు రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. బీసీలకు సంక్షేమాన్ని, సాధికారతను కల్పించడం, వారి పూర్తి భాగస్వామ్యాన్ని కాంక్షించడం, సమానత్వం, సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధిని సాధించాలన్న రాజ్యాంగ దృక్పథం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. పంచాయతీల సీట్లు, చైర్‌పర్సన్‌ల విషయంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందంటూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి(6) పేర్కొంటుందని పేర్కొంది. మునిసిపాలిటీలు, వాటి చైర్‌పర్సన్‌ల విషయంలో రిజర్వేషన్లు కల్పించే అధికారాన్ని రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 టి(6) రాష్ట్ర ప్రభుత్వానికి దఖలు పరిచిందని వివరించింది. ఈ మేరకు డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులగణన సర్వే నిర్వహించినట్లు గుర్తు చేసింది. అనంతరం ఏకసభ్య కమిషన్, డెడికేటెడ్ కమిషన్ల సిఫారసులు, రాజ్యాంగం కల్పించిన అధికారాల ఆధారంగా స్థానిక సంస్థల సీట్లు, పదవుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను వర్తింపజేస్తున్నట్లు వివరించింది. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలను ఆదేశించింది.

రేపు సాయంత్రానికే షెడ్యూల్!

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో జారీ చేయడంతో.. ఎన్నికల నిర్వహణకు లైన్‌క్లియర్ అయింది. సోమవారం షెడ్యూల్, నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. అన్ని వ్యవహారాలు పూర్తయితే ఆదివారం సాయంత్రానికే షెడ్యూల్ వచ్చే అవకాశం కూడా ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తరువాత రెండు దశల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నట్లు తెలిసింది. ఎన్నికల నిర్వహణ, అందుకు అవసరమైన సిబ్బంది, సహా తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, పంచాయతీరాజ్ శాఖతో పాటు ఇతర అన్ని ప్రభుత్వ శాఖల ముఖ్య, ఉన్నతాధికారులతో ఎన్నికల సంఘం శనివారం కీలక సమావేశం నిర్వహించనున్నట్టు సమాచారం. వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, జడ్పీ చైర్‌పర్సన్‌ల వారీగా ఏయే సామాజికవర్గానికి ఎంత మేర రిజర్వేషన్లు రానున్నాయనే అంశంతోపాటు జనరల్ స్థానాలు, మహిళలకు రాబోయే స్థానాలకు లాటరీ ద్వారా రిజర్వేషన్లను శనివారం ఖరారు చేయనున్నారు. కాగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ ప్రభుత్వ జారీ చేసిన జీవో నంబరు 9ను అన్వయించుకొని పంచాయతీరాజ్ శాఖ రెండు ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక వర్గాల వారీగా స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లను ఖరారు చేయాలంటూ ఎంపీపీ, జిల్లా పరిషత్‌ల కోసం జీవో నంబరు 41, వార్డు సభ్యులు, సర్పంచ్‌ల రిజర్వేషన్ల కోసం జీవో నంబరు 42ను విడుదల చేసింది. ఆయా జీవోలను ప్రభుత్వం జిల్లాల కలెక్టర్లకు పంపింది. ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్న సూచనల ప్రకారం శనివారం రాష్ట్ర వ్యాప్తంగా రిజర్వేషన్ల వ్యవహారం తేలిపోనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని తెలుపుతూ.. ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ.. ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను కలిపి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు పంచాయతీరాజ్ శాఖ శనివారం లేఖ రాయనున్నట్టు తెలిసింది.

రిజర్వేషన్లు ఖరారు చేసేది వీరే..

వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు ఖరారు చేయనుండగా.. సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవో, ఎంపీపీ, జడ్పీటీసీల రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు. ఇక జడ్పీ చైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఖరారు చేస్తారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను 2011 నాటి జనాభా ప్రకారం ఖరారు చేయనుండగా.. బీసీ రిజర్వేషన్లను 2024లో నిర్వహించిన కులగణన వివరాల ఆధారంగా ఖరారు చేయనున్నారు. సర్పంచ్, వార్డు మెంబర్, ఎంపీటీసీ, జడ్పీటీసీల్లో 50 శాతం స్థానాలు మహిళలకు లాటరీ పద్ధతిలో కేటాయిస్తారు. వంద శాతం ఎస్సీ, ఎస్టీ గ్రామాలున్న చోట ఆ సామాజికవర్గానికే రిజర్వేషన్ కల్పిస్తారు. అందులోనూ మహిళలకు 50 శాతం కేటాయిస్తారు. 2018లో తీసుకొచ్చిన తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని పలు సెక్షన్లలో సవరణలు చేయడంతో (వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, జడ్పీ చైర్‌పర్సన్ల) రిజర్వేషన్ల విధానంలో మార్పులు జరిగాయి. దాని ప్రకారం రిజర్వేషన్లు రొటేషన్ పద్ధతిలో ఉండాలని చట్టంలో స్పష్టం చేశారు. ఆ మేరకే ఇప్పుడు రిజర్వేషన్లను మార్చనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కేటాయింపులు పూర్తయిన తర్వాత మిగిలిన స్థానాలను అన్‌రిజర్వ్‌డ్‌గా ఉంచుతారు. రిజర్వేషన్లన్నీ తేలిన తరువాత గెజిట్ ప్రచురిస్తారు.

మారనున్న గ్రామాల రిజర్వేషన్లు..

ఈసారి జరగబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామాలవారీ రిజర్వేషన్లు మారనున్నాయి. రాష్ట్రంలో మొత్తం 12,760 గ్రామపంచాయతీలు, 565 మండలాలు, 31 జిల్లాలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీలు, 565 మండల పరిషత్‌లు, 31 జిల్లా పరిషత్‌లు ఉన్నాయి. వీటి ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. ఉదాహరణకు.. గత ఎన్నికల సమయంలో అన్ని సామాజికవర్గాలు కలిసి ఉన్న ఓ గ్రామంలో అక్కడి జనాభా ప్రకారం బీసీ/ఎస్సీ/ఎస్టీ/జనరల్‌కు కేటాయించి ఉంటే అందులో మార్పులుంటాయి. అంటే గతంలో రిజర్వేషన్ కల్పించిన వర్గానికి కాకుండా ఈసారి మరో వర్గానికి అవకాశం కల్పిస్తారు.

న్యాయపరంగా జీవో నిలబడుతుందా..?

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీవో చేసి.. ఎన్నికలకు సన్నాహాలు చేస్తున్నా ఈ జీవో న్యాయసమీక్షకు నిలబడుతుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో 42శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లులు ఆమోదించింది. వాటిని షెడ్యూల్ 9లో చేర్చాలని కేంద్రాన్ని కోరుతోంది. కానీ, కేంద్రం ఎటూ తేల్చడం లేదు. పైగా స్థానిక సంస్థలలో అన్ని సామాజికవర్గాలకు కలిపి రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఉంది. ఒకవేళ ఆ పరిధి దాటాలంటే అందుకు ప్రత్యేక కారణాలు ఉండాలని, వాటిని తేల్చేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటుచేయాలని మరో కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. దాని ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో కులసర్వే నిర్వహించింది. అనంతరం ప్రత్యేక కమిషన్‌ను నియమించింది. ఆ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారమే ఇప్పుడు రిజర్వేషన్లను ఖరారు చేస్తోంది. బీసీలకు పెంచిన రిజర్వేషన్ల అమలుకోసం ప్రత్యేక జీవోను కూడా విడుదల చేసింది. అయితే ఈ జీవోను సవాల్ చేస్తూ ఎవరైనా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

మాకు పే స్కేల్ వర్తింప చేయండి

మంత్రి సీతక్కకు ఉపాధి హామీ ఉద్యోగుల వినతి

హైదరాబాద్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్యోగులు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్కను కలిశారు. ఉద్యోగుల సంఘం జేఏసీ చైర్మన్ లింగయ్య, ఇతర ప్రతినిధులు సచివాలయంలో మంత్రికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. 20ఏళ్లుగా పనిచేస్తున్న తమకు పే స్కేల్ వర్తింపచేయాలని కోరారు. సాంకేతిక సమస్యలను చూపుతూ పే అండ్ అకౌంట్స్ విభాగం జీతాల చెల్లింపుల్లో జాప్యం చేస్తోందని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత విభాగాలతో సంప్రదించి తగిన న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

నేటి నుంచి జూనియర్ కాలేజీలకు దసరా సెలవులు

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగ సందర్భంగా శనివారం (ఈ నెల 27) నుంచి అక్టోబరు 5వ తేదీ వరకు ప్రభుత్వ ప్రైవేట్ జూనియర్ కాలేజీలు, గురుకుల విద్యాలయాలు, వృత్తి విద్యా కాలేజీలకు సెలవులు ప్రకటించారు. అక్టోబరు 6న కాలేజీలు పునఃప్రారంభం కానున్నాయి. అన్ని యాజమాన్యాలు కచ్చితంగా సెలవులు ఇవ్వాలని, సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ఇంటర్ విద్యా మండలి కార్యదర్శి ఓ ప్రకటనలో హెచ్చరించారు.

ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బావబామ్మర్దుల విషప్రచారం

- ఎంపీ చామల

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించి విషప్రచారం చేయడం బావబామ్మర్దులకు కొత్తేమీ కాదని, అధికారం కోల్పోయినప్పటి నుంచి వారిద్దరూ ఇలాగే వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. ఎల్అండ్‌టీ, మెట్రోరైలు విషయంలో కేటీఆర్ అసత్యాలు చెబుతుండగా, హరీశ్‌రావు లిక్కర్‌కు యూరియాకు లింకు పెడుతూ మాట్లాడుతున్నారని విమర్శించారు. మెట్రో ఫేజ్- 2ను ప్రారంభించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని, ఈ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమీ చేయలేకపోయిందని గుర్తుచేశారు. కాళేశ్వరంపై లక్ష కోట్లు ఖర్చు పెట్టిన శ్రద్ధ ఇక్కడ పెడితే మెట్రో ఫేజ్- 2, ఆర్ఆర్ఆర్‌తో పాటు అన్ని ప్రాజెక్టులు పూర్తయ్యేవన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి ఉన్న డబ్బులన్నీ కాళేశ్వరంలో పెట్టారని విమర్శించారు. మైక్రో బ్రూవరీలకు లైసెన్సులు ఇవ్వడం తప్పయితే రోడ్‌నెం.36లో కేటీఆర్ ఆయన బామ్మర్ది పాకాల వాటిని ఎలా ఏర్పాటుచేశారని ప్రశ్నించారు. అసలు ఈ రాష్ట్రంలో మైక్రో బ్రూవరీలను తెచ్చిందే బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఆదాయ వనరులు పెరగవద్దని, ప్రజలకు మంచి జరగకూడదనే కేటీఆర్, హరీశ్‌రావుల ఆలోచనలని విమర్శించారు.

బీసీ రిజర్వేషన్లపై మోసం చేయొద్దు: పాయల్ శంకర్

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోను స్వాగతిస్తున్నామని బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ తెలిపారు. అయితే, ఈ జీవోతో మోసం చేసే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. జీవోలో లోపాల వల్ల ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే, వాటిని అధిగమించేందుకు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని కోరారు.

దుబాయ్‌లో బతుకమ్మ వేడుకలకు బీజేపీ బృందం

దుబాయ్‌లో శనివారం జరిగే బతుకమ్మ వేడుకలకు బీజేపీ బృందం హాజరుకానుంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ఎంపీలు డీకే అరుణ, రఘునందన్‌రావు, ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ముఖ్య అధికార ప్రతినిధి సుభాష్, కోశాధికారి దేవకీ వాసుదేవరావు తదితరులు ఉత్సవాల్లో పాల్గొంటారు. ఇండియన్ పీపుల్స్ ఫోరం ఆధ్వర్యంలో స్ప్రింగ్‌డేల్స్ స్కూల్, అల్‌ఖోజ్ 4 లో శనివారం సాయంత్రం 5 గంటలకు బతుకమ్మ ఉత్సవాలు జరుగుతాయని బీజేపీ వర్గాలు తెలిపాయి.

స్థానిక ఎన్నికలకు ఎస్ఈసీ సిద్ధం!

- నేడు వివిధ శాఖల ఉన్నతాధికారులతో భేటీ
- ఎన్నికల నిర్వహణపై చర్చ
- సోమవారం షెడ్యూల్ ఖరారు?
- ఎస్ఈసీతో డీజీపీ భేటీ.. పలు అంశాలపై చర్చ

హైదరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) సిద్ధమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని ఎస్ఈసీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు పంచాయతీరాజ్, పోలీసు, విద్య, విద్యుత్తు, ఇతర శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లతో ఎస్ఈసీ కమిషనర్ శనివారం సమావేశం కానున్నారు. ఇందులో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖల సంసిద్ధత, ఇతర అంశాలపై చర్చించనున్నారు. ఎన్నికల నిర్వహణపై స్పష్టత వచ్చిన తర్వాత ఈ నెల 29న (సోమవారం) షెడ్యూల్ ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదినితో శుక్రవారం డీజీపీ జితేందర్ సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతల సమస్య సహా జిల్లాల వారీగా పరిస్థితులపై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురూ చర్చించినట్లు తెలిసింది.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే పూర్తిచేసుకున్నట్లు ఎస్ఈసీ విభాగాలు తెలిపాయి. బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసుకోవడమే కాకుండా ఎన్నికల సిబ్బంది ఎంపిక, శిక్షణ వంటివి పూర్తిచేసినట్లు తెలిపాయి.

ప్రపంచ గోల్ఫర్లకు హైదరాబాద్ గమ్యస్థానం: జూపల్లి

అంతర్జాతీయ ఆటగాళ్లను ఆకర్షించడంవల్ల తెలంగాణకు గోల్ఫ్ టూరిజం కేంద్రంగా ఎదిగే సామర్థ్యం ఉందని స్పష్టమవుతోందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ గోల్ఫర్లకు ప్రీమియర్ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చి అభివృద్ధి చేస్తామని చెప్పారు. శుక్రవారం తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ గోల్ఫ్ టోర్నమెంట్-2025 ముగింపు కార్యక్రమంలో మంత్రి జూపల్లి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గోల్ఫ్ టోర్నమెంట్‌లను హైదరాబాద్ వేదికగా నిర్వహించనున్నట్టు తెలిపారు. అనంతరం విజేత బంగ్లాదేశీ గోల్ఫర్ జమాల్ హొస్సేన్‌కు రూ.15 లక్షలు, రన్నరప్ అక్షయ శర్మకు రూ.10 లక్షల ప్రైజ్‌మనీ అందజేశారు.

నూతన డీజీపీగా శివధర్‌రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)



సీఎం రేవంత్ నుంచి నియామక ఉత్తర్వులు అందుకుంటున్న శివధర్‌రెడ్డి

నగరంలోనే జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేసి, కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. తర్వాత సివిల్స్ పరీక్షలు రాసి, 1994లో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. ఏపీ క్యాడర్‌లో చేరారు. ఆయన ఏఎస్పీగా అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లిలో పనిచేశారు. ఆ తర్వాత అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది గ్రేహౌండ్స్‌లో బెల్లంపల్లి, ఆదిలాబాద్‌లో పనిచేశారు. అనంతరం నల్లగొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల ఎస్పీగా విధులు నిర్వర్తించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సౌత్‌జోన్ డీసీపీగాను పనిచేశారు. తర్వాత స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరోలో ఎస్పీగా, డీఐజీగా సేవలందించారు. ఐరాస శాంతి పరిరక్షక దళంలో భాగంగా శివధర్‌రెడ్డి కొసావోలో పనిచేశారు. విశాఖపట్నం కమిషనర్‌గాను ఆయన సుదీర్ఘ కాలం కొనసాగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అదనపు డీజీ, డీజీ హోదాల్లో పనిచేశారు. తర్వాత డీజీపీ కార్యాలయంలోని పర్సనల్ వింగ్‌లో ఐజీ, అదనపు డీజీ పోస్టుల్లోనూ సేవలందించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా శివధర్‌రెడ్డి పనిచేశారు. ఆ సమయంలోనే నయీం ఎన్‌కౌంటర్ వంటి కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ ఆయన్ను ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమించారు. ఆయనకు గ్యాలంట్రీ మెడల్, పోలీస్ పతకం, రాష్ట్రపతి పోలీసు పతకం, ఐరాస పతకంతో పాటు పలు ప్రతిభా పురస్కారాలు దక్కాయి. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్లను సమర్థంగా నిర్వహించారన్న పేరు తెచ్చుకున్నారు. ఆయన పాతబస్తీ డీసీపీగా ఉన్న సమయంలోనే మక్కా మసీదులో బాంబు పేలుడు జరగ్గా.. ఆ సమయంలో అల్లర్లు మరింత విస్తరించకుండా కట్టడి చేశారు. శివధర్‌రెడ్డికి భార్య హేమలత, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృదు స్వభావి, వివాద రహితుడు, పోలీసుల పట్ల మానవీయ కోణం ఉన్న శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించడాన్ని స్వాగతిస్తున్నట్లు పోలీసు అధికారుల సంఘం సభ్యులు పేర్కొన్నారు.

తూలేకలాన్ గ్రామస్థుల హర్షం..

శివధర్‌రెడ్డి తన స్వగ్రామానికీ తనవంతు సేవ చేశారు. గ్రామ యువతను ప్రోత్సహించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడానికి సాయం చేశారు. గ్రామంలో అంబేడ్కర్ భవనం కోసం సొంత స్థలం కేటాయించారు. గ్రామాభివృద్ధికి రూ.కోటికి పైగా నిధులు మంజూరు చేయించారు. ఆయన రాష్ట్ర డీజీపీగా నియమితులవడం పట్ల తూలేకలాన్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

పనితీరు ఆధారంగా ఐపీఎస్‌ల బదిలీలు..?

నూతన డీజీపీ నియామకం పూర్తవడంతో ప్రభుత్వం ఐపీఎస్‌ల బదిలీలపై దృష్టి సారించింది. పలు పోస్టుల్లో సుదీర్ఘకాలం పనిచేస్తున్న వారితోపాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని బదిలీ చేయడానికి కసరత్తు ప్రారంభించింది. కీలక పోస్టుల్లో ఉన్న పలువురు ఐపీఎస్‌ల బదిలీలు జరగవచ్చని తెలుస్తోంది. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఎవరిని నియమిస్తారన్న విషయమై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కొంతమంది పోలీసు కమిషనర్లు, డీఐజీలు, ఐజీలు, ఎస్పీలు, డీసీపీలను సైతం బదిలీ చేస్తారని సమాచారం. పోలీసు శాఖ నుంచి వెళ్లి ఇతర శాఖల్లో పని చేస్తున్న కొందరు ఐపీఎస్ అధికారుల బదిలీలు ఉండవచ్చని తెలుస్తోంది. సుదీర్ఘకాలం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించడంతో సీఎం రేవంత్‌రెడ్డి ఆశించిన మేరకు పనితీరు లేని ఐపీఎస్‌లపై బదిలీ వేటు తప్పదని సమాచారం.

గ్రూపు రాజకీయాలకు తావులేదు

జిల్లాల్లో సమర్థ నాయకత్వాన్ని తయారు చేయాలి.. జూబ్లీహిల్స్‌లో గెలుపు గుర్రానికే టికెట్ ఇవ్వాలి

- మహేశ్‌గౌడ్‌కు ఖర్గే దిశానిర్దేశం
- పనిచేసే వాళ్లకే డీసీసీ అధ్యక్ష పదవులు
- ఒక్కో అధ్యక్షుడి కోసం ఆరుగురి పేర్లు
- వచ్చే నెలాఖరులోపు నియామకాలు: మహేశ్
- పీసీసీ చీఫ్ వెంట బొంతు రామ్మోహన్?

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలకు తావు లేదని, అలాంటి వాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ తలొగ్గవద్దని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు సూచించారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై మరింత శ్రద్ధ పెట్టాలన్నారు. ఢిల్లీలో ఖర్గేతో మహేశ్‌గౌడ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, డీసీసీ అధ్యక్షుల నియామకం, జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, బీసీ రిజర్వేషన్ బిల్లు సహా ఇతర అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఖర్గేను కలిసిన తర్వాత మహేశ్‌గౌడ్ ఆ వివరాలను మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, తీసుకుంటున్న ప్రజాహిత నిర్ణయాలను ఖర్గేకు వివరించినట్లు చెప్పారు. జిల్లాల్లో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేయాల్సిందిగా ఖర్గే సూచించారని, క్షేత్రస్థాయిలో ప్రతిపక్షాలను దీటుగా ఎదుర్కొనే నాయకులకే బాధ్యతలు అప్పగించాలంటూ నిర్దేశించారని తెలిపారు. సంస్థాగత పునర్నిర్మాణం పకడ్బందీగా చేపట్టాలని, ఏ గ్రూపు ఒత్తిడికీ లొంగకుండా పనిచేయాలని చెప్పారన్నారు. అక్టోబరు 4 నుంచి ఏఐసీసీ పరిశీలకులు అన్ని జిల్లాల్లో పర్యటిస్తారని, 14వ తేదీ నాటికి ఒక్కో డీసీసీ అధ్యక్ష పదవి కోసం ఆరుగురి పేర్లను అధిష్ఠానానికి సమర్పిస్తారని పేర్కొన్నారు. అక్టోబరు నెలాఖరు కల్లా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తవుతుందన్నారు.

జూబ్లీహిల్స్‌లో గెలిచి తీరాలి..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఖర్గేతో మహేశ్‌కుమార్ గౌడ్ చర్చించినట్టు తెలిసింది. ఇప్పటికే మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్ గౌడ్‌లతో కూడిన కమిటీని నియమించామని, ఆ కమిటీ స్థానిక పరిస్థితులు, అభ్యర్థులపై సానుకూలత తదితర అంశాలపై అధ్యయనం చేస్తోందని ఖర్గేకు చెప్పినట్టు సమాచారం. కాగా, కంటోన్మెంట్ తరహాలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ గెలిచి తీరాలని ఖర్గే అన్నట్టు, గెలుపు గుర్రానికే టికెట్ ఇవ్వాలని సూచించినట్టు తెలిసింది. అయితే.. అక్కడి నుంచి టికెట్ ఆశిస్తున్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సైతం మహేశ్‌గౌడ్ వెంట మల్లికార్జున ఖర్గే వద్దకు వెళ్లినట్టు సమాచారం. కాగా, మూసీ సుందరీకరణ చేపట్టడం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఇష్టం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఖర్గేను కలిసేందుకు వెళ్లే ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిపై కిషన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే.. అది సాకారమయ్యేదన్నారు.. కిషన్‌రెడ్డిపై తనకు వ్యక్తిగతమైన కోపమేమీ లేదని, ఆయన తనకు మంచి మిత్రుడేనని, తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నందుకే ప్రశ్నిస్తున్నానని తెలిపారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Andhrajyothi Building, Madikonda Village, Khazipet Mandal, Hanamkonda (Dist), Pin. 506142, Editor: N.Rahul Kumar. Ph. No. (0870) 2100480/84,
RNI No:APTEL/2003/9741, Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N.Prasad.


MARUTI SUZUKI
NEXA
THIS NAVRATRI, FIND INSPIRATION
IN EVERY MILE.
AVAIL GST BENEFITS OF UP TO ₹1 07 000*
NOW STARTING AT ₹10 76 500 FOR GRAND VITARA AND ₹11 52 300 FOR XL6.
GRAND VITARA
XL6
NEXA SAFETY SHIELD
*OFFER VALID
TILL 30TH SEPTEMBER 2025 ONLY
CONSUMER OFFERS OF UP TO ₹1 63 000^
EXCHANGE BONUS OF UP TO ₹1 00 000^
UP TO 100% WAIVER ON CAR LOAN PROCESSING FEE**
SCAN TO CONNECT TO A SHOWROOM NEAR YOU
E-BOOK TODAY @ WWW.NEXAEXPERIENCE.COM
Contact us at
1800-200-6392
1800-102-6392
For detailed T&C kindly visit nearest dealership. Maruti Suzuki India Limited reserves the rights to discontinue offers without notice and offers may vary across variants. ^Offers include consumer offer, exchange bonus and institutional or rural offers (wherever applicable) on select models/variants. Finance is at the sole discretion of the financer. 3 years or 100 000 km, whichever is earlier. Above offers are valid until stocks last. Black glass shade on the vehicle is due to the lighting effect. Images used are for illustration purposes only. Car colour may vary due to printing on paper. Revised prices effective from September 22, 2025. *Prices subject to applicable GST rates as notified by the Government. **By selected finance partners.